RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

LGTV

# లోకల్ గైడ్

ఎడిటర్: చిలకమర్రి రంరెడ్డి
ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,234 | పేజీలు -12 | శనివారం - 19 - సెప్టెంబర్ - 2026 | వెల రూ.2/-

లోకల్ గైడ్ www.localguidenews.com
తెలంగాణ
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094



## సిద్దిపేట భూముల్లో కాషాయ జెండాలు

**పాతుతాం: కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై బండి సంజయ్ తీవ్ర ధ్వజం**

- భూకబ్జా ఆరోపణలకు ఆధారాలు ఉంటే భూములు స్వాధీనం చేసుకోవాలన్న బండి సంజయ్
- కేసీఆర్ కు పుట్టుకతోనే వందల ఎకరాలు లేవనే విషయం అర్థమవుతోందని వ్యాఖ్య
- కేసీఆర్ గతమంతా అవినీతి, భూదందాలతో నిండిపోయిందని ఆరోపణ

# వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనడంలో కేంద్ర ప్రభుత్వం అవసరమైన సహకారం అందించాలి

**రాష్ట్రంలో 11,56,915 అర్హులైన గ్రామీణ కుటుంబాలకు ఇండ్లు మంజూరు చేయాలి**

- ★ వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయ రంగంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగింది
- ★ తాగునీరు, విద్యుత్ కొరత తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసింది
- ★ పంటల మార్పిడిపై రైతులను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని గుర్తించి రాష్ట్రానికి అవసరమైన సహకారాన్ని అందించాలి



హైదరాబాద్: ఎల్‌నినో ప్రభావం కారణంగా రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనడంలో కేంద్ర ప్రభుత్వం అవసరమైన సహకారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్‌ని కోరారు. దక్షిణ రాష్ట్రాల వ్యవసాయ సదస్సులో పాల్గొనడానికి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ గారు హైదరాబాద్ వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి వారిని కలిసి వర్షాభావం, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను కేంద్ర మంత్రికి వివరించారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మిగతా 2 లో

## విశాఖను గ్లోబల్ టెక్ హబ్‌గా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వ అడుగులు



- విశాఖకు ఐటీ కళ.. చంద్రబాబు అధ్యక్షతన ఎస్ఐపీబీ కీలక నిర్ణయాలు
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు భేటీ
- రూ.526.25 కోట్ల విలువైన 10 ఐటీ ప్రాజెక్టులకు ఆమోదముద్ర
- విశాఖలో భారీ కేంద్రాలు ఏర్పాటు చేయనున్న డెలాయిట్, ముత్తూట్ ఫిన్‌కార్ప్
- కొత్త ప్రాజెక్టులతో వేల సంఖ్యలో పెరగనున్న ఉపాధి అవకాశాలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను ఐటీ, పారిశ్రామిక రంగాల్లో అగ్రగామిగా నిలిపే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది.

## చెబితే నేనే భోజనం పెట్టి పొలం చూపించేవాడ్ని: హరీశ్ రావు



- సిద్దిపేటలో తన భూముల పరిశీలనపై హరీశ్ రావు స్పందన
- వస్తున్నారని చెబితే తానే ఏర్పాట్లు చేసేవాడినని వ్యాఖ్య
- 3,000 మంది పోలీసుల మోహరింపుపై ఆశ్చర్యం వ్యక్తం చేసిన హరీశ్

# 22ఏ భూములపై సర్కార్ కీలక నిర్ణయం..

# సమస్యలకు చెక్ పెట్టేలా హైలెవల్ కమిటీ!

**పరిష్కారానికి కార్యాచరణ రూపొందించనున్న కమిటీ**

చైర్మన్‌గా సీసీఎల్ఏ కమిషనర్ లోకేశ్ కుమార్

**ఇద్దరు ఉన్నతాధికారులు సభ్యులుగా నియామకం**

భూ యజమానుల విజ్ఞప్తుల పరిశీలన

క్షేత్రస్థాయి సమస్యలపై కమిటీ దృష్టి



హైదరాబాద్: తెలంగాణలో సెక్షన్ 22-ఏ కింద నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ జాబితాకు సంబంధించి భూ యజమానులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పెండింగ్ విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కరించేందుకు హైలెవల్ కమిటీని ఏర్పాటు చేసింది. దీనిపై ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ముగ్గురు ఉన్నతాధికారులతో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. సీసీఎల్ఏ కమిషనర్ లోకేశ్ కుమార్‌ను కమిటీ చైర్మన్‌గా నియమించారు. లా సెక్రటరీ పాపిరెడ్డి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు సభ్యులుగా ఉంటారు. 22-ఏ నిషేధిత భూముల జాబితాలో ఉన్న అంశాలను కమిటీ సమగ్రంగా పరిశీలించనుంది. భూ యజమానులు ఎదుర్కొంటున్న క్షేత్రస్థాయి సమస్యలు, వారి విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కారానికి అవసరమైన కార్యాచరణను రూపొందించనుంది. ఏళ్లుగా నిషేధిత జాబితాలో భూములు ఉండటంతో వాటి క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్ల విషయంలో పలువురు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీపై భూ యజమానుల్లో ఆశలు నెలకొన్నాయి. సమస్యలను వేగంగా పరిశీలించి పరిష్కారం చూపే దిశగా కమిటీ పనిచేయనుంది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఈ నిర్ణయాన్ని ప్రకటించగా, తాజాగా ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

# విశాఖకు ఐటీ కళ..

# అమరావతిలో క్వాంటం విప్లవం

**రూ.526 కోట్ల పెట్టుబడులతో 10 ఐటీ ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం**

- అమరావతి కేంద్రంగా క్వాంటం టెక్నాలజీ హబ్.. రూ.2,700 కోట్లతో సృష్టి క్వాంటం సంస్థ
- లోకేశ్ ప్రత్యేక చొరవ... ఏపీకి ఐటీ, క్వాంటం కంపెనీల క్యూ.. వేల ఉద్యోగాలకు ఎస్ఐపీబీ గ్రీన్ సిగ్నల్
- ఐటీ మంత్రి నారా లోకేశ్ కృషితో ఏపీకి తరలివస్తున్న టెక్ కంపెనీలు
- విశాఖలో డెలాయిట్, ముత్తూట్ ఫిన్‌కార్ప్ భారీ ఆపరేషన్స్ సెంటర్ల ఏర్పాటు
- రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 9,000 కొత్త ఉద్యోగాల కల్పనకు మార్గం సుగమం




అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను టెక్నాలజీ రంగంలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక చొరవ, నిరంతర కృషితో రాష్ట్రానికి దిగ్గజ ఐటీ, ఫ్యూచర్ మిగతా 2 లో



## 'మొదట శివసేన.. తర్వాత ఎన్సీపీ.. ఇప్పుడు టీఎంసీ'.. ఎన్నికల సంఘంపై రాహుల్ షాకింగ్ కామెంట్స్

- టీఎంసీ పేరు, గుర్తును తాత్కాలికంగా ఫ్రీజ్ చేసిన ఎన్నికల సంఘం
- మమతా వర్గానికి రాహుల్ గాంధీ మద్దతు
- ఈసీ, బీజేపీపై రాహుల్ తీవ్ర ఆరోపణలు
- రెండు టీఎంసీ వర్గాల మధ్య పేరు, గుర్తుపై వివాదం
- కొత్త పేర్లు, గుర్తులు ఎంచుకోవాలని ఈసీ ఆదేశం

# బీఆర్ఎస్ నాయకులను టార్గెట్ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**మా ఆస్తులు తీసుకుని రూ. 1,000 కోట్లు ఇవ్వండి: రేవంత్ కు కేటీఆర్ సవాల్**

- హైదరాబాద్ అభివృద్ధి కోసం రాత్రంబవళ్లు ప్రయత్నించామని వెల్లడి
- కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల భూమి ఉందని అసత్య ప్రచారం చేశారని మండిపాటు



హైదరాబాద్: ఫార్ములా ఈ-రేస్ కేసులో నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టు విచారణకు హాజరైన అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో మిగతా 2 లో



## రాయలసీమ పౌరుషం ఏమిటో చూపిస్తాం

- సీమ ప్రాంత అభివృద్ధికి ప్రతిరూపంగా కొత్త పార్టీ రాబోతోందన్న విజయసాయిరెడ్డి
- టీడీపీ, వైసీపీ రెండూ కుటుంబ రాజకీయాలకే ప్రాధాన్యతనిచ్చాయని విమర్శ
- యువత భాగస్వామ్యంతో సీమను తిరిగి రతనాలసీమగా మారుస్తానని హామీ

## కేసీఆర్, హరీశ్ రావు భూములపై పూర్తి ఆధారాలు ఉన్నాయి: పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



- కేసీఆర్ ఓవర్ లాప్ ల్యాండ్‌లో ఉన్నారన్న పొంగులేటి
- 2004లో ఒక ఎకరా మాత్రమే చూపించిన కేసీఆర్‌కు వందల కోట్ల భూములు ఎలా వచ్చాయని ప్రశ్న
- తమ గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ నేతలకు లేదని వ్యాఖ్య



## దుగరాజపట్నంలో భారీ షిప్‌యార్డ్..

**రూ.15 వేల కోట్ల పెట్టుబడి!**

- దుగరాజపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్
- ఎండీఎల్‌తో ఏపీ ప్రభుత్వ ఎంఓయూ
- ఐదేళ్లలో రూ.15 వేల కోట్ల పెట్టుబడి
- 45 వేల మందికి ఉపాధి అవకాశాలు

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ఎడిటర్: చిలకమర్రి రంగారెడ్డి
ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com



## సిద్దిపేట భూముల్లో కాషాయ జెండాలు పాతుతాం
## కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై బండి సంజయ్ తీవ్ర ధ్వజం

హైదరాబాద్: సిద్దిపేట భూముల వ్యవహారంపై తెలంగాణ రాజకీయం మరింత వేడెక్కింది. ఈ వివాదంపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. భూకబ్జాలకు సంబంధించి నిజంగా ఆధారాలు ఉంటే వెంటనే ఆ భూములను స్వాధీనం చేసుకుని కేసీఆర్ కుటుంబంతో సహా బాధ్యులైన బీఆర్ఎస్ నేతలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సవాల్ విసిరారు. ఆరు గ్యారంటీల అమలు నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే కాంగ్రెస్ ఈ డ్రామాలకు తెరలేపిందని, కేసీఆర్‌తో లాలూచీ పడేందుకే అసెంబ్లీలో ప్రత్యేక విచారణ కమిషన్ వేశారా అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ గతమంతా అక్రమాలు, అవినీతి, భూదందాలతోనే నిండిపోయిందని బండి సంజయ్ ఆరోపించారు. ఎన్నికల అఫిడవిట్లను పరిశీలిస్తే కేసీఆర్ పుట్టుకతోనే వందల ఎకరాల యజమాని కాదనే విషయం స్పష్టమవుతుందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకే బాటలో పయనిస్తూ పరస్పర ఆరోపణలతో కాలయాపన చేస్తున్నాయని, ఈ భూదోపిడీపై త్వరలోనే బీజేపీ ఆధ్వర్యంలో 'దండయాత్ర' చేపడతామని హెచ్చరించారు. ఆక్రమిత భూముల్లో కాషాయ జెండాలు పాతి పేదలకు పంచుతామని స్పష్టం చేసిన బండి సంజయ్, భవిష్యత్తులో బీజేపీ అధికారంలోకి వస్తే రెండు పార్టీల అవినీతి, భూఆక్రమణలపై కఠిన విచారణ జరిపిస్తామని చెప్పారు.

## చెబితే నేనే భోజనం పెట్టి పొలం చూపించేవాడ్ని: హరీశ్ రావు

హైదరాబాద్: సిద్దిపేటలోని తన భూములను పరిశీలించేందుకు వస్తున్న కాంగ్రెస్ నాయకులకు బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ఆసక్తికర ఆహ్వానం పలికారు. తనకు ముందే సమాచారం అందించి ఉంటే, తానే స్వయంగా అన్ని ఏర్పాట్లు చేసి, వారికి భోజన వసతి కల్పించి మరీ తన పొలాన్ని చూపించేవాడినని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం సిద్దిపేటలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తన భూములను పరిశీలించేందుకు కాంగ్రెస్ నేతలు మూడు జిల్లాల నుంచి సుమారు 3,000 మంది పోలీసుల బందోబస్తుతో వస్తున్నారన్న వార్తలపై హరీశ్ రావు స్పందించారు. "ప్రేమ, ఆప్యాయతలకు, ఆతిథ్యానికి సిద్దిపేట పెట్టింది పేరు. అటువంటి ప్రాంతానికి రావడానికి ఇంత భయమెందుకు? ఇంత భారీ స్థాయిలో పోలీసు బలగాలతో రావాల్సిన అవసరం లేదు" అని ఆయన వ్యాఖ్యానించారు. తన జీవితం ఒక తెరిచిన పుస్తకమని స్పష్టం చేసిన హరీశ్ రావు, క్షేత్రస్థాయిలో వాస్తవాలను పరిశీలించి ప్రజలకు నిజాలు చెప్పాలని కాంగ్రెస్ నేతలను కోరారు. తాను ఎన్నడూ భూకబ్జాలకు పాల్పడలేదని, ప్రజాధనాన్ని దోచుకోలేదని స్పష్టం చేశారు. తన ఆస్తుల వివరాలన్నీ ఎన్నికల అఫిడవిట్‌లో స్పష్టంగా ఉన్నాయని, వాటిని గమనించిన ప్రజలు తనను ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని ఆయన గుర్తుచేశారు.

## బెంగాల్ ఉపపోరు: మమత వర్గం పార్టీకి
## 'ఫుట్‌బాల్ ప్లేయర్'.. రెబల్ వర్గానికి 'ఎన్వలప్'

బెంగాల్ : పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఉప ఎన్నికల నేపథ్యంలో, ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీలోని రెండు వర్గాలకు భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) నూతన పేర్లను, ఎన్నికల చిహ్నాలను కేటాయించింది. పార్టీలో తలెత్తిన అంతర్గత వర్గపోరు కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. మమతా బెనర్జీ నేతృత్వంలోని వర్గానికి 'మమత ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్' అనే పేరును, 'ఫుట్‌బాల్ ప్లేయర్' గుర్తును ఈసీ కేటాయించింది. అదే సమయంలో, అరూప్ రాయ్ నేతృత్వంలోని అసమ్మతి వర్గానికి 'డెమోక్రటిక్ తృణమూల్ కాంగ్రెస్' అనే పేరును ఖరారు చేస్తూ, 'ఎన్వలప్' గుర్తును కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అంతకుముందు సెప్టెంబర్ 17న, టీఎంసీ అసలు పేరును, చిహ్నాన్ని ఈ రెండు వర్గాలు ఉపయోగించకుండా ఎన్నికల సంఘం తాత్కాలిక నిషేధం విధించింది. పశ్చిమ బెంగాల్‌లోని నందిగ్రామ్, రెజీనగర్ నియోజకవర్గాలకు అక్టోబర్ 6న జరగనున్న ఉప ఎన్నికల దృష్ట్యా ఈ చర్యలు చేపట్టింది. దీంతో రెండు వర్గాలు తమకు నచ్చిన పేర్లు, గుర్తుల జాబితాను ఈసీకి సమర్పించగా, వాటిని పరిశీలించిన అనంతరం ఎన్నికల సంఘం తాజాగా ఈ కేటాయింపులు చేసింది.

## విశాఖను గ్లోబల్ టెక్ హబ్‌గా
## మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వ అడుగులు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను ఐటీ, పారిశ్రామిక రంగాల్లో అగ్రగామిగా నిలిపే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం జరిగిన 21వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ భేటీలో రాష్ట్రానికి రూ.526.25 కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చే 10 ఐటీ ప్రాజెక్టులకు ఆమోదముద్ర వేశారు. ఈ ప్రాజెక్టులన్నీ ప్రధానంగా విశాఖపట్నం కేంద్రంగా రానుండటంతో, నగరం త్వరలో గ్లోబల్ టెక్ హబ్‌గా మారనుంది. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక చొరవతో దిగ్గజ ఐటీ కంపెనీలు ఏపీ వైపు చూస్తున్నాయని, దీని ఫలితంగానే తాజా పెట్టుబడులు వస్తున్నాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ సమావేశంలో ఆమోదం పొందిన ప్రాజెక్టుల్లో రెండు భారీ సంస్థలు విశాఖలో తమ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నాయి. ప్రముఖ గ్లోబల్ కన్సల్టింగ్ సంస్థ డెలాయిట్, రూ.43.75 కోట్ల పెట్టుబడితో 2,500 సీట్ల సామర్థ్యంతో అత్యాధునిక ఆపరేషన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. అదేవిధంగా, ప్రముఖ ఫైనాన్స్ సంస్థ ముత్తూట్ ఫిన్‌కార్ప్ రూ.100 కోట్ల పెట్టుబడితో ఐటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కార్యకలాపాల కోసం 2,400 సీట్లతో మరో భారీ కేంద్రాన్ని నెలకొల్పనుంది. ఈ రెండు కంపెనీల రాకతోనే దాదాపు 5,000 మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభించనుంది. మొత్తం 10 ఐటీ ప్రాజెక్టులకు బోర్డు ఆమోదం తెలపగా, వీటిలో 7 ప్రాజెక్టులు అత్యాధునికమైన క్వాంటం టెక్నాలజీకి సంబంధించినవి కావడం విశేషం. ఈ నిర్ణయాలతో విశాఖపట్నం ఐటీ స్వరూపం పూర్తిగా మారిపోనుందని, యువతకు భారీ ఎత్తున ఉద్యోగావకాశాలు లభిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది.

## దుగరాజపట్నంలో భారీ షిప్‌యార్డ్..
## రూ.15 వేల కోట్ల పెట్టుబడి!



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో షిప్‌బిల్డింగ్ రంగానికి భారీ ఊతం లభించనుంది. దుగరాజపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్ ఏర్పాటు చేసేందుకు 'మజగావ్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్' (ఎండీఎల్)తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో సచివాలయంలో ఎండీఎల్, 'నేషనల్ షిప్‌బిల్డింగ్ అండ్ హెవీ ఇండస్ట్రీస్ పార్క్-ఏపీ' (ఎన్ఎస్‌హెచ్ఐపీ-ఏపీ) మధ్య ఎంవోయూ జరిగింది. వచ్చే ఐదేళ్లలో ఈ ప్రాజెక్టుపై ఎండీఎల్ సుమారు రూ.15 వేల కోట్లు పెట్టుబడి పెట్టనుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 45 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. షిప్‌బిల్డింగ్‌తో పాటు మెరైన్ ఇంజినీరింగ్, లాజిస్టిక్స్, సర్వీసులు, అనుబంధ పరిశ్రమలు కూడా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. ప్రతిపాదిత షిప్‌యార్డ్ ఏటా 12 లక్షల గ్రాస్ టన్నుల నౌకల నిర్మాణ సామర్థ్యంతో ఏర్పాటు కానుంది. ట్యాంకర్లు, బల్క్ క్యారియర్లు, కంటైనర్ నౌకలు, ఎల్ఎన్‌జీ క్యారియర్లు, భారీ ప్రత్యేక నౌకలను ఇక్కడ నిర్మించేలా ప్రణాళిక రూపొందించారు. అవసరాన్ని బట్టి భవిష్యత్‌లో సామర్థ్యాన్ని మరింత పెంచుకునే అవకాశం ఉంటుంది. దుగరాజపట్నంలో షిప్‌బిల్డింగ్-కమ్-పోర్ట్ క్లస్టర్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. టెక్నో-ఎకనామిక్ ఫీజిబిలిటీ రిపోర్ట్ ప్రకారం షిప్‌బిల్డింగ్, షిప్ రిపేర్ యార్డ్‌కు సుమారు రూ.29,254 కోట్లు, పోర్టు అభివృద్ధికి రూ.9,513 కోట్ల వ్యయం అవుతుందని అంచనా.

## రాయలసీమ పౌరుషం ఏమిటో చూపిస్తాం
### విజయసాయిరెడ్డి



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కొత్త శకం ప్రారంభం కాబోతోందని, రాయలసీమ ప్రాంత అభివృద్ధి, స్థానిక ప్రజల ఆత్మగౌరవానికి ప్రతిరూపంగా త్వరలోనే నూతన ప్రాంతీయ రాజకీయ పార్టీ రాబోతోందని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి వెల్లడించారు. అనంతపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, టీడీపీ, వైసీపీ రెండూ కుటుంబ రాజకీయాలకే ప్రాధాన్యమిచ్చాయని... అసలైన రాయలసీమ పౌరుషాన్ని, ప్రాంతీయ సంక్షేమాన్ని కాపాడే బాధ్యతను తమ నూతన పార్టీ తీసుకుంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులవుతున్నా రెడ్డి కార్పొరేషన్‌ను ఎందుకు పునరుద్ధరించలేదని ఆయన నిలదీశారు. రాష్ట్ర విభజన అనంతరం సీమ ప్రాంతానికే చెందిన నాయకులు ముఖ్యమంత్రులుగా పనిచేసినప్పటికీ, రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు, అభివృద్ధి పనులను నిర్లక్ష్యం చేశారని దుయ్యబట్టారు. చంద్రబాబు, జగన్ కుటుంబాలు కేవలం ఎన్నికల సమయంలోనే రాజకీయం చేస్తూ, సీమ నుంచి ప్రజల వలసలకు ప్రధాన కారణమయ్యారని ఆరోపించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే యువత భాగస్వామ్యంతో సీమను తిరిగి 'రతనాల సీమ'గా మారుస్తామని... అన్ని కులాలు, మతాల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని అన్నారు.

# విశాఖకు ఐటీ కళ.. అమరావతిలో క్వాంటం విప్లవం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను టెక్నాలజీ రంగంలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక చొరవ, నిరంతర కృషితో రాష్ట్రానికి దిగ్గజ ఐటీ, ఫ్యూచర్ టెక్నాలజీ కంపెనీలు భారీ ఎత్తున తరలివస్తున్నాయి. శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం ఇందుకు నిదర్శనంగా నిలిచింది. ఈ భేటీలో రూ.526.25 కోట్ల పెట్టుబడులతో 8,896 ఉద్యోగాలు కల్పించే 10 కీలక ఐటీ ప్రాజెక్టులకు, అలాగే క్వాంటం టెక్నాలజీ రంగంలో సంచలనం సృష్టించగల పలు ప్రాజెక్టులకు బోర్డు ఆమోదముద్ర వేసింది.

విశాఖకు ఐటీ కళ.. అమరావతిలో క్వాంటం విప్లవం

ఐటీ మంత్రిగా నారా లోకేశ్ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి పెట్టుబడుల ఆకర్షణపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఆయన చొరవతో విశాఖపట్నం మరోసారి ఐటీ కార్యకలాపాలకు ప్రధాన కేంద్రంగా మారుతోంది. తాజాగా జరిగిన ఎస్ఐపీబీ భేటీలో అంతర్జాతీయ దిగ్గజ సంస్థ డెలాయిట్, విశాఖలో రూ.43.75 కోట్ల పెట్టుబడితో 2,500 సీట్ల సామర్థ్యంతో అత్యాధునిక ఆపరేషన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ఆమోదం లభించింది. అదేవిధంగా, ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ ముత్తూట్ ఫిన్‌కార్ప్ రూ.100 కోట్ల పెట్టుబడితో వైజాగ్‌లో "ఇంటిగ్రేటెడ్ హబ్ ఏఐ & టెక్ ట్రైనింగ్ సెంటర్"ను నెలకొల్పనుంది. ఈ కేంద్రం ద్వారా 2,400 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. మరోవైపు, రాజధాని అమరావతిని క్వాంటం టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కీలక అడుగులు వేసింది. ఇందులో భాగంగా సృష్టి క్వాంటం ప్రైవేట్ లిమిటెడ్ రూ.2,700 కోట్ల భారీ పెట్టుబడితో క్వాంటం కంప్యూటింగ్ హార్డ్‌వేర్, నానోఫ్యాబ్రికేషన్ తయారీ సంస్థను ఏర్పాటు చేయనుంది. ఈ ఒక్క ప్రాజెక్టుతోనే దాదాపు 3,000 ఉద్యోగాలు రానున్నాయి. వీటితో పాటు క్వాంటం కోడాన్, అరోహాక్ టెక్నాలజీస్, ట్రైక్వాంటా లాబ్స్, ఫోటాన్‌కోర్ సిస్టమ్స్, వెరిడేటా హెల్త్ వంటి సంస్థలు కూడా అమరావతిలో తమ కార్యకలాపాలు ప్రారంభించనున్నాయి. ఈ కంపెనీల రాకతో క్వాంటం ఏఐ, డ్రగ్ డిస్కవరీ, ఫోటోనిక్స్ క్వాంటం రీసెర్చ్ వంటి అత్యాధునిక రంగాల్లో రాష్ట్ర యువతకు ఉజ్వల అవకాశాలు లభించనున్నాయి.

అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ నిర్ణయాలు స్పష్టం చేస్తున్నాయి. కడప జిల్లాలో ఏఐఎల్ డిక్సన్ టెక్నాలజీస్ సంస్థ రూ.70 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న యూనిట్‌కు ప్రోత్సాహకాల గడువును పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ యూనిట్ ద్వారా 300 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. తాజా నిర్ణయాలతో విశాఖపట్నం, అమరావతి, కడప వంటి ప్రాంతాల్లో వేల సంఖ్యలో ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి. లోకేశ్ నాయకత్వంలో ఐటీ రంగంలో వస్తున్న ఈ మార్పులు, రాష్ట్ర భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## బీఆర్ఎస్ నాయకులను
## టార్గెట్ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

హైదరాబాద్: ఫార్ములా ఈ-రేస్ కేసులో నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టు విచారణకు హాజరైన అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎన్నికల మేనిఫెస్టో హామీలను అమలు చేయడం వదిలేసి, బీఆర్ఎస్ నాయకులను వ్యక్తిగతంగా టార్గెట్ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ఏకైక లక్ష్యంగా మారిందని ఆయన ఆరోపించారు. కేసీఆర్ కుటుంబం రూ. లక్ష కోట్లు కొల్లగొట్టిందని సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలను ప్రస్తావిస్తూ కేటీఆర్ ఒక సంచలన ఆఫర్ విసిరారు. "మా కుటుంబ ఆస్తులన్నింటినీ ప్రభుత్వమే తీసుకుని, దానికి ప్రతిఫలంగా మాకు రూ. వెయ్యి కోట్లు ఇస్తే ఎక్కడ సంతకం పెట్టమన్నా పెడతాను. మిగిలిన రూ. 99,000 కోట్లతో ప్రజలకు ఇచ్చిన హామీలను, సంక్షేమ పథకాలను అమలు చేయండి" అని సవాల్ చేశారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం, పెట్టుబడులను ఆకర్షించేందుకు తాము రాత్రింబవళ్లు ప్రయత్నిస్తే, తమపై అక్రమ కేసులు బనాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే భూకేటాయింపుల ఆరోపణలపై మాట్లాడుతుండగా, గతంలో కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల భూమి ఉందంటూ అసత్య ప్రచారం చేశారని, కానీ ఇటీవల అసెంబ్లీ వేదికగా రేవంత్ రెడ్డి స్వయంగా కేసీఆర్‌కు ఉన్నది కేవలం 67 ఎకరాలేనని ఒప్పుకున్నారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టినా బెదిరేది లేదని, న్యాయపరంగానూ, రాజకీయంగానూ ఈ వేధింపులను ఎదుర్కొంటామని కేటీఆర్ స్పష్టం చేశారు.

## 22ఏ భూములపై సర్కార్ కీలక నిర్ణయం..
## సమస్యలకు చెక్ పెట్టేలా హైలెవల్ కమిటీ!

హైదరాబాద్: తెలంగాణలో సెక్షన్ 22-ఏ కింద నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ జాబితాకు సంబంధించి భూ యజమానులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పెండింగ్ విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కరించేందుకు హైలెవల్ కమిటీని ఏర్పాటు చేసింది. దీనిపై ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ముగ్గురు ఉన్నతాధికారులతో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. సీసీఎల్ఏ కమిషనర్ లోకేశ్ కుమార్‌ను కమిటీ ఛైర్మన్‌గా నియమించారు. లా సెక్రటరీ పాపిరెడ్డి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు సభ్యులుగా ఉంటారు. 22-ఏ నిషేధిత భూముల జాబితాలో ఉన్న అంశాలను కమిటీ సమగ్రంగా పరిశీలించనుంది. భూ యజమానులు ఎదుర్కొంటున్న క్షేత్రస్థాయి సమస్యలు, వారి విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కారానికి అవసరమైన కార్యాచరణను రూపొందించనుంది. ఏళ్లుగా నిషేధిత జాబితాలో భూములు ఉండటంతో వాటి క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్ల విషయంలో పలువురు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీపై భూ యజమానుల్లో ఆశలు నెలకొన్నాయి. సమస్యలను వేగంగా పరిశీలించి పరిష్కారం చూపే దిశగా కమిటీ పనిచేయనుంది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఈ నిర్ణయాన్ని ప్రకటించగా, తాజాగా ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

## 'మొదట శివసేన.. తర్వాత ఎన్సీపీ.. ఇప్పుడు టీఎంసీ'..
## ఎన్నికల సంఘంపై రాహుల్ షాకింగ్ కామెంట్స్



ఢిల్లీ: పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పేరు, ఎన్నికల గుర్తును ఎన్నికల సంఘం తాత్కాలికంగా నిలిపివేయడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ వర్గానికి మద్దతు ప్రకటించిన ఆయన.. బీజేపీ, ఎన్నికల సంఘం కలిసి ప్రతిపక్ష పార్టీలను చీల్చేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. 'మొదట శివసేన.. తర్వాత ఎన్సీపీ.. ఇప్పుడు తృణమూల్ కాంగ్రెస్' అంటూ రాహుల్ గాంధీ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ప్రతిపక్ష పార్టీని చీల్చి, ఆ తర్వాత దాని ఎన్నికల గుర్తును లాక్కునే విధంగా ఒకే తరహా పరిణామాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. 'ఓట్ల చోరీ, ప్రభుత్వం చోరీ.. ఇప్పుడు పార్టీ చోరీ కూడా' అంటూ విమర్శలు చేశారు. అయితే ఎన్నికల సంఘం మాత్రం టీఎంసీలో రెండు వర్గాలు పార్టీపై హక్కు కోరుతున్న నేపథ్యంలోనే ఈ మధ్యంతర నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. మమతా బెనర్జీ వర్గం, మరో వర్గం ఇకపై 'ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్' పేరు, 'ఫ్లవర్స్ అండ్ గ్రాస్' గుర్తును ఉపయోగించకూడదని ఆదేశించింది. రెండు వర్గాలు కొత్త పేర్లు, గుర్తుల నుంచి తమకు కావాల్సిన వాటిని ఎంచుకోవాలని సూచించింది. ఈ నిర్ణయం తుది తీర్పు కాదని, వివాదంపై తుది నిర్ణయం తర్వాత తీసుకోనున్నట్లు ఈసీ స్పష్టం చేసింది. అక్టోబర్ 6న నందిగ్రామ్, రెజినగర్ అసెంబ్లీ స్థానాలకు ఉపఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల నేపథ్యంలోనే ప్రస్తుత టీఎంసీ పేరు, గుర్తుపై తాత్కాలిక ఆంక్షలు అమల్లోకి వచ్చాయి. ఇదే సమయంలో మమతా వర్గం ప్రత్యామ్నాయ పేరు, గుర్తు ఎంపికలను ఈసీకి పంపింది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కూడా ఈసీ నిర్ణయాన్ని తప్పుబట్టారు. టీఎంసీని బలహీనపరిచే ప్రయత్నంగా ఆయన అభివర్ణించారు. బీజేపీకి ఈసీ అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపణలు చేశారు. ఇవన్నీ కాంగ్రెస్ నేతల ఆరోపణలేనని, ఎన్నికల సంఘం మాత్రం తన మధ్యంతర ఉత్తర్వుల్లో రెండు వర్గాల హక్కులను సమానంగా ఉంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది.

## పాకిస్థాన్‌లో మసీదుపై ఆత్మాహుతి దాడి..
## 15 మంది మృతి



ఢిల్లీ: పాకిస్థాన్‌లో ఉగ్రవాదులు మరోసారి రక్తపాతం సృష్టించారు. వాయవ్య పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్, కోహట్ నగరంలో శుక్రవారం ఓ మసీదును లక్ష్యంగా చేసుకుని ఆత్మాహుతి దాడికి పాల్పడ్డారు. ఈ ఘోర ఘటనలో ఐదుగురు పోలీసు అధికారులతో సహా కనీసం 15 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 56 మంది తీవ్రంగా గాయపడ్డారు. పోలీసు కార్యాలయాల సముదాయానికి సమీపంలో ఉన్న మసీదులోకి ఓ ఉగ్రవాది పేలుడు పదార్థాలతో కూడిన వాహనంతో దూసుకెళ్లాడు. ఈ భారీ పేలుడు ధాటికి మసీదు కుప్పకూలగా, సమీపంలోని పోలీసు భవనం ప్రహరీ గోడ సైతం నేలమట్టమైంది. అనంతరం, తుపాకులతో సాయుధులైన మరో ఇద్దరు ఉగ్రవాదులు పోలీసు ప్రాంగణంలోకి చొరబడేందుకు ప్రయత్నించారు. అయితే, అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వెంటనే ఎదురుకాల్పులు జరపడంతో ఓ ఉగ్రవాది హతమయ్యాడు. గాయపడిన వారిలో అధికశాతం ప్రార్థనల కోసం వచ్చినవారేనని, వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు వెల్లడించారు. ఈ కిరాతక దాడిని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తీవ్రంగా ఖండించారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆ దేశ అధ్యక్షుడు ఆకాంక్షించారు. పొరుగునే ఉన్న హంగూ జిల్లాలో గురువారం జరిగిన బాంబు దాడిలో ఆరుగురు సైనికులు మరణించిన మరుసటి రోజే ఈ దారుణం జరగడం కలకలం రేపుతోంది. ఇటీవల కాలంలో పాకిస్థానీ తాలిబన్లు (టీటీపీ) భద్రతా దళాలు, పౌరులను లక్ష్యంగా చేసుకుని దాడులను ముమ్మరం చేశారు. కాగా, తాజా దాడికి సంబంధించి ఇప్పటివరకు ఏ ఉగ్రవాద సంస్థా బాధ్యత ప్రకటించలేదు.

## వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనడంలో
## కేంద్ర ప్రభుత్వం అవసరమైన సహకారం అందించాలి



హైదరాబాద్: ఎల్‌నినో ప్రభావం కారణంగా రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనడంలో కేంద్ర ప్రభుత్వం అవసరమైన సహకారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్‌ని కోరారు. దక్షిణ రాష్ట్రాల వ్యవసాయ సదస్సులో పాల్గొనడానికి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ గారు హైదరాబాద్ వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి వారిని కలిసి వర్షాభావం, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను కేంద్ర మంత్రికి వివరించారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు గారు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రానికి అవసరమైన సహకారం అందించాలని కోరుతూ వివరాలతో వినతిపత్రాన్ని అందజేశారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయ రంగంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగిందని తెలిపారు. అలాగే, తాగునీరు, విద్యుత్ కొరత తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసిందని వివరించారు. ఎల్‌నినో నేపథ్యంలో రాష్ట్రంలో ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. పంటల మార్పిడిపై రైతులను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని గుర్తించి రాష్ట్రానికి అవసరమైన సహకారాన్ని అందించాలని కోరారు. ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలన్న ఆలోచనతో 250 ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో పండ్లు, కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భంగా చెప్పారు. పీఎంఏవై-జీ+ పథకంలో భాగంగా మొదటి విడతగా రాష్ట్రానికి 2 లక్షల ఇండ్లను కేటాయించిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావిస్తూ అందుకు కేంద్ర మంత్రి గారికి ముఖ్యమంత్రి గారు కృతజ్ఞతలు చెప్పారు. రాష్ట్రంలో 11,56,915 అర్హులైన గ్రామీణ కుటుంబాలకు ఇండ్లు మంజూరు చేయాలని గత జూలైలో కేంద్రమంత్రికి ఢిల్లీలో వినతిపత్రం అందించిన విషయాన్ని ప్రస్తావించారు. రాష్ట్రంలో డిమాండ్‌కు అనుగుణంగా మిగిలిన 9.56 లక్షల ఇండ్లను కేటాయించాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రి గారిని కోరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేదలకు రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యాన్ని అందిస్తున్నామని, అలాగే సన్న వడ్లకు రూ. 500 బోనస్‌ను అందించి ప్రోత్సహిస్తున్నామని వివరించారు.

## ఎల్‌నినో నివారణ చర్యల్లో ప్రభుత్వం విఫలం




అమరావతి: రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో కాదు, మ్యాన్ మేడ్ కరవు నెలకొందని మాజీ ముఖ్యమంత్రి జగన్ విమర్శించారు. ఎల్‌నినోతో కరవు పరిస్థితులు నెలకొంటాయని ఫిబ్రవరి 4నే చెప్పిన చంద్రబాబు.. తర్వాత కరవు నివారణ చర్యల్లో చేసింది సున్నా అని ఆరోపించారు. జూన్ నుంచి వరుస నెలల్లో లోటు వర్షపాతం ఉంటే కరవు మండలాలను ఇప్పటి వరకూ ఎందుకు ప్రకటించలేదని ప్రశ్నించారు. జగన్ తన క్యాంపు కార్యాలయం నుంచి వైకాపా ప్రాంతీయ సమన్వయకర్తలు, జిల్లాల అధ్యక్షులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. 'నీళ్లిస్తున్నాం సాగు చేసుకోండని జులై 11న సీఎం, ఆయన మంత్రులు చెప్పడం వల్ల రైతులు సాగు ప్రారంభించారు. 56.4 లక్షల ఎకరాల్లో రైతులు పంట నష్టపోయారు. 2023 ఖరీఫ్ పంట బీమాకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కట్టాల్సిన రూ1,400 కోట్లను 2024 జూన్‌లో చంద్రబాబు కట్టి ఉంటే రైతులకు సుమారు రూ.3 వేల కోట్ల మేలు జరిగేది. కానీ కట్టలేదు' అని పేర్కొన్నారు.

పోలవరంలో రాజీపడ్డారు

'పోలవరంలో 45.72 మీటర్ల ఎత్తు వరకు అయితేనే 194 టీఎంసీల నీటిని నిల్వ చేయగలరు. దాన్ని కేంద్రం 41.15 మీటర్లకు కుదిస్తే చంద్రబాబు రాజీపడ్డారు. ఫలితంగా 120 టీఎంసీల నీటిని నిల్వ చేసే అవకాశాన్ని, ఈ ప్రాజెక్టుకు కేంద్రం భరించాల్సిన రూ.60 వేల కోట్లలో సుమారు రూ.30 వేల కోట్లను వదులుకున్నారు. పురుషోత్తపట్నం, పుష్కర ఎత్తిపోతల ద్వారా నీటిని తీసుకువెళ్లి పోలవరం నుంచి ఉత్తరాంధ్రకు నీటిని తీసుకువచ్చినట్లు చంద్రబాబు డ్రామా చేశారు' అని జగన్ విమర్శించారు. కరవు మండలాలను వెంటనే ప్రకటించాలని, ఉచిత పంటల బీమాను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

## కేసీఆర్, హరీశ్ రావు భూములపై
## పూర్తి ఆధారాలు ఉన్నాయి: పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఓవర్ లాప్ ల్యాండ్‌లో ఉన్నారని, సర్వే అనంతరం వ్యత్యాసాలు బయటపడితే ఆయనకు నోటీసులు ఇస్తామని తెలంగాణ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. 2004 ఎన్నికల అఫిడవిట్‌లో కేవలం ఒక ఎకరం భూమి మాత్రమే ఉందని చూపించిన కేసీఆర్‌కు వందల కోట్ల విలువైన భూములు ఎక్కడి నుంచి వచ్చాయని నిలదీశారు. తమ భూముల కోసం వచ్చిన దళితులను నిలబెట్టి పసుపు నీళ్లు చల్లించిన చరిత్ర కేసీఆర్ కుటుంబానిదని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి హరీశ్ రావుపై కూడా పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు. వట్టినాగులపల్లి భూమిపై హరీశ్ రావు మాటలు మార్చుతున్నారని, ట్రస్ట్ పేరిట భూములను దారి మళ్లించారని ఆరోపించారు. ఇరిగేషన్ మంత్రిగా ఉన్న సమయంలో రంగనాయక్ సాగర్ ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్న 13 ఎకరాల భూమిని డిలీట్ చేయించి, అతి తక్కువ ధరకు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. అంతేకాకుండా రూ. 5.40 కోట్ల ప్రభుత్వ నిధులతో ఆ ల్యాండ్‌కు ప్రయోజనం చేకూరేలా రోడ్డు వేయించుకున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తమ వ్యాపార కుటుంబాలపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ నేతలకు లేదన్న మంత్రి, ఈ భూ అక్రమాలకు సహకరించిన అధికారులు ఎంతటివారైనా సరే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, సిద్దిపేటలో ఆక్రమణకు గురైన భూముల్లో 'ఇందిరమ్మ టవర్స్' నిర్మిస్తామని స్పష్టం చేశారు.

## నారాయణ ఈ టెక్నో స్కూల్ లో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు.



స్థానిక నారాయణ పాఠశాలలో సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ దివ్య రెడ్డీ జాతీయ పథకాన్ని ఆవిష్కరించి నాటి పోరాటాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ సదస్సుకు ప్రొఫెసర్ జ్యోతి, డాక్టర్ ఆదిరెడ్డి





**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్(లోకల్ గైడ్ న్యూస్) :** చెన్నైలోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 24, 25 తేదీల్లో నిర్వహించనున్న అగ్రిటెక్--2026 అంతర్జాతీయ సదస్సుకు కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, పౌర సంబంధాల అధికారి డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డికి ఆహ్వానం అందింది.వారు సంయుక్తంగా "వ్యవసాయం, గ్రామీణ ఆర్థికాభివృద్ధి: సుస్థిర, సమ్మిళిత అభివృద్ధికి సమగ్ర రూపకల్పన" అంశంపై సమర్పించిన పరిశోధన పత్రాన్ని సదస్సు నిర్వాహకులు ఆమోదించారు.వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతుల ఆదాయ వృద్ధి, గ్రామీణ ఉపాధి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నీటి నిర్వహణ, వాతావరణ మార్పులకు అనుగుణమైన సుస్థిర వ్యవసాయ విధానాలపై పరిశోధన పత్రంలో విశ్లేషించినట్లు ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి తెలిపారు.అంతర్జాతీయ సదస్సులో పరిశోధన పత్రాన్ని సమర్పించే అవకాశం లభించడం గర్వకారణమని వారు పేర్కొన్నారు. వారి ఎంపిక పట్ల కళాశాల అధ్యాపకులు, పరిశోధకులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## చిన్నగొట్టిముక్కుల వినాయక నిమజ్జన ఆహ్వాన కార్యక్రమానికి జలిగం రాకేష్ హాజరు





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 18 (లోకల్ గైడ్) :** శివంపేట మండలం చిన్నగొట్టిముక్కుల గ్రామం నుంచి వినాయక నిమజ్జన కార్యక్రమానికి అందిన ఆహ్వానం మేరకు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జలిగం రాకేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, యువకులు ఆయనకు ఆత్మీయంగా స్వాగతం పలికారు. వర్షం కురుస్తున్నప్పటికీ గ్రామస్తులు తడుస్తూ తనపై చూపిన ప్రేమాభిమానాలు మరువలేనివని జలిగం రాకేష్ పేర్కొన్నారు. చిన్నగొట్టిముక్కుల రైతులు, ప్రజలతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు, దేశ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. వినాయక నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జరగాలని కోరుకుంటూ అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చిన్నగొట్టిముక్కుల గ్రామానికి చెందిన మిత్రులు సాయి తేజ, విజయ్, రాకేష్, శేఖర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతానికి కృషి చేయాలి

### బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ పి. కార్తీక్ రెడ్డి



**గండిపేట, సెప్టెంబర్ 18 లోకల్ గైడ్ :** నార్సింగి సర్కిల్ కార్పొరేషన్ పరిధిలో బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు.శుక్రవారం నార్సింగి సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో యువ నేత కార్తీక్ రెడ్డి నివాసంలో స్థానిక నాయకులతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పి. కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని ఆయన నాయకులకు కార్యకర్తలకు సూచించారు. మాజీ సీఎం కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. ఏ ఎన్నికలు వచ్చిన ఎగిరేది బీఆర్ఎస్ గులాబీ జెండేనని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పెద్దపులి కృష్ణ, పి రాజు, సంతోష్, నరేష్ శ్రీకాంత్ రెడ్డి, చారి, తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ లో ప్రపంచ వెదురు దినోత్సవం




**లోకల్ గైడ్ హలో మహబూబాబాద్, సెప్టెంబర్.18 :** మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయంలో గౌరవ జిల్లా కలెక్టర్,మహబూబాబాద్ అనుమతితో ప్రపంచ వెదురు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సాయిశ్రీజ మాట్లాడుతూ భూమి కోతను నివారించడంలో, నేలను గట్టిగా పట్టుకోవడంలో వెదురు ముఖ్య పాత్ర పోషిస్తుందని ఇది కార్బన్ డై ఆక్సైడ్‌ను పీల్చుకుని, పర్యావరణానికి ఎంతో మేలు చేస్తుందని గ్రామీణ ప్రాంతాల్లోని చేతివృత్తిదారులకు, మేదరి కుటుంబాలకు వెదురు కళారూపాలు, బుట్టలు, గృహోపకరణాలు మంచి ఉపాధిని అందిస్తున్నాయని అన్నారు. ప్లాస్టిక్‌కు ఇది చక్కటి పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయం వెదురును మరింతగా పెంచుదాం, ప్రకృతిని కాపాడుకుందాం అని ఈ సందర్భంగా అధికారి అన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారులు,జిల్లా అధికారులు, ×ణాజ కార్యాలయ సిబ్బంది,మరియు జిల్లాలోని మేదర సంఘాల నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# ఎస్ ఎల్ బిసి సొరంగ మార్గాన్ని మే 2028 నాటికి పూర్తి చేసి జూన్ 2028లో నీటిని విడుదల చేస్తాం.

### రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.

**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్. :** ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని మే, 2028 నాటికి పూర్తి చేసి జూన్ 2028 లో నీటిని విడుదల చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. తిప్పర్తి, మాడుగుల పల్లి మండలాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.ముందుగా తిప్పర్తి మండలం, దుప్పలపల్లి లో దుప్పలపల్లి నుండి కంకణాలపల్లి మీదుగా ఖాజీరామారం వరకు 20 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న రోడ్డు విస్తరణ ,పటిష్ట పరచే పనులకు శంకుస్థాపన చేశారు. అంతేకాక తిప్పర్తి మండల కేంద్రంలో తిప్పర్తి నుండి సర్వారం వరకు 111 కోట్ల రూపాయలతో చేపట్టనున్న రోడ్డు విస్తరణ, పటిష్ట పరిచే పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాలలో మంత్రి మాట్లాడుతూ ఎస్ఎల్బీసీ టన్నెల్ నిర్మాణం పూర్తయితే నల్గొండ నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందుతుందని ,రెండు పంటలు పండించుకునే అవకాశం ఉందని ,సొరంగమార్గం కూలిపోయిన తర్వాత తిరిగి పనులు ప్రారంభించి ఇప్పటివరకు 600 మీటర్లు పూర్తి చేశామన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 23 వేల కోట్ల రూపాయల వ్యయంతో ఆర్ అండ్ బి రహదారులు నిర్మిస్తున్నామని,16,000 కోట్ల రూపాయల వ్యయంతో పంచాయతీరాజ్ రోడ్లను నిర్మిస్తున్నట్లు



తెలిపారు.నల్గొండ నియోజకవర్గంలోనే అవుటర్ రింగ్ రోడ్డు కాకుండా వెయ్యి కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి రహదారులు నిర్మిస్తున్నట్లు చెప్పారు.ప్రతి గ్రామంలో 30 లక్షల రూపాయలతో రోడ్లు, మురికి కాలువలు మంజూరు చేస్తున్నామని, రహదారి సౌకర్యం బాగుంటే వృత్తి, వాణిజ్యాలు,పరిశ్రమలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా వస్తాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమం పై ఖర్చు చేస్తూనే రహదారుల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నదని ,తిప్పర్తి ,మాడుగుల పల్లి మండలాలలో భవిష్యత్తులో విద్యుత్ సమస్య తలెత్తకుండా 200 కోట్ల రూపాయలతో 220 కే.వి సబ్ స్టేషన్ మంజూరు చేయనున్నామని,ఇందుకు పజ్జూరు సమీపంలో 10 ఎకరాల స్థలాన్ని అధికారులు గుర్తించినట్లు మంత్రి వెల్లడించారు. అలాగే దుప్పలపల్లికి సబ్ స్టేషన్ మంజూరు చేశామని,వచ్చేవారమే సబ్ స్టేషన్ తో పాటు, స్వయం సహాయక సంఘాల సమ భావన భవనానికి శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఎస్ ఎల్ బి సి ద్వారా సాగునీరు వస్తే రైతులు 2 పంటలు పండించుకునేందుకు అవకాశం ఉంటుందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని అవసరమైన ప్రతి గ్రామంలో సబ్ స్టేషన్ మంజూరు చేస్తున్నామన్నారు.సిలార్ మియా గూడెం చెరువును నింపేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.రహదారుల నిర్మాణం తో పాటు, పేదలకు స్మార్ట్ రేషన్ కార్డులు, సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నదని వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 5 లక్షల రూపాయలు ఒక లబ్ధిదారునికి ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో అవసరమైన మౌలిక సదుపాయాలన్నీ కల్పించి గ్రామాల స్వరూపాన్ని మార్చాలన్నదే తన లక్ష్యమని మంత్రి వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఏ. దుప్పలపల్లి సర్పంచ్ ఏ వెంకట్ రెడ్డి, గ్రామాల సర్పంచులు ,ఇతర ప్రజాప్రతినిధులు, ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, ఆర్ అండ్ బి అధికారులు, తదితరులు ఉన్నారు.

# కుల నిచ్చెన మెట్ల వ్యవస్థను రూపుమాపేందుకు

### మహిళలు చైతన్యం కావాలి.

**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్. :** మహిళలు చైతన్యమైనప్పుడే సమాజంలో కొనసాగుతున్న కుల నిచ్చెనమెట్ల వ్యవస్థను రూపుమాపడం సాధ్యమవుతుందని మాదిగ మహిళా సమైక్య జాతీయ అధ్యక్షురాలు తబిత మాదిగ అన్నారు.మహిళల సామాజిక ఆర్థిక అభివృద్ధితోపాటు ఆత్మగౌరవం హక్కుల సాధన కోసం ప్రతి మహిళ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.నల్లగొండ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ భవన్లో మాదిగ మహిళా సమాఖ్య మహాజన మహిళా మండలి ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా సదస్సు నిర్వహించారు. .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జాతీయ మహిళా అధ్యక్షురాలు తబిత మాదిగ మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మహిళలను చైతన్యపరిచి మహాజన సోషలిస్ట్ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఇప్పటికే వివిధ జిల్లాలలో మహిళలను చైతన్య పరుస్తూ కమిటీలను ఏర్పాటు చేస్తామని అందులో భాగంగానే ఉమ్మడి జిల్లా కమిటీలను ఏర్పాటు చేసి పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. మాదిగలు వివిధ పార్టీల జెండాలను మోసిన తమ సమస్యలను పట్టించుకోలేదని ఇకపై తమ పార్టీ జెండాను తామే భుజాలపై మోసుకొని ముందుకు సాగాల్సిన సమయం ఆసన్నమైంది అన్నారు.మాదిగ జాతి కోసం మందకృష్ణ మాదిగ 32 సంవత్సరాలుగా అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించాలని జాతి భవిష్యత్ కోసం




ఎన్నోసార్లు జైలు జీవితం సైతం గడిపారని తబిత మాదిగ పేర్కొన్నారు.రాష్ట్ర మహిళా సమాఖ్య తెలంగాణ అధ్యక్షురాలు పెద్ద గీత మాదిగ మాట్లాడుతూ ఆడపిల్లలకు ఎక్కడ అన్యాయం జరిగినా వారి తరపున ముందుండి పోరాడే నాయకుడు మందకృష్ణ మాదిగ అని అన్నారు.పార్టీ జెండాను ప్రతి ఒక్కరూ మోసుకొని పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.అక్టోబర్ 2న నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న మద్యపాన నిషేధం నిరసన కార్యక్రమం లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.రాష్ట్ర మహిళా సమాఖ్య ఉపాధ్యక్షురాలు జేపీ లత మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన ద్వారా మాదిగ జాతికి



తరతరాలకు ఉపయోగపడే హక్కులు సౌకర్యాలు సాధించి పెట్టిన ఘనత మందకృష్ణ మాదిగ దక్కుతుందని అన్నారు. హక్కులు ఆత్మగౌరవం రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా జిల్లా నాయకురాలు కురుపాటి కమలమ్మ, ఎంఎస్పి మాజీ నల్గొండ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైల మాదిగ, ఎమ్మార్పీఎస్ నల్గొండ మండల అధ్యక్షుడు దున్న శివ మాదిగ, బొజ్జ దేవయ్య మల్లేపల్లి రాంబాబు కేతపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వంగూరి విక్రమ్, వంగూరి ప్రసాద్, చిట్యాల మండల అధ్యక్షుడు పొలిమేర దశరథ మాదిగ, ఆకారం ఏసు, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు మరియు వివిధ మండలాల నుండి వచ్చిన మహిళలు పాల్గొన్నారు.

## స్వచ్ఛతే లక్ష్యం.. సూర్యతండా ప్రభుత్వ పాఠశాల ముందడుగు

### చెత్త వేర్పాటుపై విద్యార్థులు, గ్రామస్తులకు అవగాహన.. పరిశుభ్రతపై సామూహిక చైతన్యానికి పిలుపు





**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 18 (లోకల్ గైడ్ న్యూస్) :** స్వచ్ఛతను కేవలం కార్యక్రమంగా కాకుండా నిత్యజీవితంలో భాగంగా మార్చే దిశగా సూర్యతండా ప్రభుత్వ పాఠశాల ముందడుగు వేసింది. 'స్వచ్ఛతా హి సేవ--2026' కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ ప్రతినిధులు, గ్రామస్తుల భాగస్వామ్యంతో పలు స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛత, పరిశుభ్రత ప్రాధాన్యతపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం పాఠశాల పరిసరాలను శుభ్రం చేస్తూ పరిశుభ్రమైన వాతావరణం ఆవశ్యకతను చాటిచెప్పారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పాఠశాల, గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అవగాహన కల్పించారు. గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి తడి చెత్త, పొడి చెత్త, హానికర వ్యర్థాలు, పారిశుద్ధ్య వ్యర్థాలు నాలుగు రకాలుగా వేరు చేసి సేకరించే విధానంపై అవగాహన కల్పించారు. ఇంటి వద్దే చెత్తను వేరు చేసి, నిర్దేశిత విధానంలో పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం, కాల్చడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని, గ్రామ పరిశుభ్రతను కాపాడేందుకు ప్రతి కుటుంబం బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాందాస్ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హార్జ్య, ఉపాధ్యాయులు వీరన్న, కమలాబాయి, విద్యార్థులు, గ్రామపంచాయతీ కార్యదర్శి భార్గవి తేజ, గ్రామస్తులు కాంతారావు, సాయి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. స్వచ్ఛత కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేయాలని కార్యక్రమంలో పిలుపునిచ్చారు.

## అధినేతతో కలిసి ప్రజా చైతన్య యాత్రలో పాల్గొన్న యువ నేతలు

### టీఆర్పీ మహా పాదయాత్రలో పాల్గొన్న షాద్ నగర్ నియోజక వర్గం నాయకులు

### జన సమీకరణ చేస్తూ రాజకీయ సామాజిక న్యాయం సాధిస్తాం..

### ఎమ్మే సంతోష్,రాధాకృష్ణ ,దర్గా వెంకటేష్., యాదగిరి..





**లోకల్ గైడ్ న్యూస్ 18 కొందుర్గ్.. :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ జన చైతన్యం ,మహా.పాదయాత్ర.రెండవ రోజు ఉదయం 10 గం.జియాగూడ మహా జనసంద్రంగా ప్రారంభమైంది రాష్ట్ర నలుమూల నుండి పార్టీ అభిమానులు అధినేత మల్లన్న తో కలిసి యాత్ర ప్రారంబించారు హైదరాబాద్ కు సమీప నియోజక వర్గం అయిన.షాద్ నగర్ నియోజకవర్గం నుండి అధ్యక్షులు ఎమ్మె సంతోష్ కురుమ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు పెద్ద మొత్తంలో హాజరై అధినేతతో కలిసినడిచారు.. ఈ సందర్భంగా టిఆర్పి రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ..ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు ఏక మైనప్పుడే రాజ్యాధికారం సాధ్యమవుతుందని ఆ సమయం ఇప్పుడు వచ్చిందని యుద్ధానికి సిద్ధంగా ఉండాలని కుర్చీలో కింద కాలు లాగా కాకుండా కుర్చీ పైన కూర్చోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు ఎమ్మె సంతోష్,ఉపాధ్యక్షులు రాధాకృష్ణ జిల్లా అధికార ప్రతినిధి భూస జంగన్న, కొందుర్గు మండల అధ్యక్షులు దర్గా వెంకటయ్య, షాబాద్ మండల అధ్యక్షులు కావలి శంకర్ , చేవెళ్ల అధ్యక్షులు అశోక్ అడ్వకేట్, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావును సత్కరించిన సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి



**లోకల్ గైడ్ సెప్టెంబర్ 18మహబూబాబాద్ జిల్లా :** ఇటీవల విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి చేరుకున్న శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీ) తక్కెళ్లపల్లి రవీందర్ రావును సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మహబూబాబాద్ జిల్లాలోని ఎమ్మెల్సీ నివాసంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విదేశీ పర్యటన విజయవంతంగా ముగిసినందుకు ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ, పలు తాజా రాజకీయ, ప్రాంతీయ అభివృద్ధి అంశాలపై కొద్దిసేపు చర్చించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### శంకరపల్లి మున్సిపల్ లోని ఎస్ ఎం కాలనీలో సీసీ రోడ్డు పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్.



**శంకరపల్లి, ( లోకల్ గైడ్ ):** అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని శంకర్ పల్లి మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 11 వార్డు ఎస్ ఎం కాలనీలో జరుగుతున్న సి సి రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనుల నాణ్యతను పరిశీలించి, పనులను నాణ్యతా ప్రమాణాలతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కాలనీ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పనులు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్వేత పాండురంగారెడ్డి, కౌన్సిలర్ ఫైముదాబేగం, ( సమ్మి ), రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోపాల్ రెడ్డి,మునిసిపల్ పార్టీ అధ్యక్షులు చంద్రమౌళి,నాయకులు బాలకృష్ణ,అనంతరెడ్డి,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## పిస్టల్ శుభ్రం చేస్తుండగా విషాదం.. రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ మృతి

### నిజామాబాద్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ప్రమాదం.. ఘటనాస్థలికి చేరుకున్న సీపీ సాయి చైతన్య



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 18 (లోకల్ గైడ్ న్యూస్) :** నిజామాబాద్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో శుక్రవారం ఉదయం విషాద ఘటన చోటుచేసుకుంది. కారేపల్లి మండలం సీతారాంపురం గ్రామపంచాయతీ పరిధిలోని శాంతినగర్‌కు చెందిన రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ హనుమకొండ సతీష్ పిస్టల్ శుభ్రం చేస్తుండగా అకస్మాత్తుగా తుపాకీ పేలడంతో మృతి చెందినట్లు సమాచారం. విధుల్లో భాగంగా ఉదయం పిస్టల్‌ను శుభ్రం చేస్తుండగా ప్రమాదవశాత్తు కాల్పులు జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో సతీష్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. ఘటనపై సమాచారం అందుకున్న నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య హుటాహుటిన పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు చేరుకుని ఘటనాస్థలిని పరిశీలించారు. హనుమకొండ సతీష్ 2009లో ఏఆర్ విభాగంలో ఆర్ఎస్సైగా ఉద్యోగంలో చేరినట్లు సమాచారం. ప్రస్తుతం నిజామాబాద్‌లో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయనకు భార్య కళ్యాణితో పాటు కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఘటనకు దారితీసిన పరిస్థితులపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పిస్టల్ ఎలా పేలింది, ఆ సమయంలో అక్కడి పరిస్థితులు ఏమిటనే అంశాలపై వివరాలు సేకరిస్తున్నారు. అధికారిక దర్యాప్తు పూర్తయిన అనంతరం ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. సతీష్ ఆకస్మిక మృతితో ఆయన స్వగ్రామమైన శాంతినగర్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి



## ఎమ్మార్పీఎమధిర మండల అధ్యక్షుడిగా వేల్పుల పవన్ కళ్యాణ్ మాదిగ ఏకగ్రీవ ఎన్నిక..



**మధిర, సెప్టెంబరు 18: లోకల్ గైడ్ :** ఎమ్మార్పీఎస్ మధిర మండల నూతన కమిటీ నిర్మాణంకి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా ఇంచర్జ్ కందికట్ల విజయ్ మాదిగ, మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ కూరపాటి సునీల్ మాదిగ ఎం ఎస్ పి మాజీ జిల్లా అధ్యక్షులు తూటికశీటి అంజయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ మధిర ఇంచార్జ్ పార్సపు ఏనుక మాదిగ గారి ఆధ్వర్యంలో, మధిర మండలంలోని అన్ని గ్రామాల ఎమ్మార్పీఎస్ కార్యకర్తల ఆధ్వర్యంలో నూతన మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఏకగ్రీవంగా ఎన్నికైన మధిర మండల నూతన కమిటీ మండల అధ్యక్షుడు: వేల్పుల పవన్ కళ్యాణ్ మాదిగ అధికార ప్రతినిధి: దోర్నాల ఆంజనేయులు మాదిగ ప్రధాన కార్యదర్శి:దర్శి నాగభూషణం మాదిగకార్యదర్శులు: పుట్టా రవికుమార్ మాదిగ, గుంట పుల్లారావు మాదిగ, చౌటుపల్లి రవీందర్ కుమార్ మాదిగ ఉపాధ్యక్షులు: కొరివి శేఖర్ మాదిగ, కామచి శ్రీనివాసరావు మాదిగ కోశాధికారి:రాయవరపు రామకృష్ణ మాదిగ ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కనకపుడి శ్రీను మాదిగ, రాయవరపు దాసు మాదిగ, ఎం ఎస్ పి సీనియర్ నాయకులు ఎస్.కె రంజాన్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పల్లె పోగు స్వామి మాదిగ, ఎమ్మెస్ పి సీనియర్ నాయకులు ఎండి జమీర్, ఎస్కే దస్తగిరి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదరణ సేవ ఫౌండేషన్ లో పుట్టినరోజు సందర్భంగా భోజనం వితరణ



**మధిర, సెప్టెంబరు 18: లోకల్ గైడ్ :** మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవా ఫౌండేషన్ లో మానవసేవయే మాధవ సేవగా భావించే మధిర వాస్తవ్యులు ప్రముఖ పారిశ్రామికవేత్త కోన జనార్ధన్ రావు శ్రీమతి పార్వతీదేవి గార్లు ఆదరణ వృద్ధుల ఆశ్రమంలో ప్రధాన శ్రేయోభిలాషుల్లో ఒకరు.... వృద్ధుల ఆశ్రమానికి సహాయంగా ఉంటూ అనాథ వృద్ధులకు ఆకలి తీరుస్తున్నారు ఆదరణ వృద్ధుల ఆశ్రమం పట్ల వారు చూపిస్తున్న నమ్మకం సమాజం పట్ల వారికి ఉన్న బాధ్యత వెలకట్టలేనిది నిశ్శబ్దంగా నిస్వార్ధంగా సేవ చేస్తున్న జనార్ధన్ రావు పార్వతి దేవి గార్లు ఎందరికో ఆదర్శం... జనార్ధన్ రావు గారి పుట్టినరోజు సందర్భంగా ఈరోజు వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి భోజన వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు జరిగిందిఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జనార్ధన్ రావు గారికి ప్రత్యేక ధన్యవాదాలు పుట్టినరోజు శుభాకాంక్షలు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని భగవంతుని కోరుకున్నారు మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 నిస్సి

## కొత్త ట్రాన్స్ఫార్మర్ విద్యుత్ శాఖ పనులు



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధిసెప్టెంబర్ 18 (లోకల్ గైడ్) :** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని ఐదో వార్డ్ ఇందిరా నగర్ లో పెద్దపల్లి శాసనసభ్యులు, ప్రభుత్వవిప్ శ్రీ చింతకుంట విజయ రమణారావు ఆదేశానుసారం వారి సహాయ సహకారాలతో మున్సిపల్ ఐదవ వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి గరిగే శోభారాణి శ్రీనివాస్ ప్రజల ఇబ్బందులను గుర్తించి పాత ట్రాన్స్ ఫార్మర్ తొలగించి యధా స్థానంలో కొత్త ట్రాన్స్ఫార్మర్ విద్యుత్ శాఖ సిబ్బందిచే పనులు చేయించినారు. ఈ పనులకు సహకరించిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు విజ్జన్నకి , మున్సిపల్ చైర్ పర్సన్ కి, విద్యుత్ శాఖ ఏఈ కి కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గరిగే శ్రీనివాస్, కుమార్ కిషోర్, చేపూరి రవీందర్ గౌడ్, డాక్టర్ తాహేర్, వేణు, దేవేందర్ విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నివారణకు మెడికల్ క్యాంపు

### ఎలిగేడు మండలంలో వైద్య శిబిరం నిర్వహించిన విద్యాధికారి నిస్సి క్రిస్ట యాన



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధిసెప్టెంబర్ 18 (లోకల్ గైడ్) :** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచిస్తూ ఎలిగేడు మండల విద్యాధికారి నిస్సి క్రిస్టియన్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వర్షాకాలంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. జ్వరం, జలుబు, దగ్గు తదితర అనారోగ్య లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని తెలిపారు.మెడికల్ క్యాంపు ద్వారా ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించడంతో పాటు, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించడం జరిగింది. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దెల రమాదేవి సంపత్ ఉప సర్పంచ్ శివ కృష్ణ గౌడ్ పంచాయతీ కార్యదర్శి కే అశోక్ సిహెచ్ఓ జీవన్ రెడ్డి, సూపర్వైజర్ నాగమణి, ఏఎన్ఎం జమున, అమృత, ఆశా వర్కర్స్ స్వరూప ప్రజలు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నప్రసాద కార్యక్రమం

### భక్తిశ్రద్ధలతో శ్రీ వినాయకుడికి ప్రత్యేక పూజలు





**కుంత్బుల్లా పూర్ సెప్టెంబర్ 18 (లోకల్ గైడ్ ప్రతినిధి) :** వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా జూబ్లీహిల్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో కొలువుదీరిన శ్రీ వినాయకుడిని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.సెప్టెంబర్ 18న మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 3 గంటల వరకు అన్నప్రసాద కార్యక్రమం కొనసాగింది. జూబ్లీహిల్స్‌తో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. అనంతరం నిర్వాహకులు భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. వినాయక మండపాన్ని పుష్పాలు, విద్యుత్ దీపాలతో ఆకర్షణీయంగా అలంకరించడంతో పరిసర ప్రాంతాల్లో పండుగ వాతావరణం నెలకొంది. కుటుంబ సమేతంగా హాజరైన భక్తులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.భక్తులకు అన్నప్రసాదం అందించడం ద్వారా జూబ్లీహిల్స్ క్లబ్ నిర్వాహకులు సేవాభావాన్ని చాటుకున్నారు. కార్యక్రమం సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

# బీజేపీ రాష్ట్ర నాయకులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి

రైతుకు అన్యాయం జరుగుతుంటే మౌనం ఎందుకు ఎమ్మెల్యే

మిల్లర్లు, అధికారులు, గోదాముల నిర్వాహకుల

అవినీతిలో మీ వాటా ఎంత

ఇదేనా రైతుల పట్ల మీకున్న చిత్తశుద్ధి

రైతుల పక్షాన హైకోర్టు లో రిట్ ఫైల్ దాకలు

త్వరలోనే సంబందిత డిపార్టుమెంట్లు అధికారులకు నోటీసులు

కౌంటర్ దాకలు చేయాలనీ ఆదేశాలు



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18 (లోకల్ గైడ్) :** సుల్తానాబాద్ మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో ప్రెస్ మీట్ జరగగా,పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పై బిజెపి నేత గొట్టిముక్కుల సురేష్ రెడ్డి మండిపడ్డారు. రైతులను నిలువు దోపిడీ చేసిన కొందరు సివిల్ సప్లై అధికారులు, రైస్ మిల్లర్లు, గోదాం నిర్వాహకులతో చీకటి ఒప్పందం చేసుకొని రైతులను నిలువు దోపిడీ చేస్తుంటే ఆ ఇద్దరు ఒక్క మాట కూడా మాట్లాడటం లేదని సురేష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.



కొందరు రైస్ మిల్లర్లు చేసిన అవినీతిలో ఎమ్మెల్యేవిజయరమణారావుకు ఏమైనా వాటా ఉందా అంటూ ప్రశ్నించారు. డిఫాల్ట్ రైస్ మిల్లర్లను వెనకేసుకొని కారులో ఎలా తిరుగుతారని ఎమ్మెల్యేను సురేష్ రెడ్డి ప్రశ్నించారు. వారి ఫైళ్లను పట్టుకొని సచివాలయం చుట్టూ ఎలా తిరుగుతారని అన్నారు. కొందరు రైస్ మిల్లర్ల అవినీతితో మిగతా రైస్ మిల్లర్లు కూడా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇటీవల జరిగిన విజిలెన్స్ దాడులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో ఎమ్మెల్యే విజయ రమణారావు సమాధానం చెప్పాలని కోరారు. ఒక్కో క్వింటాలుకు రైతు 133 రూపాయల నుంచి 145 రూపాయల వరకు నష్టపోతున్నాడని ఆధారాలు బయటపెట్టారు. పెద్దపెల్లినియోజకవర్గంలోనే వేలాదికి పైగా మెట్రిక్ టన్నుల ధాన్యం పండింద అంటే రైతాంగం ఎంత నష్టపోయిందో మనకు అర్థం అవుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చినప్పటినుంచి ఆ ధాన్యాన్ని సిఎంఆర్ కు తరలించే వరకు డబ్బులు అన్ని ఎఫ్.సీ.ఐ ఇస్తోందని అన్నారు. అలాంటిది హమాలీ ఖర్చు పేరుతో రైతుల దగ్గర క్వింటాలుకు 50 రూపాయలు వసూలు చేశారని, ఒక లారీకి అదనపుతూకం కింద 40,000 వరకు కోత విధించారని సురేష్ రెడ్డి ఆరోపించారు. మొత్తంగా ఒక రైతు క్వింటాలకు ధాన్యంపై 133 రూపాయిలు నష్టపోతే పదేళ్లు ఎమ్మెల్యేగా పనిచేసిన మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే విజయ రమణారావు మాత్రం ఒక్క మాట కూడా మాట్లాడటం లేదని అన్నారు. రైస్ మిల్లర్లు గోదాం నిర్వాహకుల కుంభకోణాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేశామని త్వరలోనే కొన్ని రైస్ మిల్లులపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఎఫ్. సీ.ఐ నిబంధనలు పాటించని అధికారులు, రైస్ మిల్లర్లు, గోదాములపై భరతం పడతామని అన్నారు. వానాకాలం సీజన్ నుంచే రైతులతో కలిసి ఆందోళనకు దిగుతామని సురేష్ రెడ్డి అన్నారు. కొంతమంది రైస్ మిల్లర్లు నష్టపోవడానికి అధికారులదే బాధ్యత అని అన్నారు. డిఫాల్ట్ రైస్ మిల్లులకు ధాన్యాన్ని ఎలా కేటాయిస్తారని అధికారులను ప్రశ్నించారు. అందరూ కలిసి రైతులనే ముంచుతున్నారని సురేష్ రెడ్డి మండిపడ్డారు. ఎమ్మెల్యేకు దమ్ము ధైర్యం ఉంటే నిజాయితీపరులే అయితే డిఫాల్ట్ రైస్ మిల్లర్లు గోదాములపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రైతులను నిలువు దోపిడీ చేసిన కొందరు సివిల్ సప్లై అధికారులు, రైస్ మిల్లర్ల భరతం పడతామని, రైస్ మిల్లర్ల కుంభకోణాన్ని వెలికితీసి కేంద్ర దర్యాప్తు సంస్థలు, న్యాయస్థానాల దృష్టికి తీసుకెళ్లామని వారు వెల్లడించారు. త్వరలోనే పెద్దపల్లిలోని రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోబోతున్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన విజిలెన్స్ దాడులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో ఎమ్మెల్యే చెప్పాలని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, మాజీ మండల అధ్యక్షులు వేల్పుల రాజన్న పటేల్, మహిళా మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి బండారి లత, ప్రధానకార్యదర్శులు కోట నాగేశ్వర్, కొల్లూరి సంతోష్ కుమార్,కిసాన్ మోర్చా అధ్యక్షులు మెండే శంకరయ్య, మహిళా మోర్చా అధ్యక్షురాలు మల్క భాగ్యలక్ష్మి, మండల ఉపాధ్యక్షులు పెర్క రమేష్,నూనె మహేష్ పటేల్,వీరగోని కిరణ్ గౌడ్, దాసరి పూర్ణ చేందర్, వారికీళ్ల నాగభూషణం, అబ్బోజురాజానందం,కరెంగుల హరిష్,ఈర్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సన్నాలకు బోనస్కు ఆకర్షితువుతున్న రైతులు

జిల్లాలో 50 ఏవేల పై చిలుకు ఎకరాల్లో సన్నాల సాగ్న

ప్రభుత్వం దూరదృష్టి సన్నాలకు ఫలిస్తున్న వేళ

**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 18(నిర్మల్) :** సన్నాలకు బోనస్.. ఆకర్షితులవుతున్న రైతులు లో క్వింటాల్కు రూ.500 బోనస్ ప్రకటించడంతో సన్నవడ్ల సాగుపై రైతుల్లో ఆసక్తి పెరిగింది. వర్షాకాలం పంటలో సన్నాలను సాగు చేసేందుకు అన్నదాతలు ముందుకు వస్తున్నారు. జిల్లాలో మొత్తం 1.20 లక్షల ఎకరాల్లో వరి సాగవుతుండగా.. ఇప్పటికే 50 వేల ఎకరాలకు పైగా సన్నాల సాగుకు రైతులు సిద్ధమవడం గమనార్హం. ఏడు రకాల సన్నాలకు బోనస్ వర్తింపజేయడంతో సాధారణ వరితో పోలిస్తే సన్నాల సాగువైపు రైతులు మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ప్రోత్సాహకం సన్నాల సాగు విస్తీర్ణాన్ని గణనీయంగా రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పండించే రైతులను ఆకర్షించేందుకు క్వింటాలు రూ.500ల బోనస్, ఏడు రకాల సన్నాలకు క్వింటాలు 500ల బోనస్ ప్రకటించడంతో రైతన్నలు సన్నాలను సాగు చేసేందుకు వర్షాకాలం పంటకు ముందుకు వస్తున్నారు.. జిల్లాలో 50వేల పైచిలుకు ఎకరాల్లో సన్నాల ను సాగు చేసేందుకు ముందుకు రావడం గమనార్హం. జిల్లా వ్యాప్తంగా 1.20లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తుండగా అందులో 50శాతం పైగా సన్నాలవైపు రైతన్నలు సాగు చేసేందుకు దృష్టి సారించారంటే దీనికి ప్రధాన కారణం క్వింటాల్కు 500ల బోనస్ ప్రకటించడంతోనే రైతులు ముందుకు వసు న్నట్లు తెలుస్తోంది. గతంలో నిర్మల్ జిల్లా వ్యాప్తంగా 295 కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు పండించిన వరి ధాన్యాన్ని ఐకేపీ ద్వారా, సహాకార సంఘాల ద్వారా కొనుగోలు చేశారు.

అత్యధికంగా సన్నాల సాగు..



గతంలో ఎన్నడు లేనంతగా ప్రస్తుత వర్షా కాలం సీజన్లో లో నిర్మల్ జిల్లాలో అత్యధిక విస్తీర్ణంగా సన్న రకం వరి సాగవుతుంది. సన్నాలను సాగు చేస్తున్న దృశ్యం నిర్మల్ జిల్లా వ్యాప్తంగా 50 వేల ఎకరాల్లో వరి సాగు చేశారు. ఇందులో జైశ్రీరాం, బీపీటీ, హెచ్ఎంటీ సోనా, తెలంగాణ సోన, డబ్ల్యూజీ ఎల్ 44, కేఎస్ఎం 1638, కేఎన్ఎం 7715, సన్న రకాలకు క్వింటాలు రూ.500 లచొప్పున ప్రభుత్వం బోనస్ ప్రకటించింది.

సుడిదోమ నివారజనే కీలకం...

దొడ్డు గింజ రకాల్లో సుడి దోమ కీటరాకు సగటున 24-32 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. గాలిలో తేమ శాతం అధికంగా



ఉండడంతో సన్నగింజ రకాల్లో అన్ని రకాల రైతులు మెళకువలు పాటించాలి... గతంలో ఎన్నడు లేని విధంగా నిర్మల్ జిల్లాలో ఎల్నీనో ప్రభావం కారణంగా పంటలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. రైతులు కొన్ని మెళకువలు పాటించి పంటలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి. ఇప్పటి వరకు 50వేలకుపైగా సన్నాలు వేస్తుండడంతో ఆన్లైన్లో రైతన్నలు నమోదు చేసుకున్నారు.- పి.సుజాత, జిల్లా ఇంచార్జీ వ్యవసాయాధికారి చీడపీడలు ముఖ్యంగా సుడిదోమ బెడద. చాలా ఎక్కువగా ఉంటుంది. బీడ పీడలను సకాలంలో అరికట్టకుంటే పైరు ఎదుగక దిగు బడి గణనీయంగా తగ్గుతుందని శాస్త్రవేత్తలు-పేర్కొంటున్నారు. తగిన యాజమాన్య పద్దతులతో ఎకరాకు 17 నుండి26 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. ఇప్పటి నుండి అక్టోబర్ చివరి వరకు ఉక్కపోత వాతావరణం ఉష్ణో గ్రతల్లో హెచ్చుతగ్గులు తదితర వాతావరణ పరిస్థితులతో సుడిదోమ, మొగిపురుగు, అగ్గితెగులు వంటి తెగుళ్ల వ్యాప్తి చెందు తా-యి. రైతులు సకాలంలో చీడపీడల నివారిం చడంతో పాటు యూరియాను పరిమితంగా! వేయాలని, పొలంలో కలుపు లేకుండా చూడాలని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు.

# గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

ప్రశాంత వాతావరణంలో ఉత్సవం

జరిగేలా చర్యలు తీసుకోవాలి:

జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 18 :** గణేష్ నిమజ్జనోత్సవాన్ని ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి వివిధ శాఖల అధికారులతో నిమజ్జన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన నిమజ్జన ఘాట్లు, భక్తుల రాకపోకలు, ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య సేవలు, భద్రత తదితర అంశాలపై శాఖల వారీగా సమీక్షించారు. భోరాజ్ పెన్‌గంగా నది, గ్రామీణ ప్రాంతంలోని చందా వాగు వద్ద నిమజ్జన ఘాట్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గణేష్ నిమజ్జనోత్సవం సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రధాన ఘాట్ల వద్ద భారీ క్రేన్లు, విద్యుత్ దీపాలు, జనరేటర్లు ఏర్పాటు చేయాలని, అవసరమైన ప్రాంతాల్లో అదనపు లైటింగ్ కల్పించాలని సూచించారు. నీటి ప్రవాహం అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు అనుభవజ్ఞులైన ఈతగాళ్లు, లైఫ్‌జాకెట్లు, బోట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. విగ్రహాలను తరలించే వాహనాలకు ఇబ్బందులు కలగకుండా రాకపోకల మార్గాలను ముందుగానే గుర్తించి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, చెత్త తొలగింపు, తాగునీరు, వైద్య సిబ్బంది, అత్యవసర సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. నిమజ్జనోత్సవం పూర్తయ్యే వరకు అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవసరమైన సిబ్బంది, పరికరాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు అధికారులకు సహకరించి నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, గణేష్ నిమజ్జనాన్ని పురస్కరించుకుని పెన్‌గంగా నది తీరం, చందా వాగు ప్రాంతాలతో పాటు ప్రధాన రహదారుల్లో విస్తృత పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించడంతో పాటు గస్తీ బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెన్‌గంగా ప్రాంతం సరిహద్దు ప్రాంతం కావడంతో అంతర్రాష్ట్ర రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు వివరించారు. నిమజ్జనోత్సవం సందర్భంగా ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు, ఇతర శాఖల అధికారులకు సహకరించాలని ఎస్పీ కోరారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, అనూష, డీఎస్పీ జీవన్, ఆర్టీవో జగదీశ్వర్‌రావు, రెవెన్యూ, పోలీసు, నీటిపారుదల, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లో ఘనంగా పోషణ అభియాన్...



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్:** బుద్ధారం గ్రామం స్కూల్ ఆవరణలోని ఉన్న అంగన్వాడి సెంటర్లలో పోషణ అభియాన్ కార్యక్రమం ఘనంగా నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్, అంగన్వాడి సూపర్వైజర్, గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, , అంగన్వాడి టీచర్లు , గ్రామ మహిళలు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## జీవో నం.3పై అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 18 (ఖానాపూర్) :** ఖానాపూర్ : జీవో నం.3 (+ూ 3) రద్దుతో గిరిజను హక్కులు, ఉద్యోగ, విద్యా అవకాశాలపై ప్రభావం పడుతోందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం అసెంబ్లీలో ఈ అంశాన్ని ప్రస్తావించి మాట్లాడారు. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గిరిజనులకు కల్పించిన ప్రత్యేక అవకాశాలను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. జీవో నం.3తో పాటు పలు నిబంధనలు, సుమారు 29 రకాల జీవోలు రద్దు కావడంతో గిరిజన ప్రాంతాల ప్రజలకు నష్టం జరుగుతోందని ఎమ్మెల్యే సభదృష్టికి తీసుకువచ్చారు.

పోలీస్ ఉద్యోగాల్లో 75 శాతం అవకాశం

షెడ్యూల్డ్ ప్రాంతాల స్థానిక గిరిజన యువతకు పోలీస్ నియామకాల్లో 75 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్లో గిరిజన యువతకు 75 శాతం పోలీస్ ఉద్యోగాల అవకాశం కల్పిస్తున్న విషయాన్ని వెడ్మ బొజ్జు పటేల్ ప్రస్తావిస్తూ, తెలంగాణలోనూ అదే విధంగా ప్రత్యేక అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రిని కోరారు. అలాగే గిరిజన ప్రాంతాల్లో నెలకొన్న ఫారెస్ట్, రెవెన్యూ సమస్యలు, విద్యుత్ స్తంభాల మార్పిడి, పారిశుద్ధ్యం, రెవెన్యూ సర్టిఫికెట్ల జారీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రభుత్వాన్ని కోరారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



# గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

పెన్‌గంగా, చందా వాగు నిమజ్జన ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 18 :** గణేష్ నిమజ్జనోత్సవాన్ని ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. శుక్రవారం భోరాజ్ మండల పరిధిలోని పెన్‌గంగా నది తీరంతో పాటు ఆదిలాబాద్ గ్రామీణ మండలంలోని చందా వాగు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీ కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భద్రత, పారిశుద్ధ్యం, విద్యుత్, తాగునీరు, రహదారులు, ట్రాఫిక్ నియంత్రణ తదితర ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేలా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో అవసరమైన బారికేడింగ్ ఏర్పాటు చేసి, ప్రమాదాలు జరగకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. వెలుతురు, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్య సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. నిమజ్జనానికి వచ్చే వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని, వాహనాల పార్కింగ్‌కు అనువైన ప్రదేశాలను గుర్తించాలని పోలీసు, ఆర్టీఓ అధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించేలా వైద్య, అగ్నిమాపక, రెవెన్యూ తదితర శాఖల సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెన్‌గంగా నది వద్ద విగ్రహాల తరలింపు, నిమజ్జన ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. చందా వాగు వద్ద నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలించి భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, గణేష్ నిమజ్జనోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం సూచించిన భద్రతా, పర్యావరణ నిబంధనలను పాటిస్తూ ఉత్సవాలను ప్రశాంతంగా, సంతోషకర వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. ఈ పరిశీలనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, డీఎస్పీ జీవన్, ఆర్టీఓ జగదీశ్వర్ రావు, రెవెన్యూ, పోలీసు, నీటిపారుదల, పంచాయతీరాజ్, విద్యుత్ తదితర శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

**అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి .**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ .**



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలో త్వరలో నిర్వహించనున్న పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ), పోలీస్ కానిస్టేబుల్ నియామక ప్రక్రియలో పోటీ పడుతున్న నిరుద్యోగ యువతకు నాణ్యమైన శిక్షణ అందించేందుకు నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ తెలిపారు..జిల్లా వ్యాప్తంగా అర్హత కలిగిన 500 మంది నిరుద్యోగ యువతి, యువకులను ఎంపిక చేసి, నల్లగొండ పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో వారికి ఉచితంగా శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అభ్యర్థులకు పోలీస్ నియామక పరీక్షల్లో విజయం సాధించేందుకు అవసరమైన శారీరక దారుఢ్య శిక్షణ (ఫిజికల్ ట్రైనింగ్), రాత పరీక్షకు సంబంధించిన సిలబస్‌పై బోధన, మాక్ టెస్టులు, పరీక్షా విధానంపై అవగాహన, నిపుణుల మార్గదర్శకత్వం తదితర అంశాలపై ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు ఎస్పీ తెలిపారు. అలాగే ఎంపికైన అభ్యర్థులకు వసతి, భోజన సౌకర్యాలను కూడా ఉచితంగా కల్పించనున్నట్లు పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన శిక్షకులు, నిపుణుల ఆధ్వర్యంలో అభ్యర్థులకు క్రమశిక్షణతో కూడిన శిక్షణ అందిస్తూ, రాత పరీక్షతో పాటు ఫిజికల్ ఈవెంట్లలో కూడా మెరుగైన ప్రతిభ కనబరిచేలా అభ్యర్థులను తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. స్క్రీనింగ్ టెస్ట్‌కు హాజరు కావాలనుకునే అభ్యర్థులు కింది గూగుల్ ఫామ్ లింక్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవచ్చు:హ్ట్రజూం://టశీతీఎం.స్త్రశ్రీవ/ఝ్గఖ3క్ష్1వఎజఖఎఇ6 అలాగే ఎస్ఐ/కానిస్టేబుల్ నియామక ప్రక్రియకు దరఖాస్తు చేసుకున్న ఖ్తీ-× ాజూజూశ్రీఱఞఱశీఅ ఖీశీతీఎ ప్రతిని వెంట తీసుకురావాలని సూచించారు. అభ్యర్థులు తేది 20-09-2026 ఆదివారం ఉదయం 9.00 గంటలకు ముందుగానే క్రింది కేంద్రాల్లో సంబంధిత సబ్ డివిజన్ అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకుని,స్క్రీనింగ్ టెస్ట్‌కు హాజరు కావాలనీ జిల్లా ఎస్పీ సూచించారు. నల్లగొండ సబ్ డివిజన్ అభ్యర్థులు: ఎన్.జి. కళాశాల, నల్లగొండ మిర్యాలగూడ సబ్ డివిజన్ అభ్యర్థులు: మీనా ఇంజినీరింగ్ కళాశాల, మిర్యాలగూడ దేవరకొండ సబ్ డివిజన్ అభ్యర్థులు:కృష్ణవేణి టాలెంట్ స్కూల్ మీనాక్షి సెంటర్స్, డిండి క్రాస్ రోడ్ నిరుద్యోగ యువతకు పోలీస్ శాఖ అందిస్తున్న ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకుని, క్రమశిక్షణతో శిక్షణ పొంది పోలీస్ ఉద్యోగం సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఆకాంక్షించారు. .ఏదైనా సందేహాలు ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్లో వివరాలు అడిగి తెలుసుకోగలరని తెలిపారు.

# "కోట్ల మణిపూసలు"

(1)
వాస్తవాన్ని దాచవద్దు
పరుల సొమ్ము తాకవద్దు
స్వంత లాభ మొకింతైన
త్యాగ బుద్ది వీడ వద్దు!
లిలిలి

(2)
"కించిత్తే తెలుసు కొని
అంతా నాకొచ్చు నని
మహా జ్ఞాని నేనంచు
విర్ర వీగు టెందు కని"!
లిలిలి

(3)
"ఆశలు కల్పించేది
రోగిని బ్రతి కించేది
కడదాక విశ్వాసమే
వైద్యులు నడిపించేది"!
లిలిలి

(4)
"వృత్తి యేది చేసిన
కావాలి ఉపాసన
లేకుంటే నీ మనసుకు
మిగులుతుంది రోదన"!
లిలిలి

(5)
"రామాయణ, భారతాలు
దారి చూపెడి నయనాలు
భాగవతమె మనసు నందు
చూపు ప్రశాంత వీచికలు"!
లిలిలి

(6)
"కళ్ళు వెళ్ళిన చోటికి
మనసు వెళ్ళే చోటికి
మనిషి వెళ్ళ కూడదు
తెలుసుకో ముమ్మాటికి"!

(7)
"ఓపికతో ఉన్న వారు
ఓటమసలె ఎరుగరు
అది సాధ్యం కాని వారు
గెలవ లేక పోతారు "!

(8)
"ఎవరికి వారే రక్ష
తప్పిన వారికె శిక్ష
జాగ్రత్తగా నడుచు కొనిన
కాపాడు 'రామ రక్ష" "!

దయానందం కోట్ల ??
రిటైర్డ్ టీచర్
షాద్ నగర్, రంగారెడ్డి జిల్లా
99484 33922.



# యువతలో హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన కల్పించాలి...

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

హెచ్ఐవి రహిత జిల్లాగా ఖమ్మం ను తీర్చిదిద్దాలి

ఎస్ఆర్‌డబిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఎయిడ్స్ అవగాహన

బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్







**ఖమ్మం, సెప్టెంబర్- 18: లోకల్ గైడ్ :** ఖమ్మం జిల్లాను హెచ్ఐవి, ఎయిడ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మంలోని ఎస్ఆర్‌డబిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఎయిడ్స్ అవగాహన బైక్ ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఎస్ఆర్‌డబిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ పాత బస్టాండ్ వరకు కొనసాగింది. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, లింక్ వర్కర్లు తదితరులు హెచ్ఐవి, ఎయిడ్స్ నివారణ, నియంత్రణ, ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన సందేశాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, హెచ్ఐవి వ్యాప్తిని అరికట్టేందుకు ముందస్తు అవగాహన, జాగ్రత్తలు, బాధ్యతాయుతమైన ఆరోగ్య అలవాట్లు ఎంతో కీలకమని అన్నారు. ముఖ్యంగా యువతలో ఎయిడ్స్ పై శాస్త్రీయమైన అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎయిడ్స్ తో జీవిస్తున్న వ్యక్తుల పట్ల వివక్ష చూపకుండా, వారికి సామాజిక మద్దతు అందించేలా ప్రజల్లో చైతన్యం కల్పించాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా హెచ్ఐవి నివారణ, నియంత్రణ కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేయాలని, ముఖ్యంగా యువత, విద్యార్థులు, అధిక ప్రమాదానికి లోనయ్యే వర్గాల్లో అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఎచ్ఐవి ఎలా వ్యాప్తి చెందుతుంది, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వ్యాధి నిర్ధారణ, చికిత్స, అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆరోగ్య సేవలపై ప్రజలకు సరైన సమాచారాన్ని చేరవేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జానపద కళాబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన కళాజాతా సాంస్కృతిక ప్రదర్శనలు, సంప్రదాయ కథన విధానం 'పల్లె సుద్దులు' ద్వారా ఎయిడ్స్ వ్యాప్తి, నివారణ, చికిత్స మరియు వివక్ష నిర్మూలనపై యువత, ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డియంహెచ్ఓ డా. రామారావు, డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వేణు మాధవ్, అదనపు జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి (ఎయిడ్స్ ఒ లెప్రసి) డాక్టర్ ఎల్. ప్రవీణ, ఎస్ఆర్‌డబిజిఎన్ఆర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ జాకీరుల్లా, ఆర్ఆర్సీ కోఆర్డినేటర్ డాక్టర్ బి. చెంచు రత్నయ్య, ఐక్యూఎసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. సునంద, జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ విభాగం అధికారులు, సిబ్బంది, కె.సి. పుల్లయ్య స్వచ్ఛంద సేవా సిబ్బంది, జనవాణి స్వచ్ఛంద సేవా సిబ్బంది, లింక్ వర్కర్స్ స్వచ్ఛంద సేవా సిబ్బంది, ఎ. శంకర్, అప్పా ప్రెసిడెంట్, డిగ్రీ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట ఠాణాలో సామాన్యుడికి అందని ద్రాక్షలా న్యాయం!

అధికార పార్టీ నేతలకు చుట్టంగా మారిన చట్టం

ఎస్పీ, డీఎస్పీల దాకా వెళ్తేనే కదిలే దస్త్రాలు!

ప్రాణహాని ఉందని మొరపెట్టుకున్నా పట్టించుకోని వైనం!

వాట్సాప్ గ్రూప్‌లో బెదిరింపుల పర్వం.. బాధితుడి ఆవేదన





**లోకల్ గైడ్ : ?అశ్వారావుపేట :** అశ్వారావుపేట పోలీస్ స్టేషన్‌లో సామాన్యుడికి న్యాయం దక్కడం గగనమైపోతోంది. బాధిత ప్రజలకు రక్షణగా నిలవాల్సిన పోలీసులు కేవలం అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లోనే పనిచేస్తున్నారనే తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అన్యాయం జరిగిందని ఠాణా మెట్లెక్కితే కనీసం పట్టించుకోని దుస్థితి నెలకొందని, బాధితులు ఎస్పీ, డీఎస్పీ స్థాయి అధికారులను ఆశ్రయిస్తే తప్ప స్థానిక పోలీసులు కేసులు టేకప్ చేయని పరిస్థితి దాపురించిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాట్సాప్‌లో చంపుతామని బెదిరింపులు ఈనెల 9న మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామంలో స్థానిక వాట్సాప్ గ్రూప్ వేదికగా చోటుచేసుకున్న ఘటనే ఇందుకు నిదర్శనం. రాజకీయ వివాదాల నేపథ్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు తనను తీవ్ర దుర్భాషలాడుతూ, బహిరంగంగానే చంపేస్తామని బెదిరించారని గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త దేరంగుల రాంబాబు ఆరోపించారు. మాకు అధికార పార్టీ ముఖ్య నేతల అండ ఉంది, మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు, మీకేం దిక్కుందో చూసుకోండి అంటూ ప్రత్యర్థులు హెచ్చరికలు జారీ చేశారని బాధితుడు తెలిపారు.



ఎస్పీ జోక్యంతోనే ఎఫ్ఐఆర్ నమోదు

ప్రాణభయంతో ఈనెల 10న అశ్వారావుపేట పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినా, అధికార పార్టీ ఒత్తిళ్లతో స్థానిక పోలీసులు ఆ ఫిర్యాదును కనీసం పరిశీలించలేదు. దీంతో దిక్కుతోచని బాధితుడు ఈనెల 12న జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్, డీఎస్పీ సతీష్ కుమార్‌లను కలిసి తన గోడును వెళ్లబోసుకున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో ఎట్టకేలకు ఈనెల 13న స్థానిక పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి చేతులు దులుపుకున్నారని బాధితులు వాపోయాడు.

పోలీసుల నిర్లక్ష్యం పెచ్చరిల్లుతున్న ఆగడాలు

ఉన్నతాధికారుల ఒత్తిడితో ఎఫ్ఐఆర్ నమోదు చేసినప్పటికీ, నిందితులపై పోలీసులు ఇప్పటివరకు ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోలేదని, కనీసం వారిని స్టేషన్‌కు పిలిపించి హెచ్చరించిన దాఖలాలు కూడా లేవని, పోలీసుల నిమ్మకు నీరెత్తిన వైఖరితో నిందితులు గ్రామంలో మరింత విర్రవీగుతూ, మళ్లీ సవాళ్లు విసురుతున్నారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం చేయాల్సిన రక్షకభటులే అధికార పార్టీ ఒత్తిళ్లకు తలొగ్గితే సామాన్యులు ఎవరిని ఆశ్రయించాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని రక్షణ కల్పించాలని బాధితుడు కోరుతున్నాడు.

ఎస్ హెచ్ ఓ యాయాతి రాజు వివరణ

ఈ విషయమై అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ఓ యయాతిరాజు ను వివరణ కోరగా బాధితులు ఫిర్యాదు ఇచ్చిన వెంటనే విచారణ జరిపిస్తామని, విచారణ తరువాతనే ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామని దేరంగుల రాంబాబు విషయంలో కూడా విచారణ జరిపించి ఎఫ్ఐఆర్ నమోదు చేశామని, ఫిర్యాదు అందిన తరువాత వారం రోజులు విచారణకు సమయం ఉంటుందని తెలిపారు. దేరంగుల రాంబాబు ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ నమోదయిందని, మరలా ఎవరైనా బెదిరింపులకు గురిచేసినా, ఇబ్బందులకు గురి చేసినా వెంటనే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇస్తే మరొక కేసు కూడా నమోదు చేస్తామని ఎస్ఐ యాయాతి రాజు వివరణ ఇచ్చారు.

# సులభంగా.. వేగంగా.. విద్యుత్ బిల్లుల చెల్లింపు సమయం, కాలం ఆదా...

**ఫోన్ కు నెల వారి బిల్లుల సమాచారం .**

**లైన్ లో నిలబడి చెల్లించే విధానానికి స్వస్తి .**

**డిజిటల్ విధానానికి ప్రోత్సాహం. అనవసర అపరాధ రుసుములు ఉండవు .**

**ఏటా దాదాపు 10 శాతం మేర పెరుగుతున్న ఆన్‌లైన్ చెల్లింపులు**

**ఖమ్మం, సెప్టెంబర్ 18: లోకల్ గైడ్ :** విద్యుత్ వినియోగదారులు బిల్లులను సులభంగా, వేగంగా, ఎలాంటి వ్యయప్రయాసలు లేకుండా చెల్లించేందుకు తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ లిమిటెడ్ (టీజీఎన్‌పీడీసీఎల్) డిజిటల్ చెల్లింపు విధానాలను విస్తృతంగా అందుబాటులోకి తీసుకువచ్చిందని .. శ్రీ ఇనుగుర్తి శ్రీనివాసాచారి,. ఖమ్మం సర్కిల్ .,సూపరింటెండింగ్ ఇంజనీర్ తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో వినియోగదారులు ఇంటి వద్ద నుంచే తమ విద్యుత్ బిల్లులను చెల్లించే సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారని చెప్పారు. వినియోగదారులు గతంలో విద్యుత్ బిల్లుల చెల్లింపు కోసం బిల్ కలెక్షన్ కేంద్రాలకు వెళ్లి, క్యూలో నిలబడి బిల్లులు చెల్లించాల్సి వచ్చేదని, ప్రస్తుతం డిజిటల్ చెల్లింపు విధానంతో ఆ ఇబ్బందులకు పూర్తిగా స్వస్తి పలికారని చెప్పారు. వివిధ యాప్‌ల ద్వారా చెల్లింపులు ప్రస్తుత సాంకేతిక యుగంలో డిజిటల్ చెల్లింపులు ప్రజల దైనందిన జీవితంలో భాగంగా మారాయని అన్నారు. విద్యుత్ బిల్లుల చెల్లింపుల కోసం గూగుల్ పే, ఫోన్‌పే, పేటీఎం, భీమ్ తదితర డిజిటల్ చెల్లింపు యాప్‌లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఈ యాప్ ల ద్వారా వినియోగదారులు తమ మొబైల్ ఫోన్ నుంచే రెండు నిమిషాల్లో విద్యుత్ బిల్లును చెల్లించవచ్చున్నారు

టీజీఎన్‌పీడీసీఎల్ యాప్ ద్వారా మరింత సులభంగా

వినియోగదారులు తమ ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్‌లోని గూగుల్ ప్లే స్టోర్ లో టీజీఎన్పీడీసియల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని విద్యుత్ బిల్లుకు సంబంధించిన ఖుజ నంబర్‌ను నమోదు చేసుకోని, ప్రతి నెలా విద్యుత్ బిల్లును సులభంగా చెల్లించడంతో పాటు బిల్లు వివరాలను తెలుసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. డిజిటల్ విధానంలో బిల్లులు చెల్లించడం వల్ల ప్రతి నెలా చెల్లించాల్సిన మొత్తం, బిల్లు వివరాలపై ముందస్తు సమాచారం పొందే అవకాశం ఉంటుంది. అలాగే చెల్లింపుల వివరాలు డిజిటల్‌గా నమోదవడం వల్ల అకౌంటింగ్ ప్రక్రియలో పారదర్శకత, భద్రత పెరుగుతాయని పేర్కొన్నారు.

ఏటేటా పెరుగుతున్న డిజిటల్ చెల్లింపులు

టీజీఎన్‌పీడీసీఎల్ పరిధిలో డిజిటల్ విధానంలో విద్యుత్ బిల్లులు చెల్లించే వినియోగదారుల సంఖ్య ఏటా గణనీయంగా పెరుగుతోందని చెప్పారు. గణాంకాల ప్రకారం. ఖమ్మం.సర్కిల్‌లో 2024--25 ఆర్థిక సంవత్సరంలో 1418030 మంది వినియోగదారులు ఆన్‌లైన్ ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించారు. 2025--26 ఆర్థిక సంవత్సరంలో ఈ సంఖ్య 1703813 మందికి పెరిగింది. విద్యుత్ బిల్లుల చెల్లింపు కేంద్రాలకు వెళ్లి క్యూలో నిలబడాల్సిన అవసరం లేకపోవడంతో సమయం, ప్రయాణ వ్యయం, శ్రమ ఆదా అవుతున్నాయని, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, ఉద్యోగులు, దూర ప్రాంతాల్లో నివసించే వినియోగదారులకు డిజిటల్ చెల్లింపు విధానం ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. విద్యుత్ బిల్లుల చెల్లింపులో అందుబాటులో ఉన్న డిజిటల్ సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని సురక్షితంగా, సులభంగా, సకాలంలో బిల్లులు చెల్లించాలని వినియోగదారులను శ్రీ ఇనుగుర్తి శ్రీనివాసాచారి, ఎస్ఈ కోరారు

# నల్లగొండను కరువు జిల్లాగా ప్రకటించాలి.

**కరువు పరిస్థితులపై సమగ్ర సర్వే నిర్వహించి రైతులకు తక్షణ సహాయ చర్యలు చేపట్టాలి.**

**ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌లో డీఆర్ఓకు వినతిపత్రం.**



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్:** నల్లగొండ జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి, రైతులను ఆదుకునేందుకు తక్షణమే ప్రత్యేక చర్యలు చేపట్టాలని అఖిల భారత రైతు--కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌లోని డిస్ట్రిక్ట్ రెవెన్యూ ఆఫీసర్ (డీఆర్ఓ)కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి, జిల్లా ఉపాధ్యక్షులు గజ్జి రవి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో వ్యవసాయ రంగం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటోందన్నారు. వర్షాభావం, సాగునీటి కొరత, పంటల సాగుకు పెరుగుతున్న పెట్టుబడి వ్యయం వంటి సమస్యలు రైతులపై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపుతున్నాయని తెలిపారు. రైతులు అప్పులు చేసి పంటలు సాగు చేస్తున్నప్పటికీ ప్రకృతి పరిస్థితులు అనుకూలించకపోవడంతో పెట్టుబడులు తిరిగి వచ్చే పరిస్థితి లేకుండా పోతోందని వారు పేర్కొన్నారు. పంటలు దెబ్బతిన్న ప్రాంతాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించి వాస్తవ పరిస్థితులను గుర్తించాలని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లాలోని ప్రతి మండలంలో పంటల పరిస్థితి, వర్షపాతం, సాగునీటి లభ్యత, భూగర్భజలాల స్థాయి, పంట నష్టం తదితర అంశాలపై ప్రత్యేక బృందాలతో సమగ్ర సర్వే నిర్వహించాలని కోరారు. సర్వే నివేదిక ఆధారంగా జిల్లాను కరువు ప్రభావిత జిల్లాగా ప్రకటించి, కరువు సహాయక చర్యలను వెంటనే ప్రారంభించాలని అన్నారు. రైతులకు పంట నష్టపరిహారం అందించడంతో పాటు పంట రుణాలపై తగిన ఉపశమన చర్యలు చేపట్టాలని, బ్యాంకులు మరియు ఇతర ఆర్థిక సంస్థల నుంచి రైతులపై ఒత్తిడి లేకుండా చూడాలని కోరారు. పంటలు సాగు చేయలేని పరిస్థితుల్లో ఉన్న రైతులకు ప్రత్యామ్నాయంగా ఉపాధి అవకాశాలు కల్పించాలని, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులను విస్తృతంగా చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పశువులకు అవసరమైన పశుగ్రాసం, తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని, గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరారు. ఎండిపోయిన చెరువులు, కుంటలు, చెక్‌డ్యామ్‌లు తదితర నీటి వనరులను పునరుద్ధరించేందుకు అత్యవసర చర్యలు చేపట్టాలని సూచించారు. రైతుల వాస్తవ సమస్యలను కేవలం అధికారిక నివేదికలకే పరిమితం చేయకుండా గ్రామస్థాయిలో ప్రజలతో, రైతు సంఘాలతో చర్చించి పరిస్థితిని అంచనా వేయాలని ఏఐకేఎంఎస్ నాయకులు కోరారు. కరువు పరిస్థితులపై ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు అవసరమైన ఆర్థిక, వ్యవసాయ, ఉపాధి మరియు తాగునీటి సహాయాన్ని అందించాలని డిమాండ్ చేశారు. నల్లగొండ రైతాంగం ఎదుర్కొంటున్న కరువు సమస్యపై ప్రభుత్వం తక్షణమే స్పందించి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతులు, వ్యవసాయ కూలీల ప్రయోజనాలను కాపాడేందుకు ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా కోశాధికారి పుట్ట సత్తయ్య, జిల్లా నాయకులు కల్లూరి అయోధ్య, బొమ్మిడి నగేష్, బొంగరాల నర్సింహా, బి వీ చారి, రావుల వీరేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APRIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక




# విఘ్నేశ్వరునికి ఘనంగా పూజా

**10వ వార్డు మాజీ కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ- ప్రసాద్...వెల్లడి**



**వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 18 (లోకల్ గైడ్ న్యూస్) :** వరంగల్ జిల్లా నర్సంపేట 10వ వార్డులోని పోచమ్మ ఆలయంలో పోచమ్మ తల్లి యువ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుని మండపం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి 10వ వార్డు మాజీ కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ హాజరై విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని,విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నాగిశెట్టి ప్రవీణ్, ప్రణీత, వలస సత్యనారాయణ, శారద, తాళ్లపల్లి కళ్యాణి, హన్మకొండ మరియా, అరపేల్లి వైడూర్యం, అంజలి బొల్ల సుమ పున్నం శిరీష, సుజాత, కొలువుల లలిత, వసంత, మౌనిక, మామిడాల సరోజన , విజయ, పాముసూరి సరూప, గద్దె కోటేశ్వరమ్మ, రాయిడి శిరీష, జ్యోతి, శ్రీరామోజు రమ్య కందికొండ సునిత రావుల లక్ష్మి అల్లీ నీరజ అవుల లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.పోచమ్మ తల్లి యువ యూత్ సభ్యులతో పాటు వార్డులోని మహిళలు, యువత, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఎంతో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను విజయవంతం చేశారు. కార్యక్రమం సందర్భంగా పోచమ్మ ఆలయ పరిసరాలు భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. విఘ్నేశ్వరుని కృపతో 10వ వార్డులోని ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆరోగ్యం, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# వినాయక నిమజ్జనానికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**సూర సముద్రం చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలించిన పోలీసు ఉన్నతాధికారుల**

**డీసీపీ కె. నారాయణ రెడ్డి, ఏసీపీ ఎస్. జానకి రెడ్డి**

**ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు, భద్రతపై ప్రత్యేక దృష్టి**





**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 18:** వినాయక చవితి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు ఆమనగల్లు లోని సూర సముద్రం చెరువు వద్ద పోలీసు, మున్సిపల్ శాఖల ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. నిమజ్జన ప్రాంతంలో చేపట్టిన ఏర్పాట్లను మహేశ్వరం జోన్ డీసీపీ కె. నారాయణ రెడ్డి, మహేశ్వరం డివిజన్ ఏసీపీ ఎస్. జానకి రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జనానికి వచ్చే భక్తులు, వినాయక విగ్రహాల నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, పోలీసు బందోబస్తు, భద్రతా చర్యలు, వాహనాల రాకపోకలు, ప్రజల సౌకర్యం తదితర అంశాలపై పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. నిమజ్జన కార్యక్రమం ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సజావుగా జరిగేలా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పత్యా నాయక్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించి నిమజ్జనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పోలీసు, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో ఆమనగల్లు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు, ఎస్సై సంతోష్ రెడ్డితో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. శాంతియుతంగా, సురక్షితంగా వినాయక నిమజ్జనం నిర్వహించేందుకు ఆమనగల్లు పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టింది.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిర ఎన్ఎస్ఎస్ఆధ్వర్యం లో హెచ్ఐవి/ఎయిడ్స్ పై విద్యార్థులకు అవగాహన ప్రోగ్రాం



**మధిర, సెప్టెంబర్ 18: లోకల్ గైడ్ :** మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిరలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ లత మేడం ఆధ్వర్యంలో విద్యార్థులకు హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు హెచ్ఐవి వ్యాప్తికి గల కారణాలు, నివారణ చర్యలు, అపోహలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు. హెచ్ఐవి సోకిన వారిపట్ల వివక్ష చూపకుండా, వారికి మానవతా దృక్పథంతో అండగా నిలవాలని సూచించారు. ఆరోగ్యంపై అవగాహన కలిగి, బాధ్యతాయుతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్పిఓబి. తౌరియా, గురవయ్య,.కృష్ణ అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మోదీ జన్మదిన వేడుకల్లో సేవా స్ఫూర్తి వెల్లివిరిసింది!

**విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా రక్తదాన శిబిరం -- ముఖ్యఅతిథిగా ఎంపీ డీకే అరుణ**




**లోకల్ గైడ్ తెలంగాణ/ రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం :** గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ షాద్నగర్ కార్యాలయంలో పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. “మోదీ గారి జన్మదినం అంటే వేడుకలు మాత్రమే కాదు... ప్రాణాలను కాపాడే సేవా కార్యక్రమాలకు నాంది!” అనే సందేశంతో నిర్వహించిన ఈ రక్తదాన శిబిరం సేవాభావానికి ప్రతీకగా నిలిచింది. ఈ కార్యక్రమంలో బిజెపి ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మోడల్ స్కూల్‌లో డా. అక్కెనపల్లి మీనయ్యకు ఘన సన్మానం .



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ :** ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా (ప్రీ ాాు=×) కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఇంటర్నేషనల్ ఎక్స్‌పర్ట్ టాక్కు వక్తగా ప్రముఖ విద్యావేత్త, ఆర్థికశాస్త్ర నిపుణులు డా. అక్కెనపల్లి మీనయ్యను తెలంగాణ మోడల్ స్కూల్, బొత్తలపాలెం, దామరచర్ల మండలం ప్రిన్సిపాల్ శ్రీ నరహరి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డా. అక్కెనపల్లి మీనయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు నేటి తరం యువత చేతుల్లోనే ఉందని, వారి ఆలోచనలు ప్రపంచాన్ని నడిపించే శక్తిని కలిగి ఉన్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల్లోని సృజనాత్మకత దేశ అభివృద్ధికి ఎంతో అవసరమని అన్నారు.సుస్థిరాభివృద్ధి గురించి వివరిస్తూ, భవిష్యత్ తరాలకు సహజ వనరులను కాపాడుతూ, పర్యావరణానికి హాని కలగకుండా ఈ భూగోళాన్ని అందించాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందని తెలిపారు. అలాగే జీవవైవిధ్య పరిరక్షణ ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు.ఆర్థికశాస్త్రానికి సంబంధించిన అంశాలను వివరిస్తూ ద్రవ్యం పుట్టుక, పరిణామ క్రమం, ప్రాధాన్యత గురించి సరళంగా వివరించారు. విద్యార్థులు జీవితంలో గొప్ప లక్ష్యాలను ఎంచుకొని, వాటిని సాధించేందుకు క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర కృషితో ముందుకు సాగాలని సూచించారు.అనంతరం తెలంగాణ మోడల్ స్కూల్ అధ్యాపక బృందం మరియు విద్యార్థులు డా. అక్కెనపల్లి మీనయ్యను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కల్పిత నాయకుడు అంటూ ఆర్ఎస్ఎస్ ముసుగులో సాగుతున్న దుష్ప్రచారాన్ని ఖండించాలి.

**నల్లగొండలో పెద్ద ఎత్తున నిరసన**

**-- దుష్ప్రచారానికి పాల్పడుతున్న పంది ప్రసాద్‌ను వెంటనే కఠినంగా శిక్షించాలి.**

**కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున .**




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : నల్లగొండ, సెప్టెంబర్ 18, 2026:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానిస్తూ, ఆయన కల్పిత నాయకుడు అంటూ ఆర్ఎస్ఎస్ ముసుగులో సాగుతున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున తెలిపారు.అంబేద్కర్‌ను కల్పిత నాయకుడు అంటూ పుస్తకం విడుదల చేస్తానని ప్రచారం చేస్తున్న పంది ప్రసాద్‌పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకొని అరెస్టు చేయాలని, దుష్ప్రచారాన్ని నిలిపివేయాలని, సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.శుక్రవారం నల్లగొండ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్), మాల మహానాడు, మరియు వివిధ సామాజిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి, దుష్ప్రచారానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంబేద్కర్‌ను అవమానిస్తే సహించేది లేదు .ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున అద్దంకి రవీందర్ తెలగమల యాదగిరి యనమల అనిల్ గాదె నరసింహ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కేవలం ఒక వ్యక్తి కాదని, కోట్లాది అణగారిన ప్రజలకు ఆత్మగౌరవం, సమానత్వం, సామాజిక న్యాయం అందించిన మహనీయుడని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ పోషించిన చారిత్రక పాత్రను వక్రీకరించి, ఆయనను కల్పిత నాయకుడిగా చిత్రీకరించడం రాజ్యాంగ విలువలను అవమానించడమేనని పేర్కొన్నారు.కుల వివక్ష, అంటరానితనం, అసమానతలకు వ్యతిరేకంగా అంబేద్కర్ సాగించిన పోరాటం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారువిద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం, మహిళల హక్కులు, దళితులు, ఆదివాసీల హక్కుల కోసం అంబేద్కర్ చేసిన కృషిని ఎవరూ చెరిపివేయలేరని తెలిపారు.అంబేద్కర్‌ను అవమానించేలా పుస్తకాలు విడుదల చేస్తామని, దుష్ప్రచారం చేస్తామని ప్రకటించడం సామాజిక సామరస్యానికి భంగం కలిగించే చర్యలకు దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలపై ప్రభుత్వం, పోలీసులు కఠినంగా స్పందించాలని కోరారు.ఆర్ఎస్ఎస్ మనువాద భావజాలాన్ని తిప్పికొట్టాలి .అంబేద్కర్ ఆలోచనలకు వ్యతిరేకంగా, కుల వివక్షను సమర్థించే మనువాద భావజాలాన్ని ప్రజలు ఐక్యంగా తిప్పికొట్టాలని నాగార్జున పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, సౌభ్రాతృత్వం కల్పించిందని అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.అంబేద్కర్‌ను అవమానించడం అంటే రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, సామాజిక న్యాయాన్ని అవమానించడమేనని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను కాపాడుకునేందుకు ప్రజాసంఘాలు, దళితులు, బహుజనులు, ప్రజాస్వామ్యవాదులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రధాన డిమాండ్లు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను కల్పిత నాయకుడిగా చిత్రీకరిస్తూ దుష్ప్రచారం చేస్తున్న పంది ప్రసాద్‌పై వెంటనే కేసు నమోదు చేసి, చట్టప్రకారం అరెస్టు చేయాలి.అంబేద్కర్‌ను అవమానించే పుస్తకాన్ని విడుదల చేయాలనే ప్రయత్నాన్ని చట్టపరంగా పరిశీలించి, నేరం రుజువైతే కఠినంగా శిక్షించాలి.పంది ప్రసాద్ బహిరంగంగా సమాజానికి క్షమాపణ చెప్పాలి. అంబేద్కర్‌పై చేసిన అవమానకర వ్యాఖ్య లను ఉపసంహరించుకోవాలి.అంబేద్కర్‌పై దుష్ప్రచారం, అవమానకర వ్యాఖ్యలు, సామాజిక విద్వేషాన్ని రెచ్చగొట్టే చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీసులు చర్యలు తీసుకోవాలి .భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చారిత్రక పాత్రను వక్రీకరించే ప్రయత్నాలను అడ్డుకోవాలి.అంబేద్కర్ విగ్రహాలు, చిత్రాలు, రాజ్యాంగ ప్రతుల అవమానానికి పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. పాఠశాలలు, కళాశాలల్లో అంబేద్కర్ జీవితం, రాజ్యాంగ విలువలు, సామాజిక సమానత్వంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.కుల వివక్ష, అంటరానితనం, మనువాద భావజాలానికి వ్యతిరేకంగా ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి.అంబేద్కర్ ఆశయాల పరిరక్షణకు సామాజిక ప్రజాసంఘాలతో ప్రభుత్వం ప్రత్యేక సమావేశం నిర్వహించి, వారి సూచనలు తీసుకోవాలి. రాజ్యాంగ హక్కులు, దళితులు, ఆదివాసీలు, గిరిజన బహుజనుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ప్రభుత్వం స్పష్టమైన చర్యలు ప్రకటించాలి.ఈ నిరసన కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు అద్దంకి రవీందర్, తెలగమల్ల యాదగిరి, రేఖల సైదులు ఏన్నమల్ల అనిల్, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గాదె నరసింహ, బొల్లు రవీంద్రకుమార్, గీత కార్మిక సంఘం నాయకులు కొండా వెంకన్న, పోలీ సత్యనారాయణ చందా యాదగిరి శ్రావణ్ కుమార్ నరేందర్ లక్ష్మణ్ భారత్ కుమార్ శ్రీనివాస్ ప్రసాద్ చరణ్ తేజ్ పవన్ కుమార్ సాయి వరుణ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానించే చర్యలను సహించేది లేదని స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని, ఆర్ఎస్ఎస్ ముసుగులో సాగుతున్న మనువాద భావజాలాన్ని తిప్పికొడతామని హెచ్చరించారు.అంబేద్కర్ ఆశయాల పరిరక్షణ కోసం ప్రజాస్వామ్యవాదులు, సామాజిక ప్రజాసంఘాలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

# సమిష్టి కృషితో ఈ ఖరీఫ్ ధాన్యం సేకరణను విజయవంతం చేయాలి.

**జిల్లా కలెక్టర్ బి . చంద్రశేఖర్ .**



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** సమిష్టి కృషితో ఈ ఖరీఫ్ ధాన్యం సేకరణను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం ఉదయాదిత్య భవన్ లో 2026-27 ఖరీఫ్ ధాన్యం సేకరణ అమలు శాఖల అధికారులకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.గత రబీ, ఖరీఫ్ సీజన్లలో నల్గొండ జిల్లాలో అందరి సమిష్టి కృషితో విజయవంతంగా ధాన్యం సేకరణను పూర్తి చేయడం జరిగిందని, అలాగే 2026- 27 ఖరీఫ్ ధాన్యం సేకరణను కూడా విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. గతంలో తలెత్తిన సమస్యలను అధిగమిస్తూ రైతులను ఇబ్బందులు పెట్టే సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ధాన్యం సేకరణను పూర్తి చేయాలన్నారు. ఖరీఫ్ ధాన్యం సేకరణలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ప్రణాళిక రూపొందించాలన్నారు .ఈ ఖరీఫ్ ధాన్యం సేకరణ గత ధాన్యం సేకరణకు భిన్నంగా ఉంటుందని ,ముఖ్యంగా ఈ ఖరీఫ్ లో ధాన్యం సేకరణ పూర్తిగా ప్రభుత్వ సంస్థల ద్వారా మాత్రమే నిర్వహించడం జరుగుతుందని, ధాన్యం కొనుగోలుతోపాటు, ధాన్యాన్ని నిలువ ఉంచే గోదాముల నిర్వహణ ,హమాలీల నియామకం, ధాన్యం తరలించేందుకు రవాణా సౌకర్యాలు అన్ని ప్రభుత్వ శాఖలే చూసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ విడత కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన దాన్యం రవాణా చేసే లారీలకు జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, అలాగే ఓపియంఎస్ ఆన్లైన్ లో అనుసంధానించడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. అందువల్ల కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే గుర్తించిన గోడౌన్ల కు ధాన్యాన్ని పంపించాలని, హమాలీల ను కూడా ఆయా గోదాములవారీగా ముందే నియమించుకోవాలని, లారీ ట్రాన్స్పోర్టర్లు వారు ఏర్పాటు చేసే లారీల జాబితాను ముందే సమర్పించాలని, ఎట్టి పరిస్థితులలో లారీలు మార్చేందుకు అవకాశం లేదని, ఎక్కడైనా ట్రాన్స్ పోర్టర్లు ,డ్రైవర్లు లారీల సమస్యలను సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అవసరమైతే లారీ ట్రాన్స్పోర్ట్ లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ఎల్ నినో ప్రభావం వల్ల ఈ సీజన్లో ధాన్యంలో నాణ్యత తేడా ఉంటుందని, అలాగే తేమశాతం రబీలో ఉన్నట్లుగానే వచ్చేందుకు అవకాశం ఉందని, అందువల్ల 17 శాతానికి తేమ మించకుండా ఉన్నట్లయితే వెంటనే కొనుగోలు చేసి గోదాములకు పంపించాలని, ఆ విధంగా క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ఈ సంవత్సరం సన్నధాన్యంతోపాటు, రెండు లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యం కూడా కొనుగోలుకు వచ్చే అవకాశం ఉందని, కోర్సు వెరైటీ ధాన్యం కొనుగోలును అధికారులు ఛాలెంజ్ గా తీసుకొని పనిచేయాలని, ఇందుకు తగ్గట్టుగా ప్రణాళిక, నిర్వహణ కేంద్రాలు ,హమాలి, ఓపిఎంఎస్ అన్ని ముందే చూసుకోవాలన్నారు.కొనుగోలు కేంద్రాలను ఎలా నిర్వహించాలన్న విషయం కూడా క్షేత్రస్థాయిలో కేంద్రం నిర్వాహకులతో సమావేశమై ఆలోచించాలని చెప్పారు.మార్కెటింగ్ గోదాములతోపాటు పిఏసిఎస్ గోదాములను కూడా తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. ధాన్యం సేకరణ విజయవంతంగా నిర్వహించడంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఒకరికొరకు సమన్వయంతో సహకరించుకుని ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎదురయ్యే సమస్యలను ముందే గుర్తించి వాటిని పరిష్కరించే అంశంపై ఆలోచించాలన్నారు..రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ మాట్లాడుతూ గత సీజన్లో తాలు, ట్రాన్స్పోర్ట్ ,హమాలి తదితర సమస్యలు ఎదురయ్యాయని ,ఈ సీజన్లో అలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూసుకోవాలని, గత సీజన్లో ఏడు లక్షల 76000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, ఈ విడత గన్ని బ్యాగుల సంఖ్యను ముందే సరి చూసుకోవడం చాలా ముఖ్యమని, అలాగే లారీలకు కూడా జిపిఎస్ ఏర్పాటు చేస్తున్నందున ముందే లారీల జాబితాలను తయారు చేసుకోవాలని అన్నారు .ఈ నెల 30లోగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలను కల్పించి అక్టోబర్ 1న జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఈమేరకు మార్కెటింగ్ శాఖ ద్వారా ఆయా కొనుగోలు కేంద్రాలకు అవసరమైన సామాగ్రిని పంపించడమే కాకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ధాన్యం కొనుగోలు పై అవగాహన కల్పించాలని చెప్పారు. గత ఖరీఫ్ సీజన్లో జిల్లాలో 5 లక్షల 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ,ఈ సంవత్సరం 4 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు రావచ్చని అంచనా వేయడం జరిగిందని ఆయన తెలిపారు. .ఈ సందర్భంగా అభ్యుదయ రైతు రామ్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం సేకరణలో ఎదురయ్యే సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డి సి ఓ మమత, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాంపతి నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, తదితరులు ధాన్యం సేకరణ పై శిక్షణ ఇచ్చారు. జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్, వ్యవసాయ అధికారులు, డిపిఎంలు, ఏపీఎంలు ,పిఏసిఎస్ సీఈవోలు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ లు, రైతు ఉత్పాదక సంస్థల ప్రతినిధులు, ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

# విశ్వకర్మల సమస్యల పరిష్కారానికి అండగా ఉంటా



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 18 :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి సమస్యలను పరిష్కరించాలి: మాజీ మంత్రి జోగు రామన్న ఆదిలాబాద్ పట్టణం లోని టీఎన్జీవోస్ భవన్ లో నిర్వహించిన విశ్వకర్మ జయంతి కార్యక్రమంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు జోగు రామన్న పాల్గొన్నారు. తొలుత సంఘ సభ్యులతో కలిసి విశ్వకర్మ దేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు జోగు రామన్న గారి నీ డప్పు చప్పుల మధ్య సాదరంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు...అనంతరం ఏర్పాటు చేసిన సభలో పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ విశ్వకర్మ జయంతి పూజా కార్యక్రమాల్లో పాల్గొనడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. పట్టణంలోని విశ్వకర్మ ఆలయ అభివృద్ధితో పాటు కమిటీ హాల్ నిర్మాణానికి గతంలో రూ.25 లక్షలు కేటాయించి నిర్మాణాన్ని పూర్తి చేసుకున్నామని తెలిపారు. అలాగే తెలంగాణ ఉద్యమకారుడు శ్రీకాంత్ చారి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుని ఆయన స్ఫూర్తిని స్మరించుకుంటున్నామని పేర్కొన్నారు.తెలంగాణలో ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు దక్కుతుందని జోగు రామన్న అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విశ్వకర్మ పథకం ద్వారా లబ్ధిదారులకు అందాల్సిన రూ.20 వేల సహాయం ప్రతి ఒక్కరికీ ఎందుకు ఇవ్వలేకపోతున్నారన్నారు.స్థానిక ఎమ్మెల్యే విశ్వకర్మల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.విశ్వకర్మల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం కొనసాగితే బీసీ సంఘాల నాయకులతో కలిసి మంత్రులను కలిసి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం పోరాడతామని జోగు రామన్న తెలిపారు.బీసీ సంఘ భవనానికి గత ప్రభుత్వం రూ.5 కోట్లు మంజూరు చేసినప్పటికీ నిర్మాణ విషయంలో నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. విశ్వకర్మ సమాజంలోని వివిధ వృత్తులతో పాటు నిర్మాణ రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న వారికి తగిన ప్రోత్సాహం, ఆదరణ లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.విశ్వకర్మ సమాజం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తాను ఎల్లవేళలా అండగా ఉంటానని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వారి సమస్యలను పరిష్కరించే వరకు వారి పక్షాన పోరాడుతానని జోగు రామన్న స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం సభ్యులు సంతోష్, దిలీప్, దత్తు నాగరావు, వెంకటి, రాకుండే సంతోష్, మార్శెట్టి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.ం

# ఆమనగల్లులో రూ.2 కోట్ల సీసీ రోడ్లకు శంకుస్థాపన

**5 వార్డుల్లో రహదారి అభివృద్ధి పనులకు శ్రీకారం**

**నేడు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం**



**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 18: రంగారెడ్డి జిల్లా :** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో రూ.2 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి శనివారం శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 11 గంటలకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీలోని 8వ వార్డు సంకటోనిపల్లి బీసీ కాలనీలో రూ.40 లక్షలు, 9వ వార్డు శ్రీకాంత్ కాలనీలో రూ.40 లక్షలు, 10వ వార్డు విటాయిపల్లి--పెండ తండాలో రూ.50 లక్షలు, 11వ వార్డు పద్మశాలి కాలనీలో రూ.30 లక్షలు, 12వ వార్డులో రూ.40 లక్షల చొప్పున సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ఈ రోడ్ల నిర్మాణం పూర్తయితే ఆయా కాలనీల్లో రహదారి సౌకర్యాలు మెరుగుపడి, ప్రజల రాకపోకలకు మరింత సౌలభ్యం కలగనుంది. పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ రహదారి సౌకర్యాల కల్పనకు చర్యలు చేపడుతున్నట్లు స్థానిక నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆమనగల్లు మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆయా వార్డుల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



# ఆకుతోటపల్లి అక్రమ క్వారీలు, మైనింగ్‌కు వ్యతిరేకంగా మహా ధర్నా

నేడు ఆమనగల్లు ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఆందోళన

పర్యావరణ పరిరక్షణకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపు




**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 18 :** ఆకుతోటపల్లి ప్రాంతంలో అక్రమ క్వారీలు, మైనింగ్ కార్యకలాపాలకు వ్యతిరేకంగా శనివారం ఆమనగల్లు ఎమ్మార్వో కార్యాలయం వద్ద మహా ధర్నా నిర్వహించనున్నట్లు ఆకుతోటపల్లి రక్షణ కమిటీ, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, పర్యావరణ పరిరక్షణ సమితి ప్రతినిధులు తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న ఈ ధర్నాకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ నిరసనను తెలియజేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ప్రకృతి సంపదను కాపాడుకోవడం, పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోవడం, అక్రమ క్వారీలు--మైనింగ్ కార్యకలాపాలను అడ్డుకోవాలనే డిమాండ్లతో ఈ ఆందోళన చేపడుతున్నట్లు పేర్కొన్నారు. "మన ఊరు--మన బాధ్యత.. చేయి చేయి కలుపుదాం--చైతన్యం అవుదాం.. ప్రకృతి రక్షణే మన భవిష్యత్తు" అనే నినాదంతో ప్రజలను ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు.

# నల్లగొండ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చే బాధ్యతను మంత్రి కోమటిరెడ్డి తీసుకోవాలి.

ఎమ్మెల్సీ, సిపిఐ జిల్లా కార్యదర్శి నెలికంటి సత్యం

ఇంటి స్థలాలు వచ్చేవరకు జర్నలిస్టులకు మద్దతు .

బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి.



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్:** నల్లగొండలో 30 ఏళ్లుగా ఇంటి స్థలం పొందక ఇబ్బందులు ఎదుర్కొంటున్న జర్నలిస్టులకు తక్షణమే ఇంటి స్థలమిచ్చే బాధ్యతను జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. నల్లగొండలో జర్నలిస్టులకు ఇంటి స్థలాల కోసం టి యూడబ్ల్యూజే (ఐజేయు ) నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రెండు రోజుల రిలే నిరాహార దీక్షలను శుక్రవారం నాడు కలెక్టరేట్ ఎదుట ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూనే తమ కుటుంబంలో బాధలు ఉన్నప్పటికిని, కుటుంబ సభ్యులకి అనారోగ్యం ఉన్నప్పటికిని బయటికి చెప్పుకోకుండా ఈరోజు ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతుంటారని అన్నారు. అలాంటి జర్నలిస్టులకు నల్లగొండలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంతోపాటు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటి స్థలాలు ఇవ్వడానికి ఏమి ఇబ్బంది ఉందని ప్రశ్నించారు. హైదరాబాద్ వంటి నగరంలో కోట్ల రూపాయల విలువైన భూములతో పాటు, నల్లగొండలో విలువైన స్థలాలు ఇండ్లు క్రమబద్ధీకరణ పేరుతో అడ్డికి పావుశేరు అన్న విధంగా కట్టబెడుతున్న ప్రభుత్వం జర్నలిస్టులకు 200 గజాల నుంచి 300 గజాల ఇంటి స్థలాలు ఇస్తే నష్టం ఏమీ ఉంటుందని అన్నారు. 30 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా మంత్రిగా నల్లగొండ నియోజకవర్గం నుంచి ఉన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండలో జర్నలిస్టులకు నల్లగొండలో ఇంటి స్థలం ఇవ్వడంలో నిర్లక్ష్యం చేయడం బాధాకరమన్నారు. నల్లగొండలో జర్నలిస్టు చేసిన పోరాటానికి భారత కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని, పోరాటం సఫలీకృతం కావాలని ఆకాంక్షించారు. నల్లగొండలో జర్నలిస్టులకుఇంటి స్థలం లేని విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి, తీసుకెళ్తానన్నారు. గతంలో శాసనమండలిలో జర్నలిస్టుల సమస్యలపై ప్రస్తావించాలని, రాబోయే శాసన మండలి సమావేశాల్లో కూడా ఓసారి ప్రత్యేకంగా నల్లగొండ జర్నలిస్టుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల కోసం మంత్రి కార్యాలయం ముట్టడిస్తా : నాగం నల్లగొండలో జర్నలిస్టులకు ఇంటి స్థలం ఇవ్వకుండా సంవత్సరాల తరబడినిర్లక్ష్యం చేస్తున్నందుకు నిరసన గా జర్నలిస్టుల పక్షాన పోరాటం నిర్వహిస్తామని బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగము వర్షిత్ రెడ్డి తెలిపారు. జర్నలిస్టుల తొలిరోజు దీక్షలకు మద్దతు పలికిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులో తరఫున మంత్రికోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. గత ప్రభుత్వంతోపాటు ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టులకు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం సమంజసం కాదన్నారు. ఈ దీక్షలకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగిశ్రవణ్ కుమార్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి.సలీం, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్. నల్లగొండ పార్లమెంటు టిడిపి కన్వీనర్ కసిరెడ్డి శేఖర్ రెడ్డి, నాయకులు తేలు అన్న రవి, బిజెపి నాయకులు పాలకూరి రవి సంఘీభావం తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి నాయకులు జక్కల పరమేష్ ఎస్ కే సలీం దోటి శ్రీనివాస్ జిల్లా యాదయ్య అశ్వక్ మదనాచారి కత్తుల యాదగిరి,వంగల శ్రీనివాస్ రెడ్డి చింత యాదగిరి,సయ్యద్, తెలగమల్ల దశరథ, తదితరులు దీక్షలో పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు నల్లగొండ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలోని సైన్సు ల్యాబ్ కు అవసరమైన మరమ్మతులు చేపడతాం .

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ :** రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు నల్గొండ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలోని సైన్స్ ల్యాబ్ కు అవసరమైన మరమ్మతులు చేపడతామని జిల్లా కలెక్టర్ బి.. చంద్రశేఖర్ తెలిపారు. తమ కళాశాలలోని సైన్స్ ల్యాబ్ పాతబడిపోయిందని, పెచ్చులు ఊడిపోతున్నాయని, అందువలన కొత్త ల్యాబ్ మంజూరు చేయాలని కళాశాల విద్యార్థినిలు గురువారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దృష్టికి తీసుకు వచ్చారు. ఈ విషయమై మంత్రి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి తో కలిసి శుక్రవారం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను సందర్శించారు. కళాశాలలోని సైన్స్ ల్యాబ్ ను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థినిల కోరిక మేరకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి ఆదేశాల ప్రకారం సైన్సు ల్యాబ్ కు మరమ్మతులు చేపడుతామని చెప్పారు. ఇందుకు అవసరమైన అంచనాలు రూపొందించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నగర మున్సిపల్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రు నాయక్ ,కళాశాల ప్రిన్సిపల్ పద్మ ,తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్‌పై వివాదాస్పద పుస్తకం..

హమారా ప్రసాద్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

దేశ బహిష్కరణ చేయాలని కుల సంఘాల డిమాండ్

**పెద్దపల్లి, సెప్టెంబర్ 18: (లోకల్ గైడ్ ) :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై 'కల్పిత నాయకుడు' పేరుతో వెలువడుతున్న పుస్తకంపై తెలంగాణలో వివాదం కొనసాగుతోంది. పుస్తక రచయిత నాగులారపు వరప్రసాద్ అలియాస్ హమారా ప్రసాద్‌పై దళిత, అంబేద్కర్ సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. అంబేద్కర్‌ను కించపరిచేలా ఉన్నాయని వారు ఆరోపిస్తున్న అంశాలను వెంటనే తొలగించాలని, పుస్తక ప్రచురణ, విక్రయాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అంబేద్కర్ కోట్లాది మంది ప్రజలకు సామాజిక సమానత్వం, హక్కులు, రాజ్యాంగ విలువలకు ప్రతీకగా ఉన్నారని సంఘాల నాయకులు పేర్కొన్నారు. అలాంటి మహనీయుడి ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు, రచనలు చేయడం వల్ల ప్రజల మనోభావాలు దెబ్బతినే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. హమారా ప్రసాద్‌పై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, తమ డిమాండ్‌ను ప్రభుత్వం పరిశీలించి దేశ బహిష్కరణకు చర్యలు తీసుకోవాలని కొన్ని కుల సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అయితే దేశ బహిష్కరణ వంటి చర్యలు చట్టపరమైన ప్రక్రియకు లోబడి ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ వివాదంపై ఇప్పటికే పలు ప్రాంతాల్లో పోలీసులకు ఫిర్యాదులు అందాయి. తెలంగాణ హైకోర్టులోనూ పుస్తక విడుదలను అడ్డుకోవాలని పిటిషన్ దాఖలైంది. సెప్టెంబర్ 18న జరగాల్సిన పుస్తక ఆవిష్కరణ నేపథ్యంలో ప్రభుత్వం హమారా ప్రసాద్‌ను అరెస్టు చేసినట్లు హైకోర్టుకు తెలిపింది. పుస్తక ప్రతులను స్వాధీనం చేసుకున్నట్లు కూడా ప్రభుత్వం వెల్లడించింది. ప్రజల మధ్య విద్వేషాలు, ఉద్రిక్తతలకు తావులేకుండా ప్రభుత్వం, పోలీసులు చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని అంబేద్కర్, దళిత, వివిధ కుల సంఘాల నాయకులు కోరారు. అంబేద్కర్‌పై విమర్శలకు చట్టబద్ధమైన హద్దులు ఉండాలని, సామాజిక సామరస్యాన్ని కాపాడేలా ప్రభుత్వం వ్యవహరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# కరువు బారిన చర్ల రైతులు, కూలీలను ప్రభుత్వం ఆదుకోవాలి : ఏఐకేఎంఎస్




**చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :** చర్ల మండలంలో సాధారణ వర్షపాతం కంటే 50 శాతం తక్కువ వర్షపాతం నమోదై కరువు పరిస్థితులు నెలకొన్నందున రైతులు, వ్యవసాయ కూలీలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని అఖిల భారత రైతు--కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) చర్ల మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం చర్ల తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసి, కరువు సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ నాయకులు సంతపూరి సురేష్ మాట్లాడుతూ అదును ప్రకారం వర్షాలు కురవకపోవడంతో ఈ సీజన్‌లో తీవ్ర పంట నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే అప్పుల భారంతో ఉన్న రైతులు, ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న వ్యవసాయ కూలీలు మరింత ఆర్థిక ఇబ్బందుల్లోకి వెళ్లే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కరువు పరిస్థితుల కారణంగా మండలంలో వలసలు పెరిగే ప్రమాదం ఉందని తెలిపారు. కరువుపై క్షేత్రస్థాయిలో సమగ్ర అధ్యయనం చేసి నివేదిక రూపొందించాలని, పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని, రైతు ఆత్మహత్యలు జరగకుండా ప్రభుత్వం అప్రమత్తంగా చర్యలు చేపట్టాలని ఏఐకేఎంఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బోర్లకు రోజుకు 16 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, రేషన్ ద్వారా నిత్యావసర సరుకులను సబ్సిడీపై అందించాలని కోరారు. ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ.600 కూలితో 200 రోజుల పని కల్పించాలని, వ్యవసాయ కూలీలకు ఇస్తామని ప్రకటించిన రూ.12 వేల పథకం మొత్తాన్ని బకాయిలతో కలిపి రూ.36 వేలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే బ్యాంకు రుణాలను రద్దు చేయాలని కోరారు. సీతారామ ప్రాజెక్టు నీటితో మండలంలోని రేగులగండి, పగిడేరు, సాంబయ్యగూడెం చెరువులను నింపి శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం కరువు సహాయక చర్యలు చేపట్టాలని కోరుతూ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు కుంజ జోగారావు, మట్ట నరసింహారావు, గొంది ముయన్నతో పాటు రైతులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై పటిష్ట చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ ప్రియాంక.



**నారాయణపేట సెప్టెంబర్ 18 :** రోడ్డు భద్రత పై పటిష్టమైన చర్యలు చేపట్టి, సమన్వయంతో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లోని వీసీ హాల్ లో శుక్రవారం నిర్వహించిన రోడ్డు భద్రత సమావేశంలో కలెక్టర్ ప్రియాంక మాట్లాడుతూజిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో అవసరమైన సైనేజీలు, రోడ్డు భద్రతా సూచికలు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా పాఠశాలల పరిసర ప్రాంతాలను పరిశీలించి, విద్యార్థుల భద్రతకు అవసరమైన చోట అదనపు సైనేజీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆర్‌అండ్ బీ, పోలీస్, మున్సిపల్, గ్రామపంచాయతీ తదితర శాఖలు తమ పరిధిలోని రోడ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రమాదాలకు కారణమయ్యే సమస్యలను గుర్తించి పరిష్కరించాలని ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో స్ట్రీట్ లైట్లు, రిఫ్లెక్టివ్ స్ట్రిప్స్ తదితర భద్రతా చర్యలను ప్రతిపాదించి అమలు చేయాలని సూచించారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను ప్రత్యేకంగా గుర్తించి, వాటికి సంబంధించిన వివరాలను తదుపరి సమీక్షా సమావేశానికి సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. నిధులు అందుబాటులోకి వచ్చిన వెంటనే రోడ్డు భద్రతకు సంబంధించిన కార్యక్రమాలను సమర్థవంతంగా చేపట్టేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల సమయంలో క్షతగాత్రులకు సకాలంలో వైద్య సహాయం అందేలా అంబులెన్స్, లైఫ్ సపోర్ట్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్నారు. 108 అంబులెన్స్ సేవలపై సమగ్రంగా సమీక్షించి, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు వేగంగా సంఘటనా స్థలానికి చేరుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో అందుబాటులో ఉన్న అంబులెన్స్‌ల సంఖ్య, వాటి సేవల లభ్యత, 24 గంటల అత్యవసర సేవల పరిస్థితి, ప్రమాద ప్రాంతాలకు చేరుకునే మార్గాలు తదితర అంశాలపై స్పష్టమైన వివరాలతో తదుపరి సమావేశానికి ప్రెజెంటేషన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారులపై జరిగే ప్రమాదాల్లో తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ఎన్‌హెచ్ అధికారులతో సమన్వయం చేసి ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో అదనపు భద్రతా చర్యలు, అత్యవసర వైద్య సహాయక వ్యవస్థ, అంబులెన్స్ రూట్ ప్లాన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. రాబోయే గణేష్ నిమజ్జనం కార్యక్రమాల నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల భద్రతకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పోలీస్, మున్సిపల్, గ్రామపంచాయతీ, ఆర్‌అండ్‌బీ తదితర శాఖలు సమన్వయంతో పనిచేసి ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. నారాయణపేట మున్సిపల్ పరిధిలో రోడ్లకు అడ్డుగా ఉన్న చెట్లు, కొమ్మలను గుర్తించి అవసరమైన మేరకు తొలగింపు/కొమ్మల కత్తిరింపు చర్యలు చేపట్టాలని తెలిపారు. పూర్తిగా చెట్లను తొలగించకుండా, అవసరమైన మేరకు కొమ్మలను మాత్రమే కత్తిరించాలని సూచించారు. ప్రతి శాఖ తమ పరిధిలో గత నెలలో జరిగిన రోడ్డు ప్రమాదాల వివరాలు, తీసుకున్న చర్యలు, ప్రస్తుతం చేపడుతున్న పనులు, తదుపరి చేపట్టాల్సిన చర్యలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. తదుపరి రోడ్డు భద్రత సమీక్షా సమావేశాన్ని అక్టోబర్ మొదటి వారంలో, 14వ తేదీ లోపు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. సమావేశానికి కేవలం వివరాలతో కాకుండా శాఖల వారీగా చేపట్టిన పనులు, పురోగతి, తదుపరి కార్యాచరణపై స్పష్టమైన ప్రెజెంటేషన్లతో అధికారులు హాజరు కావాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ ఈ ఈ వెంకట రమణయ్య, ఆర్టీవో మెంబర్ పోషల్ రాజేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, ఆర్టీవో మున్నీ, సీ ఐ శివ శంకర్, మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్, ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ కృష్ణ చైతన్య, నేషనల్ హైవే అధికారి, తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:1.సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

# బి ఆర్ ఎస్ పై పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఘాటు వ్యాఖ్యలు



**పెద్దపల్లి, సెప్టెంబర్ 18 (లోకల్ గైడ్):** ( బీఆర్ఎస్) పార్టీపై పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. మీడియాతో మాట్లాడిన ఆయన గత ప్రభుత్వ పాలన, ఆ పార్టీ నాయకుల తీరుపై పలు ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలు, గత పాలనలో జరిగిన పరిణామాలను ప్రస్తావిస్తూ టీఆర్ఎస్ నాయకులపై విమర్శలు గుప్పించారు. ప్రజల సమస్యలు, అభివృద్ధి అంశాలపై రాజకీయాలు కాకుండా ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ నిర్ణయాలపై ప్రజలకు వాస్తవాలను వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ఎంపీ వంశీకృష్ణ వ్యాఖ్యలు ప్రస్తుతం పెద్దపల్లి రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. మీడియా సమావేశంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తల్లుల ఆరోగ్యమే ఆరోగ్య వంతమైన తరానికి పునాది

గర్భిణీలు, బాలింతలు పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.




**జిల్లా కలెక్టర్ ప్రియాంక.నారాయణపేట సెప్టెంబర్ 18 :** తల్లుల ఆరోగ్యమే ఆరోగ్య వంతమైన తరానికి పునాది అని జిల్లా కలెక్టర్ ప్రియాంక పేర్కొన్నారు. శుక్రవారం ఉట్కూర్ మండలం నిడుగుర్తి గ్రామ రైతు వేదికలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 9వ పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక పాల్గొని గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారంపై అవగాహన కల్పించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ అంగన్వాడీ కార్యక్రమాల్లో మహిళలతో పాటు పురుషులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొనడం అభినందనీయమన్నారు. మహిళలు, పిల్లల ఆరోగ్య పరిరక్షణలో కుటుంబంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. బిడ్డ ఆరోగ్యకరమైన ఎదుగుదలకు గర్భధారణ ప్రారంభం నుంచే తల్లి ఆరోగ్యం, పోషకాహారం ఎంతో ముఖ్యమని తెలిపారు. బిడ్డ పుట్టిన వెంటనే అందించే ముర్రుపాలు (కొలస్ట్రం) ఎంతో విలువైనవని, మొదటి ఆరు నెలల పాటు శిశువుకు తల్లిపాలు మాత్రమే అందించాలని సూచించారు. ఆరు నెలల లోపు శిశువులకు తేనె, నీరు తదితర ప్రత్యామ్నాయ ఆహారాలను ఇవ్వకూడదని తెలిపారు. బాలింతలు సంప్రదాయ నమ్మకాల పేరుతో కొన్ని ఆహార పదార్థాలను తీసుకోకుండా ఉండటం సరికాదని, వైద్యుల సూచనల మేరకు సమతుల్యమైన, పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే శిశువుకు అవసరమైన పోషకాలు సమృద్ధిగా అందుతాయని తెలిపారు. మహిళలు తమ ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. గర్భధారణ సమయంలో, ప్రసవం అనంతరం, బాలింతగా ఉన్న సమయంలో తగిన పోషకాహారం తీసుకోవాలని తెలిపారు. మహిళల ఆరోగ్యం తదుపరి తరాల ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. తల్లిదండ్రుల నడవడికను పిల్లలు అనుసరిస్తారని, అందువల్ల తల్లిదండ్రులు ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించి పిల్లలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. 18 సంవత్సరాల లోపు బాలికలకు వివాహాలు చేయకుండా చట్టపరమైన నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని కలెక్టర్ తెలిపారు. బాలికలు తగిన వయస్సు వచ్చే వరకు విద్యను కొనసాగిస్తూ ఆరోగ్యంగా ఎదిగేలా కుటుంబ సభ్యులు సహకరించాలని కోరారు. చిన్నారులకు అధిక ఉప్పు, నూనెతో తయారైన ప్యాకేజ్డ్ స్నాక్స్, జంక్‌ఫుడ్ అలవాటు చేయకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. ఇంట్లో లభించే పప్పులు, కూరగాయలు, ఆకుకూరలు తదితర పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలతో పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారం అందించాలని కోరారు. "మనం తీసుకునే ఆహారమే మన ఆరోగ్యాన్ని నిర్ణయిస్తుంది" అని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని సూచించారు. గర్భిణీల ఆరోగ్యంపై ప్రత్యేక పర్యవేక్షణ గర్భిణీల ప్రసవ తేదీలను ముందుగానే గుర్తించి, అవసరమైన వైద్య సేవలు అందేలా ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, ఏఎన్ఎంలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. గర్భిణీల్లో రక్తహీనతను నిరంతరం పర్యవేక్షించాలని, హిమోగ్లోబిన్ స్థాయిలు తక్కువగా ఉన్న వారిని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి అవసరమైన వైద్యం అందేలా చూడాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహార లోపం లేదా తక్కువ బరువుతో ఉన్న చిన్నారులను గుర్తించి, వారికి అందిస్తున్న అదనపు పోషకాహారం సక్రమంగా అందుతున్నదీ, వారు తీసుకుంటున్నదీ నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. మహిళలు, పిల్లల ఆరోగ్యం, పోషకాహారం, పారిశుద్ధ్యం తదితర అంశాల్లో నిరుగుర్తి గ్రామం ఆదర్శంగా నిలిచేలా ప్రజాప్రతినిధులు, అధికారులు, అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక కోరారు. అనంతరం కలెక్టర్ చేతుల మీదుగా గర్భిణులకు శ్రీమంతం, చిన్నారులకు అన్న ప్రాసన జరిపించారు. ఈ కార్యక్రమంలో డీ డబ్ల్యు ఓ రాజేందర్ గౌడ్, గ్రామ సర్పంచి రాములు, ఉప సర్పంచి సంతోష్ కుమార్,సీడీపీవో వెంకటేశ్వరమ్మ, సూపర్ వైజర్ అంజమ్మ, అంగన్ వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:. 2.సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: శంకమల్ల రెంరెడ్డి

## ప్రధాని మోడీ కోసం ఆశీస్సుల కోసం జ్యోతి వెలిగించిన లక్ష్మి శ్యామ్



**నారాయణపేట సెప్టెంబర్ 18:** దేశ ప్రధాని నరేంద్ర మోడీకి దీర్ఘ ఆయుస్సు కల్పించాలని ఆయన జన్మదినం సందర్భంగా గురువారం రాత్రి బిజెపి నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శ్యామ్ సుందర్ గౌడ్ ఆశీస్సుల జ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో భరత్ విస్వగురు కావాలని ఆకాంక్షించారు.

ఫోటో రైట్ అప్:4.ప్రధాని ఆశీస్సుల జ్యోతిని వెలిగించిన లక్ష్మి శ్యామ్ సుందర్

## మెడిసిన్ సిటు సాధించిన హరీష్ కు ఘన సన్మానం



**నారాయణపేట సెప్టెంబర్ 18:** నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం బాపన్ పల్లి గ్రామానికి చెందిన హరీష్ మెడికల్ సీటు సాధించ డంతో ఘనంగానన్మానించారు. గ్రామ సర్పంచ్. తెలంగా ణ రక్షణ సేన నారాయణ పేట జిల్లా అధ్యక్షులు గవి నో ళ్ల శ్రీనివాస్ మేనల్లుడు గుడి మీది హరీష్ కుమార్ కు మెడిసిన్ లో సీటు వచ్చినందున మహావీర్ మెడికల్ కాలేజీ వికారాబా ద్ లో జాయిన్ అయినా సందర్భంగా అభినందన లు తెలిపారు. శ్రీనివాస్ మాట్లాడుతూ భవిష్యత్ లో మంచి డాక్టర్ అయ్యి ప్రజల కు సేవ చెయ్యాలిఅని సూచించారు.

ఫోటో రైట్ అప్:5.హరీష్ ను సన్మానించిన నాయకులు

## గణేష్ నిమజ్జనానికి ముందస్తు భద్రతా ఏర్పాట్లు పరిశీలన: టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు



**నారాయణపేట సెప్టెంబర్ 18 :** నారాయణపేట పట్టణంలోని కొండరెడ్డిపల్లి చెరువు వద్ద గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీస్, విద్యుత్ శాఖ, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో ముందస్తు భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. గణేష్ నిమజ్జన సందర్భంగా భక్తులు, నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు ఎలక్ట్రికల్ ఏఈ, మున్సిపల్ సిబ్బందితో కలిసి నిమజ్జన ప్రదేశాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చెరువు పరిసరాల్లో పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించి, అవసరమైన చోట్ల క్లీనింగ్ పనులు చేపట్టేలా మున్సిపల్ సిబ్బందికి సూచనలు చేశారు. చెరువులో ప్రస్తుతం నీటిమట్టం తక్కువగా ఉన్నందున విగ్రహాల నిమజ్జనం సమయంలో భక్తులు నీటిలోకి వెళ్లకుండా, ప్రమాదాలకు అవకాశం లేకుండా లోతట్టు ప్రాంతాన్ని గుర్తించి, ఆ ప్రాంతంలోనే విగ్రహాలను నిమజ్జనం చేసే విధంగా ప్రత్యేక రూట్ మార్గాన్ని ఏర్పాటు చేశారు. నిమజ్జన సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా, వాహనాలు భక్తుల రాకపోకలను క్రమబద్ధీకరించేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూగణేష్ నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని ముందస్తు చర్యలుతీసుకుంటోందన్నారు. నిమజ్జన ప్రదేశంలో భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, నీటిమట్టం తక్కువగా ఉన్న పరిస్థితుల్లో ప్రమాదాలు జరగకుండా లోతట్టు ప్రాంతాన్ని గుర్తించి, విగ్రహాల నిమజ్జనానికి అనువైన మార్గాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. విగ్రహాల నిమజ్జనం సమయంలో పిల్లలు, వృద్ధులు నీటిలోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్వాహకులు పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు క్రమశిక్షణ పాటిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు. అలాగే విద్యుత్ శాఖ సిబ్బంది సహకారంతో నిమజ్జన మార్గంలో విద్యుత్ తీగలు, ఇతర విద్యుత్ సంబంధిత ప్రమాదాలకు అవకాశం లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. మున్సిపల్ సిబ్బంది ద్వారా చెరువు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, నిమజ్జనం అనంతరం కూడా పారిశుద్ధ్య చర్యలు చేపట్టేలా సమన్వయం చేస్తున్నట్లు పేర్కొన్నారు. గణేష్ నిమజ్జన కార్యక్రమంలో ప్రజలు, ఉత్సవ నిర్వాహకులు, యువత పోలీస్ శాఖకు సహకరించి నిమజ్జనాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించాలని టౌన్ ఎ స్ఐ విజ్ఞప్తి చేశారు.

ఫోటో రైట్ అప్:6.భద్రత ఏర్పాట్లు పరిశీలించిన పోలీసులు

## ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



**తుర్కపల్లి ,సెప్టెంబర్ 18(లోకల్ గైడ్) :** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా శ్రీ రుద్ర సేన యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుని వద్ద ఉపసర్పంచ్ పల్లె నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో అన్న వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సమేతంగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ సోమల వెంకటేష్ హాజరై అన్న వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తి కార్యక్రమాలతో పాటు అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు .సమాజంలో సేవా భావాన్ని పెంపొందించేందుకు యువత ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితుడు రమాకాంత్ శర్మ, బండారి శ్రీను, రొయ్యల మధు, పాముల బాలకృష్ణ గౌడ్, పాముల రాజు గౌడ్ ,బోయిని శశి కుమార్, ఆకుల బాలరాజు, బంద్ర సాయి కృష్ణ, బంద్ర ప్రశాంత్, ఎడపల్లి ప్రశాంత్, ఎడపల్లి రాజు, నాగపురి సాయిరాం , తదితరులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గణనాథుని సన్నిధిలో గుడిపూడి తిరుమల రావు

### గంగారం తండా వినాయక మండపంలో ప్రత్యేక పూజలు



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 18 (లోకల్ గైడ్ న్యూస్) :** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు గంగారం తండాలో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమల రావు గురువారం సాయంత్రం గంగారం తండాలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వినాయకుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, శాంతి--సమృద్ధులతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. మండపం వద్ద భక్తుల సందడి నెలకొనగా, గ్రామస్తులు ఉత్సవాలను ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నూకల మోహన్ రావు, భూక్య నాగేశ్వరరావు, నందులాల్, అజ్మీరా చిట్టిబాబు, వస్త్రాం, శ్రీకాంత్, వంశీకుమార్, అజయ్, సాయికిరణ్, మంగీలాల్, భావసింగ్, సందీప్, ప్రవీణ్, శ్రీధర్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# డీజేలకుఅనుమతి లేదు, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### స్పష్టం చేసిన ఎస్పి



**నారాయణపేట సెప్టెంబర్ 18 :** నారాయణపేట జిల్లా పరిధిలో గణేష్ ఉత్సవాలు, శోభాయాత్రలు ప్రశాంతం గా, భక్తిశ్రద్ధలతో, మత సామరస్యంతో నిర్వహించు కోవాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రజలకు, గణేష్ ఉత్సవ నిర్వాహకులకు సూచించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని, ప్రతి ఒక్కరూ పోలీసుల సూచనలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ స్పష్టం చేశారు. డీజేల స్థానంలో పరిమిత శబ్దంతో స్పీకర్లను ఉపయోగించుకోవడంతో పాటు, మన సంప్రదాయాలను ప్రతిబింబించేలా డప్పు వాయిద్యాలు, సాంప్రదాయ నృత్యాలు, ఇతర సంప్రదాయ కళారూపాలతో శోభాయాత్రలు నిర్వహించుకోవాలని సూచించారు. శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయానికి బీజేపీ నాయకులు నాగురావు నామాజీ, సత్య యాదవ్, నందు నామాజీ తో పాటు పలువురు యువకులు వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వారితో నేరుగా మాట్లాడి గణేష్ ఉత్సవాల సందర్భంగాతీసుకోవాల్సిన భద్రతా జాగ్రత్తలు, డీజేల నిషేధం, ప్రజల ఆరోగ్యం, శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలను వివరించారు. వృద్ధులు, చిన్నపిల్లలు, అనారోగ్యంతో ఉన్నవారు, గర్భిణీలు, యుక్త వయస్కులు తదితరుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధిక శబ్దంతో కూడిన డీజేలను వినియోగించకూడదని ఎస్పీ సూచించారు. గణేష్ పండుగ ప్రతి ఒక్కరికీ ఆనందాన్ని పంచే పండుగ. జిల్లాలో ఒక్క ప్రాణానికి కూడా నష్టం జరగకుండా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ఉత్సవాలు నిర్వహించాలి. ఒక్క ప్రాణం కోల్పోయినా ఆ కుటుంబానికి మాత్రమే కాకుండా మొత్తం సమాజానికి అది విషాదమే. అలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా అందరూ పోలీసులకు సహకరించాలి" అని ఎస్పీ తెలిపారు గణేష్ ఉత్సవాలు, శోభాయాత్రల సందర్భంగా డీజేలు వినియోగించరాదని సంబంధిత అధికారుల ద్వారా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయబడినట్లు ఎస్పీ తెలిపారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలు, జిల్లా కలెక్టర్,ఆర్డీఓ ద్వారా జారీ చేసిన ఉత్తర్వుల మేరకు డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఎవరైనా డీజేలను ఏర్పాటు చేసి నిబంధనలను ఉల్లంఘించినా, నిషేధ ఉత్తర్వులను ధిక్కరించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఉత్సవ నిర్వాహకులు, డీజే యజమానులు, ఆపరేటర్లు ఈ విషయాన్ని తప్పనిసరిగా గమనించాలని సూచించారు. నిబంధనల అమలులో భాగంగా నారాయణపేట జిల్లా పరిధిలో ఇప్పటివరకు 120 మంది డీజే యజమానులు, ఆపరేటర్లను పోలీసులు బైండోవర్ చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై నిరంతరం నిఘా కొనసాగుతుందని, ఎలాంటి ఉల్లంఘనలకు పాల్పడినా చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గణేష్ ఉత్సవాలను భక్తి, సంప్రదాయం, సోదరభావంతో నిర్వహిస్తూ "డీజేలకు స్వస్తి -- సంప్రదాయ కళలకు ప్రాధాన్యం" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎస్పీ కోరారు.

ఫోటో రైట్ అప్ 3.సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పి వినీత్

## జనరల్ ఆసుపత్రిలో వైద్య సేవలను మరింత మెరుగుపరచాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**ఆసుపత్రి పునరుద్ధరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి**

**ఓపీ, ఐపీ సేవలతో పాటు సర్జరీలు, ప్రసవాల సంఖ్య పెంచాలి**

**ఆసుపత్రి పరిసరాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి**

**85 పడకల నూతన ఆసుపత్రి భవనం వద్ద అంతర్గత రహదారులు, లైటింగ్ ఏర్పాటు చేయాలి**

**రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**రామగుండం, సెప్టెంబర్ 18:(లోకల్ గైడ్ ) :** రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో కొనసాగుతున్న పునరుద్ధరణ పనులు, ఓపీ, ఐపీ సేవలు, సర్జరీలు, ప్రసవాల నిర్వహణ, పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అందుతున్న వైద్య సేవలపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రతిరోజూ సుమారు 1,500 నుంచి 1,600 మంది వరకు అవుట్ పేషెంట్లు వస్తున్నందున, ఓపీ సేవలను మరింత మెరుగుపరచాలని సూచించారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఇన్‌పేషెంట్ సేవలను కూడా మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. ఆసుపత్రిలో చేపట్టిన పునరుద్ధరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి రోగులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సర్జరీలు, ప్రసవాల సంఖ్య పెంచాలి గోదావరిఖని జనరల్ ఆసుపత్రి పరిధిలో సర్జరీల సంఖ్యను పెంచాలని, ప్రభుత్వ ఆసుపత్రిలోనే అత్యధిక సంఖ్యలో ప్రసవాలు జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వైద్య కళాశాల అందుబాటులో ఉండటంతో అన్ని విభాగాలకు చెందిన స్పెషలిస్ట్ వైద్యులు ఉన్నారని, వారి సేవలను సమర్థవంతంగా వినియోగించుకొని క్రమం తప్పకుండా సర్జరీలు నిర్వహించేలా చూడాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య నిపుణుల సేవలను ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి ఆసుపత్రి సమీపంలోని డ్రైనేజీ బ్లాకేజీలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాల్లో ఎక్కడా అపరిశుభ్రత లేకుండా పారిశుద్ధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నిరంతరం పారిశుద్ధ్య పరిస్థితులను పర్యవేక్షిస్తూ రోగులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని తెలిపారు. నూతన ఆసుపత్రి భవనం వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలి 85 పడకల నూతన ఆసుపత్రి భవనం వద్ద అవసరమైన అంతర్గత రహదారులు, లైటింగ్ సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎస్‌టీపీ సమీపంలో అవసరమైన లెవలింగ్ పనులను చేపట్టి, ఆసుపత్రికి వచ్చే రోగులు, వైద్య సిబ్బందికి రాకపోకల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. హిమబిందు, ఆర్ఎంఓ డా. కృప బాయి, టీజీఎంఐడీసీ ఏఈ విక్రమ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## చండూర్ పోలీస్ స్టేషన్,సర్కిల్ ఆఫీస్ ను వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

### పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం, నాణ్యమైన దర్యాప్తు, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలి.

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్







నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ గారు శుక్రవారం చండూర్ పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్ ను వార్షిక తనిఖీలో భాగంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ కి పోలీస్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్, సిబ్బంది విధుల నిర్వహణ, రికార్డు గదులు, సీసీ కెమెరాల పనితీరు తదితర అంశాలను ఎస్పీ గారు పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల వివరాలు, పెండింగ్ కేసులు, దర్యాప్తులో ఉన్న కేసులు, పెండింగ్ ట్రయల్ కేసులు, కోర్టు కేసుల వివరాలను పరిశీలించి, కేసుల దర్యాప్తు పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, ఆధారాలను పకడ్బందీగా సేకరించి, నిర్ణీత సమయంలో చార్జిషీట్లు దాఖలు చేయాలని సూచించారు. అలాగే స్టేషన్‌లోని క్రైమ్ రిజిస్టర్, జనరల్ డైరీ, ఎఫ్ఐఆర్ రిజిస్టర్, సీడీ ఫైల్స్, కోర్టు కేసుల రికార్డులు, స్టేషన్ రికార్డులు, బీట్ బుక్స్ తదితర రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక ప్రాంతాలు, నేరాలకు అవకాశం ఉన్న ప్రాంతాలు, గతంలో నేరాలు జరిగిన ప్రదేశాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలు పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు వారి సమస్యలను గౌరవంగా విని, చట్టపరమైన పరిధిలో తక్షణమే స్పందించాలని సిబ్బందికి సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, పోలీస్ శాఖపై ప్రజల్లో మరింత నమ్మకం పెరిగే విధంగా విధులు నిర్వహించాలని తెలిపారు. చండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా నివారణ, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. రౌడీషీటర్లు, పాత నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, అవసరమైన చోట్ల బీట్ పెట్రోలింగ్‌ను పెంచాలని సూచించారు. రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత పటిష్టం చేసి నేరాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బంది సంక్షేమానికి సంబంధించిన అంశాలను కూడా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది విధులు, సెలవులు, వసతులు, ఎదుర్కొంటున్న సమస్యలపై వివరాలు తెలుసుకుని, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని, ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేస్తూ చండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలను కాపాడాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. ఈ వార్షిక తనిఖీలో ఎస్పీ వెంట నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, చండూర్ సీఐ రాము ఎస్.ఐ శివకుమార్ సంబంధిత పోలీస్ అధికారులు, చండూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు..

## పంచాయతీ సిబ్బందికి సైకిళ్లు బహూకరించి ఘన సన్మానం



**చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :** కేశవపురం గ్రామపంచాయతీలో ఎం.పీ.డబ్ల్యూ.గా సేవలందిస్తూ గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తున్న సిబ్బందిని అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిబ్బందికి గౌరవంగా సైకిళ్లను బహూకరించి, శాలువాలతో సత్కరించారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో సిబ్బంది అందిస్తున్న సేవలను అభినందిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ అభివృద్ధి, పారిశుద్ధ్యం తదితర కార్యక్రమాల్లో సిబ్బంది మరింత చురుగ్గా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కేశవపురం సర్పంచ్ కాపుల శారద, ఉపసర్పంచ్ కునారపు సతీష్, పంచాయతీ కార్యదర్శి శ్యామ్ కుమార్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం లో గుండ్లగడ్డ కిష్టబావి అన్న ప్రసాదవితరణ



**జనగామ జిల్లా. లోకల్ గైడ్ ):** జనగామ పట్టణంలో గుండ్లగడ్డ కిష్టబావి 5వ రోజు గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా, అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి అన్న ప్రసాద దాతలు. సల్లాది కిషన్, సిరిమల్లె అనిల్, చిదురాల బాబురావు,ఆ గణనాథుడు వారికి, వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు, ఇంకా ఉన్నత పదవులు పొందే విధంగా ఆయన కరుణ,కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. కమిటీ సభ్యులు 1) గౌరవ అధ్యక్షులు: వడ్డుల లింగమూర్తి 2) అధ్యక్షులు: గట్టు రమేశ్ 3) ఉపాధ్యక్షులు: చిదిరలా బాబురావు 4) కోశాధికారి: కోయలకర్ శేషు విరాట్ జీ 5) ప్రధాన కార్యదర్శి: గుధినేని త్రయంబకేశ్ 6) సహాయ కార్యదర్శులు: 1) ఆకుల నరేష్ 2) గోగికర్ శివాజి 3) కొత్తపల్లి సత్తయ్య 7) ఆర్గనైజర్: చెల్లోజు నవీన్ చారి 8) ముఖ్య సలహా దారులు: ఎర్రమళ్ళ సుధాకర్, దుబాయ్ శ్రీనువాస్, ఆకుల శ్రీనివాస్,ఎనగందుల సుధాకర్, మిట్టీ ప్రవీణ్, రోకాటి మురళి, గట్టు కిరణ్, కార్యవర్గ సభ్యులు, మామిడాల శంకర్, బాలదే యోగేష్ కట్కూరి మహేష్,సిరిమల్లె అనిల్ బొల్లం నరేష్, నార్ల సాయి, బొల్లం కార్తీక్, సాయబోయిన సాయి, రమేష్,

## 17 డిమాండ్ల సాధనకు రిలే నిరాహార దీక్ష

### పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి : సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్





**చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :** సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో 17 డిమాండ్ల సాధన కోసం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. పార్టీ భద్రాచలం డివిజన్ నాయకులు పాలెం సుక్కయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ దీక్షకు మద్దతుగా పార్టీ డివిజన్ నాయకులు సాయన్న, చర్ల మండలం దోసినపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ గొంది ముయ్యన్న పాల్గొని, పాలెం సుక్కయ్యకు మాస్‌లైన్ పార్టీ టవల్ కప్పి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా డివిజన్ నాయకులు సాయన్న, ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు కంగాల అభిరామ్ మాట్లాడుతూ చర్ల నుంచి భద్రాచలం వరకు పూర్తిగా దెబ్బతిన్న రహదారిని తొలగించి నూతన రహదారి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. సాగు చేస్తున్నప్పటికీ సర్వే పట్టాలు లేని పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, ఇసుక లారీలను నియంత్రించి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. ఇసుక లారీల ప్రమాదాల్లో మరణించిన వారి కుటుంబాలకు రూ.కోటి నష్టపరిహారం అందించాలని, ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లించాలని, సంబంధిత చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐదో షెడ్యూల్ ప్రాంతాల హక్కులను పరిరక్షించాలని, గిరిజన రైతులు సాగు చేస్తున్న పోడు భూముల్లోని పంటలను ధ్వంసం చేయవద్దని కోరారు. ప్రజలు, గిరిజన రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మొత్తం 17 డిమాండ్లతో రిలే నిరాహార దీక్ష చేపట్టినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ భద్రాచలం డివిజన్ నాయకురాలు సిమిడి సుజాత, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకురాలు చింతకాయల సరళ, ఐక్య రైతు సంఘం మండల అధ్యక్షులు కల్లూరు కృష్ణ, పార్టీ మండల నాయకులు కొరసారాంశెట్టి పునీష్ రావు, తాటి మురళి, మోడీ, ఎం.సమ్మక్క, కల్లూరు సంధ్య, సుంకరి సమ్మక్క, గణేష్, పాలెం ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి



# ఇసుక లారీల సమస్యపై కుదునూర్ లో బీఆర్ఎస్ భారీ ధర్నా



**చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :** ఇసుక లారీల రాకపోకలు, నియోజకవర్గంలోని వివిధ ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చర్ల మండల బీఆర్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో కుదునూరు గ్రామంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ రావులపల్లి రాంప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రధాన రహదారులు అధ్వానంగా మారాయని, భద్రాచలం నుంచి వాజేడు వరకు రహదారులపై గుంతలు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అత్యవసర వైద్యం కోసం రోగులు, గర్భిణులను తరలించేందుకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఇసుక లారీల రాకపోకల వల్ల అంతర్గత రహదారులు దెబ్బతింటున్నాయని, ట్రాఫిక్ సమస్యలు పెరుగుతున్నాయని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఇసుక రవాణాపై నిబంధనలను కఠినంగా అమలు చేసి ప్రజల భద్రతకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే కార్యాలయానికి సంబంధించిన పలు అంశాలపై కూడా రాంప్రసాద్ ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలకు సంబంధించి గతంలోనూ ఆయన బహిరంగంగా విమర్శలు చేసినట్లు వార్తా కథనాలు వెలువడ్డాయి. తాలిపేరు ప్రాజెక్టు నిర్వహణ, కాలువల మరమ్మతులపై ప్రభుత్వం దృష్టి సారించాలని, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించడంతో పాటు నియోజకవర్గంలో మౌలిక వసతులను మెరుగుపరచాలని కోరారు. అనంతరం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఎస్టీ రిజర్వేషన్‌ను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచిన అంశాన్ని ప్రస్తావిస్తూ ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు దొడ్డి తాతారావు, సోయం రాజారావు, సయ్యద్ అజీజ్, పాకాల సత్యనారాయణ రాజు, మాతని రాము, గొర్ల రాజబాబు, పంజా రాజు, కాకి అనిల్, కొంభతిని రాము, ఆంబోజి సతీష్, కుప్పాల సౌజన్య, కుప్పాల నిరంజన్, పలక రమేష్, కుదునూరు సర్పంచ్ కుంజ కమల, ఎడ్ల రామదాసు, పాసిగంటి సంతోష్, గాదంశెట్టి కిషోర్, మెంతుల నాగరాజు, గోరెంట్ల వెంకటేశ్వరరావు, కనుకు వీరభద్రం, తడికల చంద్రశేఖర్, సంతపురి సతీష్, మామిడి రాజు, తడికల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ భారత్ నిధి టెలికాం ప్రాజెక్టులపై కలెక్టర్ సమీక్ష




**భద్రాద్రి కొత్తగూడెం : లోకల్ గైడ్ న్యూస్ :** భారత ప్రభుత్వ డిజిటల్ భారత్ నిధి (డీబీఎన్) నిధులతో జిల్లాలో చేపడుతున్న టెలికాం ప్రాజెక్టుల పురోగతి, ప్రస్తుత టెలికాం మౌలిక సదుపాయాల స్థితిపై జిల్లా కలెక్టర్‌తో టెలికమ్యూనికేషన్స్ శాఖ, బీఎస్ఎన్ఎల్ అధికారులు సమీక్ష నిర్వహించారు. టెలికమ్యూనికేషన్స్ శాఖ హైదరాబాద్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డి. భాస్కరరావు, ఎన్. సత్యనారాయణ జిల్లా కలెక్టర్‌ను కలిసి ప్రాజెక్టుల పురోగతిని వివరించారు. జిల్లాలో 16 చోట్ల 4జీ సాచురేషన్ ప్రాజెక్టు సైట్లకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ పెండింగ్‌లో ఉందని అధికారులు తెలిపారు. ఈ ప్రాజెక్టును కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి స్వయంగా పర్యవేక్షిస్తున్నందున భూముల గుర్తింపు, కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. అలాగే అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రతి నెలా జిల్లా స్థాయి టెలికాం కమిటీ సమావేశం నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో ప్రకారం ఏదైనా తవ్వక పనులు చేపట్టే ముందు సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా 'కాల్ బిఫోర్ యు డిగ్' (సీబీయూడీ) యాప్‌ను ఉపయోగించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన రైట్ ఆఫ్ వే (ఆర్ఓడబ్ల్యూ) జీవోకు అనుగుణంగా పట్టణ స్థానిక సంస్థలు అంతర్గత అనుపాలన ఉత్తర్వులు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని టెలికాం అధికారులు కలెక్టర్‌ను కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ టెలికాం ప్రాజెక్టుల అమలుకు అన్ని అంశాల్లో పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో బీఎస్ఎన్ఎల్ ఏజీఎం కొత్తగూడెం సుభాష్, జేటీఓ సందీప్, బాలకృష్ణ, సైదులు, అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులు, నవజాత శిశువుల కోసం ప్రత్యేక వైద్య శిబిరం!

### హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ వైద్యులు డాక్టర్ జి. ప్రవీణ్ కుమార్, డాక్టర్ శతాబ్ది గిరి...వెల్లడి




**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18(లోకల్ గైడ్ న్యూస్) :** వరంగల్ ఉమ్మడి జిల్లా చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు, ముఖ్యంగా చిన్న పిల్లల తల్లిదండ్రుల కోసం ఒక అద్భుతమైన అవకాశం అందుబాటులోకి వచ్చిందని హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్ వైద్యులు జి. ప్రవీణ్ కుమార్, కన్సల్టెంట్ నియోనాటాలజిస్ట్, డాక్టర్ శతాబ్ది గిరి కార్డియాలజిస్ట్ తెలిపారు. నవజాత శిశువులు, చిన్నారుల ఆరోగ్య సమస్యల నివారణార్థం ప్రత్యేక వైద్య నిపుణుల సేవలను అందించనున్నట్లు వారు వెల్లడించారు. ఈ మేరకు హనుమకొండలోని యశోద క్లినిక్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలనువెల్లడించారు. ఈ వైద్య శిబిరంలో హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్‌కు చెందిన ప్రముఖ వైద్య నిపుణులు పాల్గొని వైద్య సలహాలు, సంప్రదింపులు అందించనున్నారు. ప్రతి నెల మూడవ గురువారం రోజున హనుమకొండ లో హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ వైద్యులు కన్సల్టెంట్ నియోనాటాలజిస్ట్, జి. ప్రవీణ్ కుమార్, కన్సల్టెంట్ పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్, డాక్టర్ శతాబ్ది గిరి వైద్యులు అందుబాటులో ఉంటారు. ఈ క్రింది సెల్ నెంబర్లను 9618328673, 9247565105 సంప్రదించగలరని తెలిపారు. నవజాత శిశువుల సమస్యలు, నెలలు నిండకుండా పుట్టడం (ప్రీమెచ్యూరిటీ), పుట్టుకతో వచ్చే శ్వాసకోశ సమస్యలు, తక్కువ బరువుతో జన్మించిన శిశువుల సంరక్షణపై ప్రత్యేక వైద్య సలహాలు, పిల్లల గుండె సంబంధిత సమస్యలు, చిన్నారుల్లో పుట్టుకతో వచ్చే గుండె లోపాలు, ఇతర కార్డియాక్ సమస్యల నిర్ధారణ, నిపుణులైన కార్డియాలజిస్ట్ చేత వైద్య సేవలు పొందవచ్చునని వారు తెలిపారు. వరంగల్, హనుమకొండ పరిసర ప్రాంతాల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని, తమ పిల్లల ఆరోగ్య భద్రతకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు కోరారు. ఈ విలేకరుల సమావేశంలో హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ సిబ్బంది వికె రెడ్డి, చంద్రకాంత్, మహేష్, విజయ్, అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

# వెదురు పెంపకాన్ని ప్రోత్సహించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి: కలెక్టర్ అంకిత్



**భద్రాద్రి కొత్తగూడెం : లోకల్ గైడ్ న్యూస్ :** ప్రపంచ వెదురు దినోత్సవాన్ని పురస్కరించుకొని వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్యఅతిథిగా హాజరై వెదురు పెంపకం, పర్యావరణ పరిరక్షణ, వెదురు ఆధారిత ఉత్పత్తుల ప్రాధాన్యతపై మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ వెదురు వేగంగా పెరిగే సహజ వనరు మాత్రమే కాకుండా పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషించే మొక్క అని తెలిపారు. వెదురు పెంపకాన్ని ప్రోత్సహించడం ద్వారా పచ్చదనాన్ని పెంచడంతో పాటు నేలకోతను నియంత్రించవచ్చని అన్నారు. ప్రకృతి వనరులను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణ సమతుల్యత కోసం వెదురు వంటి ఉపయోగకరమైన మొక్కల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వెదురును ఇళ్ల నిర్మాణం, ఫర్నిచర్, కాగితం, హస్తకళలు, అలంకరణ వస్తువులు తదితర అనేక రకాల ఉత్పత్తుల తయారీలో వినియోగిస్తున్నారని తెలిపారు. వెదురు ఆధారిత ఉత్పత్తులకు మార్కెట్లో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని కళాకారులు, చేతివృత్తిదారులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. సంప్రదాయ నైపుణ్యాలకు ఆధునిక సాంకేతికత, డిజైన్‌లను జోడించడం ద్వారా ఆదాయాన్ని పెంచుకోవచ్చని పేర్కొన్నారు. వెనుకబడిన తరగతులకు చెందిన కళాకారులు, చేతివృత్తిదారులను వెదురు ఆధారిత ఉత్పత్తుల తయారీ వైపు ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. వెదురు ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్‌పై అవసరమైన శిక్షణ, అవగాహన కల్పించడం ద్వారా మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని అన్నారు. భవిష్యత్ తరాలకు పచ్చని, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు మొక్కల పెంపకం, సంరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు. ప్రపంచ వెదురు దినోత్సవం సందర్భంగా వెదురు ప్రాధాన్యతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి విజయలక్ష్మి, మేదరి కుల సంఘ నాయకులు కొంటు శ్రీనివాస్, స్వరూప, సిందూజ, కళావతి, రమాదేవి, పిల్లి శీను, సోమయ్య, బొల్లం శ్రీనివాస్, ప్రవల్లిక, కళాకారులు, చేతివృత్తిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ వెదురు దినోత్సవం

**నారాయణపేట సెప్టెంబర్ 18 :** ప్రపంచ ఎదురు దినోత్స వాన్ని ప్రతి సంవత్సరం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.నిర్వహించు కుంటామనీ వెదురు యొక్క ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణలో దాని పాత్ర, వెదురు ఆధారిత ఉపాధి అవకాశాలు, వెదురు ఉత్పత్తుల వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యమనీ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్ తెలిపారు.కలెక్టర్ కార్యాలయ ప్రజావాణి హాల్లో ప్రపంచ వెదురు దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెదురు మన దేశంలో అనాదిగా ఉపయోగించబడుతున్న ఒక ముఖ్యమైన సహజ వనరు. గ్రామీణ ప్రాంతాల్లో వెదురును గృహోపకరణాలు, వ్యవసాయ పనిముట్లు, బుట్టలు, చాపలు మరియు వివిధ రకాల హస్తకళా వస్తువుల తయారీలో ఉపయోగిస్తున్నారు. ప్రస్తుతం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వెదురుతో పర్నిచర్, అలంకరణ వస్తువులు. నిర్మాణ సామగ్రి మరియు అనేక ఇతర ఉత్పత్తులను తయారు చేస్తున్నారు. వెదురు యొక్క పర్యావరణ ప్రాధాన్యత.. వెదురు వేగంగా పెరిగే పునరుత్పాదక సహజ వనరు. ఇతర అనేక చెట్లతో పోలిస్తే కొన్ని వెదురు జాతులు తక్కువ కాలంలోనే అభివృద్ధి చెందుతాయి. అందువల్ల పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం మరియు సహజ వనరుల స్థిరమైన వినియోగంలో వెదురుకు ప్రత్యేక స్థానం ఉంది. వెదురు మొక్కలు నేల సంరక్షణకు, నేల కోతను తగ్గించడానికి మరియు జీవవైవిధ్యానికి సహకరించగలవు. వెదురు పెంపకం ద్వారా పచ్చదనం పెరుగుతుంది. మొక్కలు వాతావరణంలోని కార్బన్ దయాక్సైడ్ను గ్రహించి కార్బన్ను తమ జీవద్రవ్యరాశిలో నిల్వ చేస్తాయి. ఈ విధంగా వెదురు పర్యావరణ సమతుల్యతకు దోహదపడే వనరుగా ఉపయోగపడుతుంది. అయితే వెదురు సాగు చేసే ప్రాంతానికి అనుగుణంగా తగిన జాతులను ఎంపిక చేయడం. నీటి వనరులను సమర్థంగా వినియోగించడం మరియు సహజ వెదురు వనరులను బాధ్యతాయుతంగా సంరక్షించడం ఎంతో అవసరం. వెదురు ఆధారిత ఉపాధి అవకాశాలు.. వెదురు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ముఖ్యమైన ఆధారంగా నిలుస్తోంది. వెదురు పెంపకం, సేకరణ, ప్రాసెసింగ్, ఉత్పత్తుల తయారీ మరియు మార్కెటింగ్ ద్వారా అనేక ఉపాధి ఏర్పడుతున్నాయి. అవకాశాలు.. వెదురుతో బుట్టలు, గంపలు, కుర్చీలు, టేబుళ్లు. అలంకరణ వస్తువులు, హస్తకళా ఉత్పత్తులు, గృహోపకరణాలు మరియు ఇతర వినియోగ వస్తువులను తయారు చేయవచ్చు. సంప్రదాయ చేతివృత్తులపై ఆధారపడిన కుటుంబాలు తమ నైపుణ్యాలను ఉపయోగించి వెదురు ఉత్పత్తుల తయారీ ద్వారా ఆదాయం పొందవచ్చు.వెదురు ఆధారిత చిన్నతరహా పరిశ్రమలు స్వయం సహాయక సంఘాలు మరియు గ్రామీణ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలను పెంచవచ్చు. ఉత్పత్తుల నాణ్యత, ఆధునిక డిజైన్, ప్యాకేజింగ్ మరియు మార్కెటింగ్పై శిక్షణ ఇవ్వడం ద్వారా వెదురు ఉత్పత్తులకు మరింత ఆదరణ కల్పించవచ్చు. వెదురు ఉత్పత్తుల వినియోగం.. ప్రస్తుత కాలంలో పర్యావరణహిత ఉత్పత్తుల వినియోగానికి ప్రాధాన్యత పెరుగుతోంది. వెదురుతో తయారు చేసిన వస్తువులు అనేక సందర్భాల్లో ప్లాస్టిక్ మరియు ఇతర పదార్థాలకు ప్రత్యామ్నాయంగా ఉపయోగపడవచ్చు. వెదురు ఉత్పత్తులను ఉపయోగించడం ద్వారా సహజ వనరుల వినియోగాన్ని ప్రోత్సహించవచ్చు. అయితే ప్రతి ఉత్పత్తికి తగిన పదార్థాన్ని ఎంపిక చేసుకోవడం, ఉత్పత్తి తయారీ ప్రక్రియలో పర్యావరణ ప్రభావాలను పరిగణనలోకి తీసుకోవడం అవసరం. వెదురుతో తయారు చేసిన వస్తువులను స్థానిక మార్కెట్లలో, ప్రదర్శనల్లో మరియు వివిధ విక్రయ వేదికల ద్వారా ప్రోత్సహించడం




వల్ల చేతివృత్తిదారులకు మార్కెట్ అవకాశాలు మెరుగుపడవచ్చు. వెదురు సంరక్షణ -- మన బాధ్యతవెదురు సహజ వనరు.. అయినప్పటికీ, దాని సంరక్షణకు సమగ్ర చర్యలు అవసరం. వెదురు జాతుల పరిరక్షణ, తగిన ప్రాంతాల్లో సాగు, సహజ వెదురు అడవుల రక్షణ మరియు శాస్త్రీయ పద్ధతుల్లో కోత వంటి చర్యలు చేపట్టాలి. ప్రజలు వెదురు మొక్కల ప్రాముఖ్యతను తెలుసుకొని వాటి పెంపకం. సంరక్షణలో భాగస్వాములు కావాలి. విద్యార్థులు, యువత, మహిళా సంఘాలు మరియు గ్రామీణ ప్రజలకు వెదురు ఆధారిత ఉపాది అవకాశాలపై అవగాహన కల్పించాలి. ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు. చేతివృత్తిదారుల సంఘాలు మరియు ప్రజలు కలిసి పనిచేస్తే వెదురు సాగు, ఉత్పత్తుల తయారీ మరియు మార్కెటింగ్ రంగాల్లో మరింత అభివృద్ధి సాధించవచ్చు. ప్రపంచ వెదురు దినోత్సవం సందర్భంగా వెదురు యొక్క పర్యావరణ, ఆర్థిక మరియు సామాజిక ప్రాధాన్యతను మనం గుర్తించాలి. వెదురు మొక్కల పెంపకం, సంరక్షణ మరియు వెదురు ఆధారిత ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా పచ్చదనం. ఉపాది మరియు స్థిరమైన అభివృద్ధికి తోడ్పడవచ్చు. వెదురు ఆధారిత వృత్తులపై ఆధారపడిన కుటుంబాలను ప్రోత్సహించడం, సంప్రదాయ నైపుణ్యాలను కాపాడడం ఆధునిక మార్కెట్ అవకాశాలను అందిపుచ్చుకోవడం మనందరి బాధ్యత. "వెదురును పెంచుదాం - పర్యావరణాన్ని కాపాడుదాం వెదురు ఆధారిత ఉపాధిని ప్రోత్సహిద్దాం - హరిత భవిష్యత్తును నిర్మిద్దాం." ఈ సమావేశంలో ఎ . ఓ.అనిల్,డిపిఆర్ఓ ఎంఏ రషీద్, సిపిఓ మున్సిపల్ కమిషనర్ శంకర్ , బాలాజి, సభ్యులు సాయిబాబా, కృష్ణ, పావని, కృష్ణ,వెంకటేశ్వరమ్మ గౌరమ్మ,తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:7.సమావేశంలో మాట్లాడుతున్న ఖలీల్

# ప్లాస్టిక్ రహిత గ్రామంగా గొట్టిముక్కుల

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 18 లోకల్ గైడ్ :** దోమకొండ మండలం గొట్టిముక్కుల గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన ప్లాస్టిక్ రహిత గ్రామ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు గ్రామపంచాయతీ చేపడుతున్న చర్యలను అభినందించారు. గ్రామ సర్పంచ్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలను కలెక్టర్‌కు వివరించారు. కమ్యూనిటీల వారీగా స్టీల్ ప్లేట్లు, స్టీల్ గ్లాసులు కొనుగోలు చేసి, వివిధ శుభకార్యాలు, సామాజిక కార్యక్రమాల్లో వాటిని వినియోగించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. తద్వారా పేపర్ ప్లేట్లు, ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసుల వినియోగాన్ని తగ్గిస్తున్నట్లు వివరించారు. గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా గ్రామపంచాయతీకి తీసుకువచ్చి అందజేసేలా ప్రజలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాలను గ్రామపంచాయతీకి తీసుకువచ్చి అందజేసే వారికి ప్రోత్సాహకంగా స్టీల్ వాటర్ బాటిళ్లను అందిస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా, ఐకేపీ సంఘ భవనంలో కమ్యూనిటీ కార్యక్రమాల కోసం నిత్య వినియోగానికి ఒక దాత 300 స్టీల్ ప్లేట్లను విరాళంగా అందించేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు. ఆరు మహిళా సంఘాలకు కోటి రూపాయల బ్యాంక్ లింకేజీ రుణాలుకార్యక్రమంలో భాగంగా కెనరా బ్యాంక్ ద్వారా ఆరు మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ కింద మొత్తం కోటి రూపాయల రుణాలను మంజూరు చేశారు. ఈ సందర్భంగా రుణాలకు సంబంధించిన చెక్కులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంఘాల ప్రతినిధులకు అందజేశారు. మహిళా సంఘాలు బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకుని





ఆదాయాభివృద్ధి కార్యకలాపాలను చేపట్టి ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలని కలెక్టర్ సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, గొట్టిముక్కుల గ్రామంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు చేపడుతున్న చర్యలు అభినందనీయమని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ఒక్కరి బాధ్యత కాదని, ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేసినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల నీరు, నేల, పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని క్రమంగా తగ్గించి, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. ప్లాస్టిక్‌కు నో చెప్పండి వ్యాధులను నివారించండి.. నీరు, నేల, పర్యావరణాన్ని పరిరక్షించండి" అనే సందేశాన్ని ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని కలెక్టర్ సూచించారు. గొట్టిముక్కుల గ్రామంలో చేపడుతున్న కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ, మరింత మందిని భాగస్వాములను చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులతో అవగాహన కార్యక్రమం ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలు, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణపై యూపీఎస్ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్లాస్టిక్ నివారణపై అవగాహన కల్పించే స్కిట్‌ను ప్రదర్శించారు. విద్యార్థుల ప్రదర్శనను జిల్లా కలెక్టర్, అధికారులు అభినందించారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి ప్రతి ఇంటికి జూట్ బ్యాగులను పంపిణీ చేశారు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగులకు బదులుగా పునర్వినియోగ జూట్ బ్యాగులను వినియోగించాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, డీఆర్డీఏ పీడీ దామోదర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, డీఎల్పీఓ శ్రీనివాస్, కెనరా బ్యాంక్ అధికారులు, గ్రామపంచాయతీ ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముత్యంపేట ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని తనిఖీ చేసిన

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్




**కామారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 18 లోకల్ గైడ్ :** కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం ముత్యంపేట గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, ఔషధాల నిల్వలు, రికార్డులను పరిశీలించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల తీరుపై జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. రోగులకు నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందేలా నిరంతరం పర్యవేక్షించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలకు వచ్చే ప్రతి ఒక్కరికీ సకాలంలో అవసరమైన వైద్య సేవలు, మందులు అందేలా సిబ్బంది బాధ్యతతో పనిచేయాలి" అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. ఆస్పత్రి ప్రాంగణం, స్టోర్ రూమ్‌ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. వైద్య సేవలు అందించే ప్రదేశంలో పరిశుభ్రత అత్యంత ముఖ్యమైనది. ఆస్పత్రి పరిసరాలు ఆహ్లాదకరంగా స్వచ్ఛంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి అని సూచించారు. ఔషధాల నిల్వలను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, రోగులకు సకాలంలో మందులు పంపిణీ చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలపై నమ్మకంతో వచ్చేలా సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలి. ప్రతి రోగితో మర్యాదగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చూడాలి" అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్ వై గిరి, డిఎం మెన్ హెచ్ ఓ వెంకట్, సర్పంచ్ స్థానిక వైద్య అధికారులు, ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడలో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన

### ఫిట్నెస్, పర్మిట్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పనిసరి..

### నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలి







**లోకల్ గైడ్ మరిపెడ సెప్టెంబర్ 18 :** మహబూబాబాద్ జిల్లా రవాణా అధికారి శంకర్ నాయక్ ఆదేశాల మేరకు మరిపెడ మండలంలో శుక్రవారం ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు రహదారి నిబంధనలు పాటిస్తూ ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆటోలను నడిపే సమయంలో చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఫిట్నెస్ సర్టిఫికెట్, పర్మిట్, ఇన్సూరెన్స్ తదితర ధ్రువపత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని అవగాహన కల్పించారు. వాహనానికి సంబంధించిన పత్రాలను ఎప్పటికప్పుడు సక్రమంగా ఉంచుకోవాలని సూచించారు. డ్రైవింగ్ చేస్తున్న సమయంలో సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపకూడదని, అతివేగం, ఓవర్‌లోడింగ్‌కు దూరంగా ఉండాలని తెలిపారు. ప్రయాణికుల సామర్థ్యానికి మించి వ్యక్తులను ఎక్కించుకోకుండా నిబంధనలకు అనుగుణంగా ప్రయాణికులను మాత్రమే తీసుకెళ్లాలని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనం నడపడం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం, ట్రాఫిక్ సిగ్నల్స్ ఉల్లంఘించడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. వాహనం బ్రేకులు, టైర్లు, లైట్లు తదితర ముఖ్యమైన భాగాలను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలని, రాత్రివేళల్లో వాహన లైట్లు సక్రమంగా పనిచేస్తున్నాయో నిర్ధారించుకోవాలని తెలిపారు. ప్రయాణికులతో మర్యాదగా వ్యవహరించడంతో పాటు, రహదారిపై ఇతర వాహనదారుల భద్రతను కూడా దృష్టిలో ఉంచుకుని ఆటోలను నడపాలని సూచించారు. ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు సహకరించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఖాసీం సాహెబ్, సహాయ మోటార్ వాహన తనిఖీ అధికారి, విజయ శాంతి, సహాయ మోటార్ వాహనాల తనిఖీ అధికారి పాల్గొన్నారు. మహబూబాబాద్ జిల్లా రవాణా శాఖ కార్యాలయం.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక


## సెప్టెంబరు 28న అశ్వారావుపేటలో టీజేఎంయు ప్రథమ మహాసభ

### జర్నలిస్టుల హక్కులు, ఆత్మగౌరవ పోరాటానికి కదలిరండి




**లోకల్ గైడ్ : అశ్వారావుపేట** : సమాజానికి కళ్లుగా, పాలకులకు ప్రజల గొంతుకగా నిలుస్తూ ఎండనక, వాననక అహోరాత్రులూ శ్రమిస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల హక్కుల సాధన, సంక్షేమమే ధ్యేయంగా ఈ నెల 28వ తేదీన అశ్వారావుపేట నియోజకవర్గ ప్రథమ మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ నాయకులు తెలిపారు. తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ వ్యవస్థాపకులు మరియు రాష్ట్ర అధ్యక్షులు ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ ఇనపనూరి ప్రభాకర్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట పట్టణంలోని కెమిలాయిడ్స్ గెస్ట్ హౌస్ వేదికగా సెప్టెంబరు 28 సోమవారం ఉదయం 11:00 గంటలకు ఈ మహాసభ ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి ఉదయరాఘవేంద్ర మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలపై కలమెత్తి పోరాడే పాత్రికేయుడు నేడు సొంత సమస్యల పరిష్కారం కోసం దిక్కుతోచని స్థితిలో ఉండటం బాధాకరమన్నారు. సమాజ రక్షణలో ముందుండే జర్నలిస్టులకు సరైన వృత్తి భద్రత, ఆరోగ్య రక్షణ లేకపోవడమే కాకుండా, సొంత గూడు లేక అద్దె ఇళ్లలోనే జీవితాలు వెళ్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటికి తోడు వార్తా సేకరణలో బెదిరింపులు, అక్రమ కేసులు నిత్యకృత్యమయ్యాయని పేర్కొన్నారు. మన సమస్యలను మనమే గొంతు విప్పి సాధించుకోవాలి అనే సంకల్పంతో రాజకీయ, వ్యక్తిగత భేదాలను పక్కనబెట్టి వర్కింగ్ జర్నలిస్టులంతా ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. ఈనెల 28వ తేదీన అశ్వారావుపేట కెమిలాయిడ్స్ గెస్ట్ హౌస్ లో జరిగే తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ ప్రథమ మహాసభను పాత్రికేయ మిత్రులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు.

## డైస్,యు పి ఎచ్ సి, ఎస్ ఎన్ సి యు, ఎన్ ఆర్ సి ల సేవలపై డి ఎం ఎచ్ ఓ తనికి.

### అన్ని సూచికల్లో మెరుగైన పనితీరు సాధించాలని అధికారులకు ఆదేశాలు

### పేషెంట్ సేఫ్టీ వారోత్సవాల భాగంగా ఎ ఎ ఎం తిమ్మాపూర్ లో ప్రతిజ్ఞ





**వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 18(లోకల్ గైడ్ న్యూస్)** : వరంగల్ జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డా. బి. రాజా రెడ్డి వరంగల్‌లోని యం.జి.యం.ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహిస్తున్న వివిధ జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ హెచ్ ఎం) సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్ వెన్షన్ ప్రారంభించిన సెంటర్ (డి ఈ ఐ సి), యు ఎఫ్ డబ్లు సి, ఎస్ ఎన్ సి యు, ఎన్ ఆర్ సి యూనిట్లను సందర్శించి అక్కడ అందిస్తున్న వైద్య సేవలను, సిబ్బంది పనితీరును, రికార్డులు, రిపోర్టుల నిర్వహణను పరిశీలించారు. అలాగే లబ్ధిదారులకు అందుతున్న సేవలపై సంబంధిత సిబ్బందితో వివరాలు తెలుసుకున్నారు. ఎస్ ఎన్ సి యు, ఎన్ ఆర్ సి యూనిట్లలో శిశువులు, పిల్లలకు అందుతున్న వైద్య సంరక్షణ, పోషకాహార సేవలు, ఫాలోఅప్, రిఫరల్ సేవలు, రికార్డుల నిర్వహణపై ప్రత్యేకంగా సమీక్షించారు. డైస్ లో ఆర్ బి ఎస్ కె ద్వారా రిఫర్ అయిన చిన్నారుల అభివృద్ధి సంబంధిత సమస్యలను ముందస్తుగా గుర్తించి, అవసరమైన స్క్రీనింగ్, చికిత్స, ఫాలోఅప్ సేవలు సమర్థవంతంగా అందించాలని సూచించారు. యు ఎఫ్ డబ్లు సి లో మహిళలకు అందుతున్న ఆరోగ్య సేవలు, రికార్డుల నిర్వహణ, సేవల నాణ్యతను పరిశీలించారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన నిర్దేశిత లక్ష్యాలు, సూచికలను సాధించే విధంగా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడం, రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించడం, సేవలలో ఎలాంటి లోపాలు లేకుండా చూడటం, లబ్ధిదారుల సంతృప్తికి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డా. బి. రాజా రెడ్డి సిబ్బందికి ఆదేశించారు. తదనంతరం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం తిమ్మాపూర్ ను సందర్శించారు. అక్కడి అందించు చున్న ఆరోగ్య సేవలను పర్యవేక్షించి పెర్ఫార్మెన్స్ ను పెంచుటకు సూచనలు చేశారు. పేషెంట్ సేఫ్టీ వారోత్సవాల లో భాగంగా అక్కడి సిబ్బంది, పేషెంట్ ల తో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి ( సి ఎచ్ ఐ/డిప్యూటీ డి ఎం ఎచ్ ఓ డా. ప్రకాష్, డి పి ఓ అర్చన తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రుల సందర్భంగా 81వ బెటాలియన్ ఆధ్వర్యంలో అన్నదానం

### విద్యార్థులు క్రీడల్లోనూ ప్రతిభ చూపాలి : 81వ బెటాలియన్ కమాండెంట్ ముఖేష్ కుమార్ సింగ్





**చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం సత్యనారాయణపురం మండల పరిషత్ పాఠశాలలో మండల స్థాయి క్రీడా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్ల మండల విద్యాశాఖ, మండల పరిషత్ అధికారులు, పాఠశాల సిబ్బంది, 81వ బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ అధికారులు పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ చురుగ్గా పాల్గొని తమ ప్రతిభను వెలికితీయాలని సూచించారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని, విద్యార్థులు కష్టపడి మంచి భవిష్యత్తును సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చర్ల మండల ఎంఈఓ, ఎంపీడీఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, 81వ బెటాలియన్ కమాండెంట్ ముఖేష్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం శ్రీ గణపతి నవరాత్రుల మహోత్సవాలను పురస్కరించుకొని 81వ బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ ఆధ్వర్యంలో సత్యనారాయణపురంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు, గ్రామస్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో 81వ బెటాలియన్ కమాండెంట్ ముఖేష్ కుమార్ సింగ్‌తో పాటు సంతోష్ సింగ్, ఇనున్ కుమార్, కమల్ కుమార్, రాజేష్, ఉపేంద్ర, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్

**ములుగు జిల్లా లోకల్ గైడ్** : ములుగు మండలం జంగాలపల్లి గ్రామంలోనీ క్రాస్ రోడ్డు వద్దా మరియు గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆయా కమిటీల వారు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ పాల్గొని గణపతి విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు చేసి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు గ్రామస్థులకు అన్నం వడ్డించారు ఈ కార్యక్రమంలో ములుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముశినేపల్లి కుమార్ గౌడ్,ఆత్మ కమిటీ జిల్లా డైరెక్టర్ జక్కుల రేవంత్ యాదవ్,మండల పార్టీ మాజీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, వైస్ చైర్మన్ మర్రి రాజు యాదవ్,సీనియర్ నాయకులు కునూరు అశోక్ గౌడ్,మండల పార్టీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్,జంగాలపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు కర్నె రతన్,నాయకులు తనుగుల విజయ్ యాదవ్,ప్రభు, గూడెపు రాకేష్, తదితరులు పాల్గొన్నారు

## అసెంబ్లీ వేదికగా హర్ష నాయక్ గళం

### సింగరేణి మండల అభివృద్ధి, ప్రజా సమస్యలపై ప్రజాప్రతినిధులతో చర్చ



**కారేపల్లి (సింగరేణి ), సెప్టెంబర్ 18 (లోకల్ గైడ్ న్యూస్) :** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్న వేళ సింగరేణి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గుగులోత్ హర్ష నాయక్ శుక్రవారం అసెంబ్లీ ఆవరణను సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిణామాలు, ప్రజా సమస్యలు, సింగరేణి మండల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై నాయకులు, ప్రజాప్రతినిధులతో చర్చించినట్లు తెలిపారు. మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలపై సంబంధిత ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటామని హర్ష నాయక్ పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగేలా తన వంతు కృషి చేస్తానన్నారు. సింగరేణి మండలానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, అధికారులతో నిరంతరం సమన్వయం చేస్తూ ముందుకు సాగుతామని హర్ష నాయక్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు.

## రానున్న కొద్ది రోజుల్లోనే నల్లగొండ అన్ని రంగాలకు ప్రత్యేక హబ్ గా మారనుంది

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నాం.**

**హైదరాబాద్ తర్వాత ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నల్లగొండ అభివృద్ధికి కృత నిశ్చయంతో ఉన్నాం.**

**అంతర్జాతీయ ప్రమాణాలతో ఆధునిక సదుపాయాలు ఉండేలా నల్లగొండ జిల్లా మోడరన్ ఆర్టీసీ బస్ స్టాప్ ఉండాలి.**

**రద్దీకి అనుగుణంగా బస్సుల రాకపోకలు సులభతరం అయ్యేలా ఎంట్రీ,ఎగ్జిట్ పాయింట్స్,ప్లాట్ఫారాలు,వెయిటింగ్ హాల్స్, సరిపడా పార్కింగ్,మరుగుదొడ్ల ఏర్పాటు చేయాలి.**

**బస్ స్టాప్ పైన మల్టీప్లెక్స్, అత్యాధునిక ఏర్పాట్లు చేయాలి.**

**విద్యుత్ ఆదా అయ్యేలా సోలార్ ఏర్పాటు చేయాలి.**

**దసరా ముందు మోడరన్ బస్ స్టేషన్ పనులకు శంకుస్థాపన చేసేలా ఆర్టీసీ ఎండీ చర్యలు చేపట్టాలి.**

**ఈ బస్ స్టాప్ ఆధునీకరణ వల్ల ఆర్టీసీకి దాదాపుగా 85లక్షల ఆదాయం.**

**నల్లగొండ జిల్లా ఆర్టీసీ బస్ స్టాప్ ఆధునీకరణ సమీక్షా**



సమావేశంలో రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి .

**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్.** : రానున్న కొద్ది రోజుల్లోనే నల్లగొండ ప్రత్యేక హబ్ గా మారనుందనీ,అందుకు అనుగుణంగా హైదరాబాద్ తర్వాత ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నల్లగొండ అభివృద్ధికి కృత నిశ్చయంతో పనిచేస్తున్నామని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఇప్పటికే నల్లగొండను మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పాటు చేసుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ, మౌలిక సదుపాయాల కల్పన చేస్తున్నామని స్పష్టం చేశారు. అందులో భాగంగా అంతర్జాతీయ ప్రమాణాలతో ఆధునిక సదుపాయాలు ఉండేలా నల్లగొండ జిల్లా ఆర్టీసీ బస్ స్టాప్ ఉండాలని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బస్ స్టాప్ ఆధునీకరణపై అసెంబ్లీలోని తన ఛాంబర్లో శుక్రవారం ఆర్టీసీ అధికారులు,కన్సల్టెన్సీ ప్రతినిధులతో మంత్రి సుదీర్ఘంగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బస్ స్టాప్ ఆధునీకరణకు సంబంధించిన నమూనాను కన్సల్టెన్సీ ప్రతినిధులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా నమూనాలో పలు మార్పులు చేయాలని కన్సల్టెన్సీ ప్రతినిధులకు మంత్రి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నల్లగొండ బస్ స్టాప్ ప్రయాణికులతో నిత్యం రద్దీగా ఉంటుంది. అందుకు అనుగుణంగా బస్సుల రాకపోకలు సులభతరం అయ్యేలా ఎంట్రీ,ఎగ్జిట్ పాయింట్స్,ప్లాట్ఫారాలు,వెయిటింగ్ హాల్స్,సరిపడా పార్కింగ్,మరుగుదొడ్ల ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. అంతేకాకుండా ఆర్టీసీకి లాభం కలిగించేలా గ్రౌండ్,మొదటి అంతస్తులో షాపింగ్ మాల్ ఏర్పాటు చేయాలని,ప్రజలకు వినోదాన్ని అందించేందుకు రెండవ అంతస్తులో మల్టీప్లెక్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్టీసీ పై విద్యుత్ భారం పడకుండ బస్ స్టాప్ పై భాగంలో సోలార్ ఏర్పాటు చేయాలన్నారు. దసరాకు 2రోజుల ముందు శంకుస్థాపన చేసుకునేలా అందుకు సంబంధించిన పూర్తి ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆర్టీసీ ఎండీ, అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. నిర్మాణ సమయంలో ప్రయాణికులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బస్ స్టాప్ ఆధునీకరణ తరువాత షాపుల రెంట్ల ద్వారా ఆర్టీసీకి 85 లక్షల వరకు ఆదాయం చేకూరే అవకాశం ఉందని కన్సల్టెన్సీ ప్రతినిధులు మంత్రికి తెలిపారు. ఈ సమావేశంలో ఆర్టీసీ ఎండి నాగిరెడ్డి,ఆర్టీసీ అధికారులు, కన్సల్టెన్సీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉపాధి శిక్షణ అందించడం ద్వారా సాధికారత సాధించవచ్చు

### జిల్లా న్యాయ సేవా సాధికారత సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ నేరెళ్ల వెంకట హైమా పూజిత...వెల్లడి






**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 18(లోకల్ గైడ్ న్యూస్)** : శుక్రవారం రోజున సుబేదారిలోని అసంత భవన్ నందు ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ అధ్యక్షతన కుట్టు శిక్షణ, మగ్గము నేర్చుకున్న మహిళలకు సర్టిఫికెట్ ప్రధాన కార్యక్రమం, నూతన శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవ సాధికారత సంస్థ కార్యదర్శి హాజరై మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలకు ఉపాధి అనేది చాలా ముఖ్యమని మహిళలకు వారు చదువుకున్న చదువుతోపాటు నైపుణ్య శిక్షణ అందించడం ద్వారా వారు ఆర్థిక ప్రగతి సాధిస్తారని రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 ప్రకారం అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో జిల్లా న్యాయ సేవాసాధికారత సంస్థ కూడా పనిచేస్తుందని ముఖ్యంగాఎఫ్ ఎం ఎం సాంఘిక సేవా సంస్థ ద్వారా శిక్షణ పొందిన మహిళలు ఆర్థిక స్వాలంబన కొరకు భవిష్యత్తులో ఒక మంచి వ్యాపారులుగా మారి కుటుంబంలో మహిళల పైన పిల్లల పైన హింస లేకుండా పేదరికం జయించాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో నందు వరంగల్ పోలీస్ కమిషనరేట్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్ ఓరుగంటి రమేష్ మాట్లాడుతూ సమాజంలో ఉద్యోగం, ఉపాధి ,ఇతర ఆశల పేరుతో పిల్లల్ని మనుషులను అక్రమ రవాణా గురి చేస్తున్నారని కాబట్టి అటువంటి అక్రమ రవాణా గురి కాకుండా ఉండడానికి ఇటువంటి నైపుణ్య శిక్షణలనేది ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు ఎవరైనా మహిళలు గాని పిల్లల్ని గాని వేధించిన లేదంటే అక్రమ రవాణా గురిచేసిన చట్టప్రకారం వారి పైన చర్యలు తీసుకుంటామని తెలిపారు . ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా డిస్ట్రిక్ ఎయిడ్స్ ప్రాజెక్ట్ కంట్రోల్ ఆఫీస్ జిల్లా మేనేజర్ స్వప్న మాదిరి హాజరై మాట్లాడుతూ మహిళలకు వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు ఉపాధి శిక్షణలనేది ఎంతగానో సహకరిస్తాయని కావున ఇటువంటి శిక్షణను పూర్తి చేసుకున్న మహిళలు పూర్తిస్థాయిలో ఆత్మస్థైర్యంతో, ఆరోగ్యంతో జీవించడానికి ఒక మంచి మార్గం ఏర్పడుతుందని ఆశించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా హాజరైన డాక్టర్ కే అనితారెడ్డి కాకతీయ పాలకమండలి సభ్యులు, హనుమకొండ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ ట్రిబ్యునల్ మెంబర్ హాజరై మాట్లాడుతూ సమాజంలో ఇంకా పిల్లలపైన మహిళల పైన హింస కొనసాగుతుందని ఆ హింసను ఎదుర్కోవడానికి మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఉపాధి శిక్షణలో ఎంతగానో ఉపయోగపడతాయని కావున ఇటువంటి శిక్షణ పొందిన మహిళలు ప్రభుత్వ, ఎన్జీవో సంస్థల ద్వారా సహకారం పొంది మంచి వ్యాపార మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు . ఈ కార్యక్రమం నందు ఎఫ్ ఎం ఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్లు బత్తుల కరుణ ఎర్ర శ్రీకాంత్ , సిస్టర్ అల్బాట, ఫైనాన్స్ మేనేజర్ ఎం అజయ్ కుమార్, ఫీల్డ్ కోఆర్డినేటర్ ఈసంపల్లి సుదర్శన్, ట్రైనర్ స్వప్న, భాగ్యలక్ష్మి, లత ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన మహిళలకు జిల్లా న్యాయ సేవాసాధికారత సంస్థ కార్యదర్శి చేతుల మీదుగా సర్టిఫికెట్స్ ప్రధానం చేయడం తో పాటు నూతన టైలరింగ్ సెంటర్ ని ప్రారంభించారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం...

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు...





**ములుగు జిల్లా ఏటూరు నాగారం లోకల్ గైడ్** : ఏటూరునాగారం మండల కేంద్రంలోని క్రాస్‌రోడ్ ఐటీఐ వెనుక నివాసం ఉంటున్న ఇర్పా సుజాత--నరేష్ ఇంట్లో షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఇంట్లో ఉన్న వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి.... ఈ విషయం తెలుసుకున్న వెంటనే మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు, జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బాధిత కుటుంబం ఇంటికి వెళ్లి ఘటనను పరిశీలించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు... అనంతరం బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ తహసీల్దార్ కిఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. ప్రభుత్వ సహాయం అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు... అలాగే కాంగ్రెస్ పార్టీ తరపున బాధిత కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని చిటమట రఘు హామీ ఇచ్చారు. ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, బాధితులకు సాధ్యమైనంత సహాయం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు... ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, కూరపాటి వేణు, గండపెల్లి సత్యం, వార్డు నెంబర్ ముమ్మనేని రమేష్,గండపెల్లి మహాలక్ష్మి, గండపెల్లి రజిని, తదితరులు పాల్గొన్నారు....

## రైస్ మిల్ యాజమాన్యంతో చర్చలు జరిపి సమస్యను వెంటనే పరిష్కరించండి



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18 (లోకల్ గైడ్)** : తెలంగాణ పౌర సరఫరాల శాఖ భవన్. హెడ్ ఆఫీస్. కమిషనర్ కార్యాలయం ముందు ఏఐటీయూసీ హమాలీ కార్మికుల ధర్నా రాష్ట్రవ్యాప్తంగా రైస్ మిల్ సమ్మె వల్ల రోడ్డున పడ్డ హమాలీ కార్మికులను పట్టించుకోరా రాష్ట్ర ప్రభుత్వానికి హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బాలరాజ్ డిమాండసమస్యలు పరిష్కారం కాకపోతే హమాలీలతో హైదరాబాద్ ముట్టడిస్తాం. ప్రభుత్వానికి స్పష్టం చేసిన కడారి సునీల్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత కొన్ని రోజుల నుండి రైస్ మిల్ ఇండస్ట్రీ యాజమాన్యం చేస్తున్న సమ్మె పట్ల ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహించడాని నిరసిస్తూ అదేవిధంగా సమ్మె వల్ల హమాలీ కార్మికులు ఉపాధి లేక పడుతున్న ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా వెంటనే రైస్ మిల్ సమ్మె విరమింప చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ సివిల్ సప్లై పౌర సరఫరాల శాఖ హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం ముందు హమాలీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ ఎస్ బాలరాజ్ వై ఓ మయ్య కడారి సునీల్ ధర్నాకు నాయకత్వం వహించి వారు మాట్లాడుతూ రైస్ మిల్ యాజమాన్యం ఎస్పిఆర్ అవకతవకలు జరిగాయని సాకుతో రైసు మిల్లర్ల పై ప్రభుత్వం చేస్తున్న నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ రైస్ మిల్లర్లు గత కొన్ని రోజుల నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నారని అన్నారు ఈ సమ్మె వల్ల ప్రధానంగా అసంఘటిత రంగంగా ఉన్న హమాలీ కార్మికులు ఆపరేటర్లు స్వీపర్సు వలస కార్మికులు టెక్నీషియన్స్ గుమస్తాలు ఆర్థిక ఇబ్బందులతో రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడి వెంటనే రైస్ మిల్ యాజమాన్యంతో చర్చలు జరిపి సమస్యకు పరిష్కారం చూపాలని సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉన్న బిల్లులు సత్వరమే చెల్లించి రైస్ మిల్ ఇండస్ట్రీని కాపాడాలని. ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఎవరో ఒకరిద్దరు ప్రభుత్వాన్ని మోసగిస్తే వారిని చట్టపరంగా శిక్షించాలని. వారన్నారు. అలా కాకుండా రైస్ మిల్ ఇండస్ట్రీ సమ్మె ఉధృతం అయితే రైతులపై ప్రభావం పడే ప్రమాదం ఉందని అక్టోబర్ నవంబర్ నెలలో వర్షాకాలం పంటలు చేతికి వస్తాయనీ ప్యాడీ లోడింగ్ ఎగుమతి దిగుమతికి ఇబ్బందులు ఏర్పడతాయని వెంటనే సమ్మె విరమణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు అనంతరం సివిల్స్ సప్లై పౌరసరపరుల శాఖ హెడ్ ఆఫీస్ జనరల్ మేనేజర్ అనిల్ కి మెమోరాణం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ హమాలి యూనియన్ నాయకులు ఎం తిరుపతి ఎం కుమార్ ఓదెలు ఏం గట్టయ్య మహేష్ శంకర్ . లక్ష్మణ్ భూషణ్ రవి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ అధికారులకు చిక్కిన గోవిందరావుపేట ఎంఆర్ఓ సృజన్...

### తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ రైడ్!

### 14 వేల రూపాయలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఎమ్మార్వో



**ములుగు జిల్లా గోవిందరావుపేట లోకల్ గైడ్** : తండ్రి మృతి అనంతరం కుమార్తె పేరుపై పట్టా మార్పిడికి డబ్బులు అడిగినట్లు ఫిర్యాదు గోవిందరావుపేట మండల తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు దాడులు నిర్వహించిన ఘటన మండలంలో చర్చనీయాంశంగా మారింది. భూమి పౌతి మార్పిడి కోసం రూ.14 వేల లంచం డిమాండ్ చేశారన్న ఫిర్యాదు నేపథ్యంలో ఏసీబీ అధికారులు రంగంలోకి దిగినట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే.. గోవిందరావుపేట మండల పరిధిలోని ఓ భూమికి సంబంధించి ఎకరం 5 గుంటల భూమి యజమాని తండ్రి మృతి చెందడంతో, ఆ భూమిని వారసురాలైన కుమార్తె పేరుపై పౌతి మార్పిడి చేసి పట్టా చేయించేందుకు సంబంధిత కుటుంబ సభ్యులు తహసీల్దార్ కార్యాలయాన్ని ఆశ్రయించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో భూమి పౌతి మార్పిడి ప్రక్రియ పూర్తి చేయాలంటే రూ.14 వేల లంచం ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేసినట్లు సంబంధిత భూమి యజమానులు ఆరోపించారు. దీంతో వారు ఏసీబీ అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఫిర్యాదును స్వీకరించిన ఏసీబీ అధికారులు ముందస్తు ప్రణాళికతో తహసీల్దార్ కార్యాలయంలో తనిఖీలు, దాడులు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో ఎవరెవరి పాత్ర ఉంది లంచం డిమాండ్ చేసినది ఎవరు? నగదు ఎవరికి అందజేయాల్సి ఉంది? అనే అంశాలపై ఏసీబీ అధికారులు విచారణ చేపట్టినట్లు సమాచారం. భూమి పౌతి మార్పిడి వంటి సాధారణ రెవెన్యూ సేవలకు లంచం డిమాండ్ చేశారన్న ఆరోపణలు వెలుగులోకి రావడంతో స్థానికంగా చర్చనీయాంశమైంది. అయితే ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, పట్టుబడిన వ్యక్తులు, స్వాధీనం చేసుకున్న నగదు తదితర అంశాలపై ఏసీబీ అధికారుల అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

## మూఢనమ్మకాల నిర్మూలనకు విద్యార్థులు ముందుకు రావాలి...



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)** : సమాజంలో పేరుకుపోయిన మూఢనమ్మకాలు,అందవిశ్వాసలను నిర్మూలించాలని అందుకు శాస్త్రయా విద్య ద్వారానే సాధ్యమని పూలె పెరియార్ అంబెడ్కర్ ఆలోచన వేదిక సభ్యులు పేర్కొన్నారు. సంఘ సంస్కర్త,మూఢనమ్మకాల నిర్మూలనకు అద్యుడు కుల రహిత సమాజ సమానత్వంకై జీవితాంతం పోరాడిన ఇవి రామసామి పెరియార్147వ జయంతి సందర్భంగా బెల్లంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ అంజయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతు ప్రతి ఒక్క విద్యార్థి ప్రపంచ గతిని మార్చిన మహనీయులు చరిత్రను చదవాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల ద్వారానే సమాజం మారుతుందని,మహాత్మా జ్యోతిరావుపులే,సావిత్రిబాయి పూలె,డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్,పెరియార్ల పోరాట త్యాగలవాళ్లనే మనమందరం చదువుకొని ఉన్నత ఉద్యోగాలల్లోరానిస్తు మంచి జీవితం అనుభవస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొడిసెల శ్రీహరి,సంకె రవి,రంగ ప్రశాంత్,అక్కు కృష్ణ,సరిత,మాటూరి కృష్ణ,తిరుపతి,లెక్చరర్ లు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



## బయ్యారం చెరువును రిజర్వాయర్‌గా అభివృద్ధి చేయాలి

రైతాంగ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాలి: కూనంనేని సాంబశివరావుకు వినతి



**లోకల్ గైడ్ సెప్టెంబర్ 18 :** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం బయ్యారం చెరువును రిజర్వాయర్‌గా అభివృద్ధి చేసి ఈ ప్రాంత రైతాంగానికి సాగునీటి భద్రత కల్పించాలని, రైతుల సమస్యలను తెలంగాణ శాసనసభలో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ సిపిఐ శాసనసభ పక్ష నేత కూనంనేని సాంబశివరావు సిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పి. విజయసారధి ఆధ్వర్యంలో నాయకులు వినతిపత్రం అందజేశారు.బయ్యారం చెరువును రిజర్వాయర్‌గా మార్చడం ద్వారా బయ్యారం మండలంతో పాటు పరిసర ప్రాంతాల్లోని అనేక గ్రామాల రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడుతుందని తెలిపారు. వర్షాధార వ్యవసాయంపై ఆధారపడుతున్న రైతులు ప్రతి సంవత్సరం వర్షాభావ పరిస్థితులు, సాగునీటి కొరత కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. బయ్యారం చెరువు రిజర్వాయర్‌గా అభివృద్ధి వేలాది ఎకరాలకు సాగునీటి సౌకర్యం కల్పించే అవకాశం ఉంటుంది. భూగర్భ జలాలు పెరిగి బోర్లు, బావులకు నీటి లభ్యత మెరుగుపడుతుంది. రైతులు వలస వెళ్లకుండా వ్యవసాయంపై ఆధారపడి జీవించే పరిస్థితులు ఏర్పడతాయి. పంటల దిగుబడులు పెరిగి రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. తాగునీటి సమస్యలకు కూడా శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉంటుంది. ఈ కార్యక్రమంలో గార్ల మండలం మాజీ వైస్ ఎంపీపీ కట్టేబోయిన శ్రీనివాస్, సిపిఐ బయ్యారం మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్,పంజాల రమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మూలమధుకర్ రెడ్డి ,సంపత్ తదితరులు పాల్గొన్నారు

## పసి పాప ప్రాణాలు తీసిన ఇండియన్ హై స్కూల్ పై కట్టిన చర్యలు చేపట్టాలి

**పైసలకు ఇచ్చే ప్రాధాన్యత విద్యార్థులకు వారి భద్రతకు ఇవ్వని ప్రైవేటు పాఠశాలలు..**

**ఇండియన్ హై స్కూల్ పై విద్యాశాఖ కట్టిన చర్యలు చేపట్టాలని**

**సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు బుద్ధుల జంగయ్య..**



**లోకల్ గైడ్ న్యూస్ 18 కొందుర్గ్ :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని కిషన్నగర్ రోడ్లో గల ఇండియన్ హై స్కూల్లో మెట్ల పై నుండి జారిపడి మరణించిన వర్షిక 9 సంవత్సరాల పసి పాప, బేషరతుగ పాఠశాలయాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే ఆ పసి ప్రాణం గాల్లో కలిసిపోయిందనీ తెలంగాన సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు బుద్ధుల జంగయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు స్కూల్లో యజమాన్యం పైసలకి ఇచ్చిన ప్రాధాన్యత విద్యార్థుల ప్రాణాలకు ఇవ్వటం లేదని విద్య వ్యాపారం ఒక పెద్ద కుంభకోణంగా మారిపోయిందని ఆయన ఆరోపించారు ఇండియన్ హై స్కూల్ యజమాన్యం పసిపిల్లల ప్రాణాలతో చెలగాటమాడటం సరైనది కాదు అని పాఠశాల మెట్లపై స్పృహ తప్పి పడిపోయిన వర్షిక 9 సంవత్సరాలు పాప మెట్ల మీద పడిపోయి తలకు బలమైన గాయం తగలడం వల్ల వెంటనే స్పృహ కోల్పోవడం జరిగింది మెట్లపై పడిపోయింది అని తల్లిదండ్రులకు బంధువులకు సమాచారమిచ్చుంటే మెరుగైన వైద్యం కోసం వెంటనె పెద్ద హాస్పిటల్ కి తరలించి చికిత్స అందిస్తె పసి పాప ని కాపాడె అవకాశం ఉండేది కానీ పాఠశాల యాజమాన్యం నీర్లశ్య వైఖరి వల్ల పాప మరణానికి కారణం పాఠశాల యజమాన్యమే పూర్తి బాధ్యతే అని ఆయన తెలియజేశారు ఈ నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించిన పాఠశాల యాజమాన్యం పై విద్యాశాఖ అధికారులు కట్టిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనియెడల ప్రజాస్వామ్య పద్ధతిలో సంబందిత అదికారులకు పీరియాదు చేయ్యనుంనట్లు అయన తెలియజేశారు..

## ఐదో రోజు ఘనంగా పూజలందుకున్న గణనాథుడు



**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** విజ్ఞాన్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి ఐదో రోజు దీ.ఏశీవి విద్యార్థులు ఘనంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో గణనాథుడికి పూజలు నిర్వహించి, విద్యార్థులు, అధ్యాపకులు స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ భవాని శంకర్ మాట్లాడుతూ.. విఘ్నాలను తొలగించి, విద్యార్థులకు జ్ఞానం, ఏకాగ్రత, విజయాన్ని ప్రసాదించాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ, సేవాభావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. వినాయక చవితి వేడుకలను కళాశాలలో ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనందంగా ఉందని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు విద్యార్థుల్లో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. కళాశాల డైరెక్టర్ వి.విశ్వనాథ్, మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు సుఖసంతోషాలతో, విజయాలతో నిండాలని గణనాథుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు కరుణాకర్ నిజ లింగం రఘు మరియు అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను విజయవంతం చేశారు.

## ఎన్నాళ్లకు వచ్చావమ్మ వాన!

ఆమనగల్లు లో ఒక్కసారిగా కుంభవృష్టి.. ఎండల నుంచి ప్రజలకు ఊరట




**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 18 :** గత కొన్ని రోజులుగా మండుతున్న ఎండలు, ఉక్కపోతతో అల్లాడిన ఆమనగల్లు ప్రజలకు శనివారం సాయంత్రం కురిసిన భారీ వర్షం కాస్త ఉపశమనం కలిగించింది. సాయంత్రం ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై కొద్దిసేపటికే కుంభవృష్టిగా వర్షం కురిసింది. ఈసారి వర్షాకాలంలో ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడంతో తీవ్ర ఉష్ణోగ్రతలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో శనివారం కురిసిన వర్షంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రహదారులు తడిసి, పరిసర ప్రాంతాల్లో వర్షపు నీరు ప్రవహించడంతో ఆమనగల్లు పట్టణం వర్షపు వాతావరణాన్ని సంతరించుకుంది. అయితే వర్షాభావ పరిస్థితులతో ఇప్పటికే పంటల సాగుపై ఆందోళనలో ఉన్న రైతులకు ఈ వర్షం కొంత ఊరటనిచ్చినా, పంటలకు అవసరమైన స్థాయిలో వరుసగా వర్షాలు కురవాలని రైతులు కోరుకుంటున్నారు.

## మత్తుకు దూరంగా ఉంటేనే బంగారు భవిష్యత్

**యువత ఆరోగ్యమే దేశానికి అసలైన సంపద**

**టీజీఎస్‌డబ్ల్యూఆర్‌డీసీడబ్ల్యూ, సిద్దిపేటలో ఘనంగా నషా ముక్త్ భారత్ అభియాన్**




**సిద్దిపేట సెప్టెంబర్ 18( లోకల్ గైడ్) :** మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిస్తూ టీజీఎస్‌డబ్ల్యూఆర్‌డీసీడబ్ల్యూ, సిద్దిపేటలో "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక, ఆర్థిక నష్టాలను విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తాత్కాలిక ఆనందం కోసం మాదకద్రవ్యాలకు బానిసై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తెలిపారు.విద్యార్థులు చదువు, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలు, సామాజిక సేవ వంటి సానుకూల కార్యక్రమాలపై దృష్టి సారించాలని నిర్వాహకులు సూచించారు. మంచి స్నేహితులను ఎంచుకోవడం, చెడు అలవాట్లకు దూరంగా ఉండటం ద్వారా వ్యసనాలకు దూరంగా ఉండవచ్చని పేర్కొన్నారు.మాదకద్రవ్య వ్యతిరేక ప్రతిజ్ఞ: కార్యక్రమంలో విద్యార్థులతో మాదకద్రవ్య వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. మత్తు పదార్థాలను వినియోగించబోమని, ఇతరులను కూడా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేలా అవగాహన కల్పిస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.యువత దేశ భవిష్యత్తుకు పునాది అని, వారు ఆరోగ్యంగా, బాధ్యతాయుతంగా ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని నిర్వాహకులు తెలిపారు. ప్రతి విద్యార్థి మాదకద్రవ్య వ్యతిరేక రాయబారిగా మారి కుటుంబం, స్నేహితులు, పరిసరాల్లో అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. సునీత, డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ రంజిత్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. సి.హెచ్. పుష్పలత, అధ్యాపక బృందం, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. "మాదకద్రవ్యాలకు నో చెప్పండి -- జీవితానికి అవును చెప్పండి" అనే సందేశంతో కార్యక్రమం ముగిసింది.

## జీవో 118 బాధితులకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు

**మంత్రులతో మధుయాష్కిగౌడ్ చర్చలు..**

**నూతన హక్కు పత్రాలపై కసరత్తు**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, సెప్టెంబర్ 18:** జీవో 118 పరిధిలోని 44 బాధిత కాలనీల ప్రజలు ఏళ్లుగా ఎదుర్కొంటున్న రిజిస్ట్రేషన్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తోందని ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ చైర్‌పర్సన్, మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్ తెలిపారు. బాధితులకు పూర్తి యాజమాన్య హక్కులు కల్పించి, రిజిస్ట్రేషన్లకు మార్గం సుగమం చేయాలని కోరుతూ శుక్రవారం అసెంబ్లీలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో చర్చించారు. మాజీ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షుడు పర్వతి గణేష్‌రెడ్డి, బాధిత కాలనీల ప్రతినిధులతో కలిసి మంత్రిని కలిశారు. సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్‌కుమార్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్‌గాంధీ హనుమంతుతోనూ సమస్యపై చర్చించారు.

22ఏ జాబితా నుంచి తొలగించాలి

జీవో 118 కింద గతంలో జారీ చేసిన డీడ్ ఆఫ్ కన్వేయన్స్ కారణంగా తలెత్తిన ఇబ్బందులను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. భవిష్యత్తులో న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా సంబంధిత భూములను 22ఏ జాబితా నుంచి తొలగించాలని కోరారు. బాధితులకు పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేలా అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. బాధిత కాలనీల ప్రతినిధుల సూచనలను పరిగణనలోకి తీసుకుని సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులకు సూచించినట్లు మధుయాష్కిగౌడ్ తెలిపారు. అనంతరం జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కలిసి సమస్యను వివరించారు.

గత ప్రభుత్వంపై విమర్శలు

గత బీఆర్ఎస్ ప్రభుత్వం మునుగోడు ఉప ఎన్నికలో రాజకీయ ప్రయోజనాల కోసమే జీవో 118 తీసుకొచ్చిందని మధుయాష్కిగౌడ్ ఆరోపించారు. హుడా లేఅవుట్లలో స్థలాలు కొనుగోలు చేసిన ప్రజలను ఇబ్బందులకు గురిచేసేలా నిబంధనలు అమలు చేశారని విమర్శించారు. ఈ సమస్యపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి గతంలోనే అవగాహన ఉందని చెప్పారు. జీవో 118తో సంబంధం లేకుండా నూతన హక్కు పత్రాలు అందించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. 44 బాధిత కాలనీల ప్రజలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం శుభపరిణామమని పేర్కొన్నారు. సమస్య పరిష్కారానికి చొరవ చూపుతున్న సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

రేపు బాధితులతో సమావేశం

జీవో 118 బాధిత కాలనీల ప్రతినిధులతో శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ఎల్బీనగర్ నియోజకవర్గంలో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు మధుయాష్కిగౌడ్ తెలిపారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమావేశానికి హాజరై బాధితులతో మాట్లాడనున్నట్లు చెప్పారు. నూతన హక్కు పత్రాల జారీ, రిజిస్ట్రేషన్ల సమస్య పరిష్కారంపై సమావేశంలో వివరాలు వెల్లడించనున్నట్లు తెలిపారు.

## చట్టాన్ని ఉల్లంఘించిన వారెవరైనా తప్పించుకోలేరు...

నేరాలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు....

సిఐ నవీన్ కుమార్.



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వేలాల గ్రామంలో జైపూర్ ఎస్ఐ భూమేష్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 62మోటార్ సైకిళ్లు,5ఆటోలు,1కారు,1ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా సిఐ నవీన్ కుమార్ మాట్లాడుతు గంజాయి,ఇతర మత్తుపదార్థాల వినియోగం,నిల్వ,సరఫరా,అక్రమ రవాణా,విక్రయం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోను ఉపేక్షించబోమని హెచ్చరించారు.గంజాయి,మాదకద్రవ్యాలు ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో ప్రత్యక్షంగా,పరోక్షంగా ప్రమేయం ఉన్న వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.శాంతిభద్రతలకు భంగం కలిగించి,ప్రజలను భయాందోళనలకు గురిచేసే,చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని హెచ్చరించారు.ఈ సందర్భంగా మహిళల భద్రత,సైబర్ మోసాల నివారణ,సోషల్ మీడియా భద్రత,ట్రాఫిక్ నిబంధనలు,డయల్112 సేవలు,గంజాయి మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించారు.నేరాల నివారణ,నేరస్థుల గుర్తింపులో సీసీ కెమెరాల ప్రాధాన్యతను వివరించి,గ్రామంలోని ప్రధాన కూడళు ,,ప్రవేశం,నిష్క్రమణ మార్గాలు నివాస ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.వినాయక చవితి సందర్భంగా నిర్వహించే ఉత్సవాలు,శోభాయాత్రలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు.ప్రజల భాగస్వామ్యంతో శాంతిభద్రతలను పరిరక్షించడం,పోలీసులకు ప్రజలకు మధ్య సత్సంబంధాలను మరింత బలోపేతం చేయడమే కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యమని సిఐ తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యాక్సినేషన్ పై దృష్టి పెట్టాలి

ప్రత్యేక వైద్య శిబిరాలు అవసరం



**గండిపేట, సెప్టెంబర్ 18 లోకల్ గైడ్:** టీకాలు చిన్నారులతోనే ఆగిపోవద్దని వయసులో పెద్ద వాళ్లకు కూడా ఆరోగ్య పరిస్థితులను ఇన్ఫెక్షన్ల ముప్పును బట్టి వ్యాక్సినేషన్ అవసరమని మెడికవర్ హాస్పిటల్ వైద్యులు తెలిపారు. శుక్రవారం నార్సింగి సర్కిల్ పరిధిలోని మెడికవర్ హాస్పిటల్ లో వైద్యులు మీడియాతో మాట్లాడుతూ..... వృద్ధులు, మధుమేహం, గుండె జబ్బులు, ఊపిరితిత్తుల సమస్యలు వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిలో కొన్ని ఇన్ఫెక్షన్ల తీవ్రంగా మారే అవకాశం ఉన్నందున, అవసరమైన వారికి ముందస్తు వాక్సినేషన్ పై దృష్టి పెట్టాలని వైద్యులు సూచించారు.మెడికవర్ హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్ డా. ఉమేష్ వర్మ మాట్లాడుతూ, "టీకాలు చిన్ననాటితోనే పూర్తవుతాయని చాలామంది భావిస్తున్నారు. కానీ వయసు పెరిగే కొద్దీ కొన్ని ఇన్ఫెక్షన్ల ముప్పు పెరుగుతుంది. ముఖ్యంగా వృద్ధులు, ఊపిరితిత్తుల వ్యాధులు, మధుమేహం, గుండె జబ్బులు ఉన్నవారు ఇన్‌ఫ్లుయెంజా, న్యూమోకోకల్ వంటి ఇన్ఫెక్షన్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలి. వైద్యుల సలహా మేరకు అవసరమైన వ్యాక్సిన్లు తీసుకోవడం ముందస్తు రక్షణలో భాగం" అని అన్నారు.సీనియర్ కన్సల్టెంట్ ఫిజిషియన్స్ డా. రాహుల్ గాంధీ, డా. జగదీష్ మాట్లాడుతూ, "ప్రతి పెద్దవారికి ఒకే వ్యాక్సినేషన్ షెడ్యూల్ ఉండదు. వయసు, గతంలో తీసుకున్న టీకాలు, ఆరోగ్య పరిస్థితులు, దీర్ఘకాలిక వ్యాధులు, వృత్తి, ప్రయాణాలు, రోగనిరోధక శక్తి వంటి అంశాలను బట్టి వ్యాక్సినేషన్‌ను నిర్ణయించాలి" అని తెలిపారు. శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు ముఖ్యంగా వృద్ధులు, దీర్ఘకాలిక ఊపిరితిత్తుల సమస్యలు ఉన్నవారిలో తీవ్రంగా మారవచ్చు. ఇన్ఫెక్షన్ వచ్చిన తర్వాత చికిత్స కంటే, సాధ్యమైన చోట ముందుగానే నివారణకు ప్రాధాన్యత ఇవ్వడం ముఖ్యం" అని అన్నారు.మెడికవర్ హాస్పిటల్స్‌లో అడల్ట్ వ్యాక్సినేషన్ సేవల్లో ఇన్‌ఫ్లుయెంజా, న్యూమోకోకల్, టిడిఏపి, హెచ్ పి, హెర్పిస్ జోస్టర్ (షింగిల్స్), హెపటైటిస్-బి వంటి వ్యాక్సిన్లు వైద్యుల సూచన మేరకు అందుబాటులో ఉంటాయి తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. ఉమేష్ వర్మ సీనియర్ కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్ డా. రాహుల్ గాంధీ సీనియర్ కన్సల్టెంట్ ఫిజిషియన్ డా. జగదీష్ సీనియర్ కన్సల్టెంట్ ఫిజిషియన్ డా. అనుషా బందారు సీనియర్ కన్సల్టెంట్ ఫిజిషియన్ డా. నిహారిక సీనియర్ కన్సల్టెంట్ ఫిజిషియన్ డా. యశస్విని పల్మనాలజిస్ట్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగమే బూటకపు యాత్రలు

**ధైర్యం ఉంటే నా సవాల్‌ను స్వీకరించండి: మాజీ మంత్రి హరీశ్‌రావు**



**సిద్దిపేట లోకల్ గైడ్ న్యూస్ సెప్టెంబర్ 18:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్‌రావు ఆరోపించారు. తన వ్యవసాయ భూమి వద్దకు కాంగ్రెస్ ఎంపీల బృందం పర్యటించడం కూడా అందులో భాగమేనని అన్నారు. గురువారం సిద్దిపేటలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.22ఏ నిషేధిత జాబితాలో లక్షలాది ఎకరాల భూములను చేర్చి రైతులు, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. ఈ సమస్యను బీఆర్ఎస్ ప్రశ్నిస్తే ప్రభుత్వం అసలు సమస్యను పరిష్కరించకుండా తమపై ఎదురుదాడికి దిగుతోందని విమర్శించారు.తన వ్యవసాయ భూమిపై వస్తున్న ఆరోపణలపై స్పందిస్తూ, తన భూమిలో విలాసవంతమైన ఫామ్‌హౌస్ లేదని, కనీసం బాత్రూం కూడా లేదని హరీశ్‌రావు అన్నారు. భూమి కొనుగోలులో చిన్న తప్పు కూడా ఉందని నిరూపిస్తే తన 13 ఎకరాల భూమిని ప్రభుత్వానికి రాసిచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని సవాల్ చేశారు.సిద్దిపేట పరిధిలో 22ఏ కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులను కూడా కాంగ్రెస్ ఎంపీలకు చూపించాలనుకున్నానని తెలిపారు. అలాగే సిద్దిపేటలో అసంపూర్తిగా ఉన్న ఆసుపత్రి, నర్సింగ్ కాలేజీ, రంగనాయకసాగర్ టూరిజం ప్రాజెక్టు తదితర పనులను కూడా వారికి చూపించాలనుకున్నానని పేర్కొన్నారు.అసెంబ్లీలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయడం ద్వారా ప్రభుత్వంపై ప్రశ్నలు రాకుండా చేశారని హరీశ్‌రావు ఆరోపించారు. తన వ్యవసాయ భూమి విషయంలో రెవెన్యూ అధికారులు ఇప్పటికే సర్వే చేసి హద్దులు నిర్ణయించారని, తాను అధికారిక పత్రాల ఆధారంగానే భూమిని కొనుగోలు చేశానని వివరించారు.కేసీఆర్ దళితుల భూములను కబ్జా చేశారన్న ఆరోపణలపై కూడా హరీశ్‌రావు స్పందించారు. ఆ ఆరోపణలు నిరూపితం కాకపోతే సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నారా అని ప్రశ్నించారు. ఆరోపణలు నిజమని తేలితే తాము కూడా రాజీనామాకు సిద్ధమని అన్నారు.రాష్ట్రానికి సంబంధించిన నీటి ప్రాజెక్టులు, రీజినల్ రింగ్ రోడ్, మెట్రో ఫేజ్-2, పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మసాగర్ తదితర అంశాలపై కాంగ్రెస్ ఎంపీలు కేంద్రంతో పోరాడాలని హరీశ్‌రావు సూచించారు. రాష్ట్ర హక్కుల కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు.కేవలం రాజకీయ ఆరోపణల కోసం యాత్రలు కాకుండా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని ఆయన కాంగ్రెస్ నేతలకు సూచించారు. తమపై ఎన్ని ఆరోపణలు, కేసులు వచ్చినా ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

## జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**రాష్ట్ర ప్రజల సుఖసంతోషాలు, తెలంగాణ అభివృద్ధి కోసం ప్రత్యేక పూజలు**



**సిద్దిపేట లోకల్ గైడ్ న్యూస్ సెప్టెంబర్ 18 :** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జోగులాంబ గద్వాల్ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం జోగులాంబ అమ్మవారి ఆలయాన్ని శుక్రవారం ఉదయం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ప్రత్యేకంగా ప్రార్థించారు. జోగులాంబ అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ శాంతి, సౌభాగ్యాలతో వర్ధిల్లాలని బక్కి వెంకటయ్య ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు చైర్మన్‌కు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, రాంబాబు నాయక్, జిల్లా ప్రభుత్వ అధికారులు, ఆలయ ఎండోమెంట్ అధికారి, ఆలయ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక

# జన్వాడ ఫార్మ్ హౌస్ భూమి నాదే.

**కేటీఆర్‌కు ఈ భూమితో ఎలాంటి సంబంధం లేదు: ప్రదీప్ రెడ్డి.**



**శంకర్ పల్లి, (లోకల్ గైడ్ ) :** జన్వాడ ఫార్మ్ హౌస్ భూములపై జరుగుతున్న ప్రచారం రాజకీయ పార్టీల నేతలు పరిశీలనకు వస్తారన్న వార్తల నేపథ్యంలో ఫార్మ్ హౌస్ యజమాని ప్రదీప్ రెడ్డి స్పష్టత ఇచ్చారు. జన్వాడ ఫార్మ్ హౌస్ ఉన్న భూమి నా సొంతం ఈ ఫార్మ్ హౌస్ భూమికి కేటీఆర్‌కు ఎలాంటి సంబంధం లేదని శుక్రవారం మీడియాకు తెలిపారు కేటీఆర్, నేను చిన్నప్పటి నుంచి స్నేహితులం మాత్రమేనని తెలిపారు. నా సొంత ప్రాపర్టీ అయిన జన్వాడ ఫార్మ్ హౌస్‌ను కేటీఆర్‌కు లీజ్‌కు ఇచ్చాను అంతే తప్పా ఆయకు నా భూమికి ఏమి సంబంధం లేదన్నారు. ప్రస్తుతం ఈ ఫార్మ్ హౌస్‌ను పరిశీలించేందుకు రాజకీయ పార్టీల నేతలు వస్తారన్న ప్రచారం జరుగుతుండటం ఈ ఫామ్ హౌస్ విషయం చెప్పాల్సి వచ్చిందన్నారు. ప్రభుత్వానికి లేదా సంబంధిత అధికారులకు ఏమైనా అనుమానాలు ఉంటే, నాకు నోటీసులు జారీ చేసి వివరణ కోరవచ్చునన్నారు. ఫార్మ్ హౌస్ భూములకు సంబంధించి ఎలాంటి వివాదాలు లేవన్నారు. ఈ భూములకు లీగల్‌గా క్లియర్ టైటిల్ ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వ అధికారులు ఏవైనా వివరాలు లేదా పత్రాలు కోరితే చట్టపరమైన విధానంలో వాటిని సమర్పించడానికి నేను సిద్ధంగా ఉన్నానన్నారు. అయితే రాజకీయ పార్టీల నేతలు వచ్చి వ్యక్తిగత ఆస్తిని పరిశీలిస్తామంటూ రాజకీయ వివాదం చేయడం సరికాదన్నారు.

## ఆత్మ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన




**బెల్లంపల్లి (లోకల్ గైడ్) :** ఆత్మ ఆధ్వర్యంలో మైకోరైజా వినియోగంపై బెల్లంపల్లి వ్యవసాయ శాఖ అధికారి ప్రేమ్ కుమార్ శుక్రవారం క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు.చంద్రవెల్లి గ్రామంలో నిర్వహించిన అవగాహన సదస్సులో రైతులకు మైకోరైజా గురించి మైకోరైజా వాడే విధానం,వాడడం వల్ల కలిగే లాభాలను వివరించారు.మైకోరైజా అనేది ఒక ఉపయోగకరమైన శిలీంద్రం ఒక ఫంగస్ అని,మైక్రోరైజా ను అన్ని పంటలకు వినియోగించవచ్చని తెలిపారు.మైకోరైజా ను వేరు వ్యవస్థ వద్ద చల్లుకున్నట్టయితే వేర్ల చుట్టు బూజులాగా వ్యాప్తి చెంది వేరే వ్యవస్థను వృద్ధి చేస్తుందని,వేరు చుట్టుపక్కల ఉన్న పోషకాలను కరిగించి మొక్కకు అందిస్తుందని తెలిపారు.ముఖ్యంగా గణిభవించి పోయిన పాస్వర్స్,సల్ఫర్ లను మొక్కకు అందుబాటులోకి తీసుకువచ్చి గ్రహించేలా చేస్తుందని,నీటి ఎద్దడి ఏర్పడినప్పుడు నీటి గ్రహణ శక్తిని పెంచుతుందని,కొద్దిపాటిగా ఉన్న తేమను వేరే వ్యవస్థ చుట్టు నిలిపి మొక్కకి అందిస్తుందని,అదేవిధంగా వేర్ల చుట్టు సహజ కవచంగా ఏర్పడి వేరే తెగుళ్ళు అరికడుతుందని,నేలను గుల్లపరిచి ఆరోగ్యాన్ని కాపాడుతుందని,ఇతర పోషకాలను కూడా మొక్క త్వరగా తేలికగా గ్రహించే విధంగా చేస్తుందని పేర్కొన్నారు.ఎకరానికి 4కిలోల మైకోరైజా పొడి అవసరమవుతుంది ప్రస్తుతం అడ్వాన్స్ లెవెల్ బయో కల్చర్ ద్వారా తయారు చేసిన అరకిలో ప్యాకెట్లు అందుబాటులోకి వచ్చాయని,అరకిలో ప్యాకెట్ ఒక ఎకరానికి సరిపోతుందని తెలిపారు.వరి పంటలో వరి నాటు వేసే ముందు దుక్కిలో వేసుకోవాలని,లేదంటే నాటు వేసిన 30రోజులలోపు నీటి దారితో పాటు వదిలి నట్లైతే మైఖోరైజా పొలం అంతా వ్యాపించి వృద్ధి చెంది వేరు వ్యవస్తను బలోపేతం చేస్తుందని తెలిపారు.రైతులు సేంద్రియ వ్యవసాయంలో భాగంగా మైఖోరైజాను వాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఎఈఓ సిహెచ్ తిరుపతి,చంద్రవెల్లి సర్పంచ్ చిలుముల శ్రీనివాస్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ రైన్బో ఆసుపత్రిలో ప్రత్యేక ఆరోగ్య పథకాలు

**ప్రతిరోజూ సాయంత్రం 5 నుంచి రాత్రి 8 వరకు ఉచిత వైద్య సంప్రదింపులు**




**మెదక్, సెప్టెంబర్ 18( లోకల్ గైడ్ ) :** మెదక్ అజాంపురాలోని రైన్బో మదర్ అండ్ చైల్డ్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ప్రజలకు అందుబాటు ధరల్లో మెరుగైన వైద్యం అందించేందుకు ప్రత్యేక ఆరోగ్య పథకాలను ప్రారంభించారు. ఆసుపత్రి బాధ్యులు మహ్మద్ ఫరీద్ అహ్మద్ ఖాన్ నదీమ్, మహ్మద్ బుర్హానుద్దీన్ పర్యవేక్షణలో కార్యక్రమం నిర్వహించారు. ప్రతిరోజూ సాయంత్రం 5 నుంచి రాత్రి 8 గంటల వరకు జనరల్ ఫిజిషియన్, పీడియాట్రిక్, గైనకాలజీ వైద్య నిపుణులతో ఉచిత వైద్య సంప్రదింపులు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పథకాలను మున్సిపల్ చైర్‌పర్సన్ కానుగు రాధిక, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ కలిసి ప్రారంభించారు. ప్రజలకు ఉపయోగపడేలా ఇలాంటి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మహ్మద్ మన్సూర్, మహ్మద్ జుబేర్ అహ్మద్, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ తాహెర్ అలీ, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఉమర్, నాయకులు భూపతిరాజు, చేదల్ నవీన్, ఆసుపత్రి యాజమాన్యం నదీమ్, వైద్యులు డాక్టర్ అంజలి, డాక్టర్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యులను ఘనంగా సన్మానించారు.

## దిమ్మాదుర్తిలో శ్రీహరిరావు గారికి ఘన సన్మానం..

## అనంతరం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**దిమ్మాదుర్తిలో శ్రీహరిరావుకు ఘన స్వాగతం.. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ**



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 18(నిర్మల్) :** మామడ మండలం దిమ్మాదుర్తి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కూచాడి శ్రీహరిరావు గారు ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఇటీవల సరస్వతి కాలువ నీటి విడుదల కోసం శ్రీహరిరావు గారు చేసిన కృషికి దిమ్మాదుర్తి గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. రైతులకు సాగునీరు అందేలా కాలువలో నీటి విడుదల కోసం ఆయన చేసిన చొరవను గుర్తు చేసుకుంటూ గ్రామస్తులు శ్రీహరిరావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు శ్రీహరిరావు చేస్తున్న కృషికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## యువ టూరిజం క్లబ్‌లతో పర్యాటకంపై అవగాహన

**ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు**



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 18 :** ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని యువ టూరిజం క్లబ్‌ల ఆధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం వివిధ పోటీలు నిర్వహించారు. ఆదిలాబాద్ పట్టణంలోని గెజిటెడ్ నంబర్--1 పాఠశాలలో జిల్లా స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల్లో పర్యాటక ప్రాధాన్యతతో పాటు జిల్లాలోని చారిత్రక, సాంస్కృతిక, ప్రకృతి సంపదపై అవగాహన కల్పించడం, సృజనాత్మకతను వెలికితీయడం లక్ష్యంగా వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, నాటికలు, నృత్యం వంటి పోటీలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 21 పాఠశాల స్థాయి, 3 కళాశాల స్థాయి యువ టూరిజం క్లబ్‌లకు చెందిన విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇప్పటికే ఈ నెల 15, 16 తేదీల్లో మండల స్థాయిలో వివిధ కార్యక్రమాలు నిర్వహించగా, ఆయా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు హాజరయ్యారు. విద్యార్థి దశ నుంచే పర్యాటక రంగంపై అవగాహన పెంపొందించడంలో యువ టూరిజం క్లబ్‌లు కీలకంగా పనిచేస్తాయని అధికారులు తెలిపారు. జిల్లాలోని చారిత్రక, సాంస్కృతిక, ప్రకృతి పర్యాటక ప్రాంతాల విశిష్టతను విద్యార్థులకు పరిచయం చేయడంతో పాటు వాటి పరిరక్షణపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ రవి, డీఐఈఓ జాదవ్ గణేష్, జిల్లా విద్యాశాఖాధికారి మాధవి, జిల్లా పర్యాటక అధికారి రవికుమార్, సెక్టోరల్ అధికారి ఉష్కం తిరుపతి, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలు మగ పిల్లల సంఖ్య సమానంగా ఉండాలి



**నల్గొండ :- బేటీ బచావో --** బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య సిబ్బందికి అవగాహన కార్యక్రమం నల్గొండ లోని టి ఎన్ జి ఓ మీటింగ్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాహుల్ గారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఆడపిల్లల సంఖ్య వెయ్యి మంది మగ పిల్లలకి 912 ఉంటే నల్లగొండ జిల్లాలో 840 మాత్రమే ఉండటం బాధాకరమైన విషయమన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు ఆరోగ్య శాఖ, పోలీస్ శాఖ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ముఖ్యంగా ఆడపిల్లలు మాత్రమే ఉన్న కుటుంబాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఆయా కుటుంబాల్లోని గర్భిణులు ఆరోగ్య సేవల కోసం ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్తున్నారా, అల్ట్రాసౌండ్ స్కానింగ్‌లు ఎక్కడ చేయించుకుంటున్నారు తదితర అంశాలపై నిఘా ఉంచాలని తెలిపారు. ్రాజూచీణు చట్టం, మీూ చట్టాల అమలులో ఎలాంటి ఉల్లంఘనలకు తావులేకుండా కఠినంగా వ్యవహరించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. గ్రామస్థాయిలో ప్రతి 1,000 మంది జనాభాకు ఒక ఆశా కార్యకర్త అందుబాటులో ఉన్నందున, ఆశా కార్యకర్తలు ఈ అంశంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ గర్భిణులకు అవగాహన కల్పించాలని, ఆడపిల్లల జననాల సంఖ్య పెరిగేలా కృషి చేయాలని కోరారు. డాక్టర్ జి తిరుపతిరావు జిల్లా మాస్ మీడియా అధికారి మాట్లాడుతూ, బేటీ బచావో -- బేటీ పడావో కార్యక్రమ లక్ష్యం ఆడపిల్లలను రక్షించడంతో పాటు వారు ఆరోగ్యంగా పెరిగి, విద్యను అభ్యసించేలా అవకాశాలు కల్పించడమేనన్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ నుంచి శ్రీదేవి గారు మాట్లాడుతూ నల్గొండలో ఆడపిల్లల సంఖ్య తక్కువగా ఉన్నందున, ఇకముందు పుట్టబోయే ఆడపిల్లల కోసం అబార్షన్ చేయించుకోకుండా ఊయల కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. అలాగే కొంతమంది స్వచ్ఛంద సంస్థలు దత్తత తీసుకుంటారని ఇలాంటి విషయాలు తల్లిదండ్రులకు తెలియజేసి ఆడపిల్లలకు జన్మ ఇచ్చే విధంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణకుమారి పిఓడిటిటి గారు డాక్టర్ దీప పి వో ఎమ్ ఎచ్ ఎన్ గారు, డాక్టర్ నగేష్ డి ఎం ఓ గారు, డాక్టర్ శంకర్ అడిషనల్ డియంహెచ్ఓ గారు సూపర్వైజర్లు మరియు ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు

**శేరిలింగంపల్లిలోనూ ఉప ఎన్నిక**

**దానం నాగేందర్‌పై హైకోర్టు తీర్పు కాంగ్రెస్‌కు చెంపపెట్టు**

**పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిన ప్రభుత్వానికి గుణపాఠం**

**ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్**

# త్వరలోనే అరికెపూడి గాంధీ పై కూడా అనర్హత వేటు!



**లోకల్ గైడ్ శేరిలింగంపల్లి :** బీఆర్ఎస్ తరఫున ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిచి, అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన దానం నాగేందర్‌ను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటిస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ విలువలకు కీలక పరిణామమని ఉద్యమ నాయకుడు చిర్రా రవీందర్ యాదవ్ అన్నారు. ప్రజలు ఒక పార్టీ గుర్తుపై ఓటు వేసి గెలిపించిన అనంతరం ప్రజా తీర్పును పక్కనపెట్టి పార్టీ మారడం ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీసే చర్య అని ఆయన పేర్కొన్నారు. దానం నాగేందర్‌పై దాఖలైన అనర్హత పిటిషన్లను తిరస్కరిస్తూ అసెంబ్లీ స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టు పక్కనపెట్టిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా వ్యవహరించిందని రవీందర్ యాదవ్ ఆరోపించారు. హైకోర్టు తీర్పుతో పార్టీ ఫిరాయింపుల విషయంలో చట్టం, రాజ్యాంగ నిబంధనల ప్రాధాన్యత మరోసారి స్పష్టమైందన్నారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఇతర ఎమ్మెల్యేలకు కూడా దానం నాగేందర్ వ్యవహారంపై వచ్చిన తీర్పు ఒక హెచ్చరికగా భావించాలని రవీందర్ యాదవ్ అన్నారు. ప్రజల తీర్పును గౌరవించకుండా పార్టీ మారిన వారంతా చట్టపరమైన పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపుల ద్వారా అధికార బలాన్ని పెంచుకోవచ్చని భావిస్తే, ప్రస్తుత పరిణామాలు ఆ విధానంపై తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తుతున్నాయని ఆయన అన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించడంతో పాటు ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, చట్టాలను గౌరవించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు.

శేరిలింగంపల్లిలోనూ ఉప ఎన్నిక ఖాయం

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ విషయంలోనూ త్వరలోనే అనర్హత వేటు పడుతుందని చిర్రా రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. తద్వారా శేరిలింగంపల్లిలో ఉప ఎన్నికకు పరిస్థితులు ఏర్పడతాయని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం మానుకోవాలని, ప్రజల తీర్పును గౌరవించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంపై దృష్టి సారించాలని సూచించారు. అధికారం శాశ్వతం కాదు.. ప్రజల తీర్పే అంతిమం. ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుంది అని చిర్రా రవీందర్ యాదవ్ అన్నారు.

## ఎస్సీ, ఎస్టీలు ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఆర్థికాభివృద్ధి దిశగా పారిశ్రామికవేత్తలు ముందుకు సాగాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా**




**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 18 :** ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'వ్యవస్థాపక అవగాహన, ప్రత్యేక విక్రేత అభివృద్ధి' సదస్సుకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, 'వికసిత్ భారత్' లక్ష్య సాధనలో ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలు కీలక భాగస్వాములు కావాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ఎం ఎస్ ఎం ఈ లకు సామర్థ్యాభివృద్ధి, మార్కెటింగ్ అనుసంధానం, ప్రభుత్వ కొనుగోళ్లలో అవకాశాలు కల్పించడం, వ్యాపార రంగంలో వారి భాగస్వామ్యాన్ని పెంపొందించడమే సదస్సు ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వ పథకాలు, రుణ సదుపాయాలు, మార్కెటింగ్ అవకాశాలపై అవగాహన కల్పించడంతో పాటు వ్యాపారాభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయం ఉపాధి, పారిశ్రామిక రంగాల్లో అవకాశాలను అందిపుచ్చుకొని ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని కలెక్టర్ సూచించారు. స్థానిక యువతకు మరింత ప్రయోజనం చేకూరేలా త్వరలోనే ఉట్నూరులో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలని సంబంధిత అధికారులు, ప్రతినిధులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి సునీత కుమారి, ఎఫ్ సి ఐ మేనేజర్లు ఎస్. ప్రదీప్, దాసరి కృష్ణ, ప్రతినిధులు రాజేష్ కుమార్ యాదవ్, రవి వర్మ, బి. సరిత, ఎం. అశోక్, ఎల్ డి ఎం ఉత్పల్ కుమార్ దామ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఖ

## నిరుపేద కుటుంబానికి అండగా మంచిర్యాల ఎమ్మెల్యే



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** అనారోగ్యంతో బాధపడుతు హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 40వ డివిజన్ మజీద్ వాడ కు చెందిన మహ్మద్ రిజ్వాన్ ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు.ముఖ్యమంత్రి సహాయనిధి త్వరితగతిన మంజూరయ్యేందుకు మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్ రావు కృషి చేశారు.ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం క్రింద చికిత్స నిమిత్తం 2లక్షల5వేల విలువైన ఎల్ఓసిని ఎమ్మెల్యే శుక్రవారం ఆయన కుటుంబ సభ్యులకు అందజేసారు.ముఖ్యమంత్రి సహాయనిధి పేదల కుటుంబంలో ఓ వరంలా సకాలంలో పనిచేస్తుందని,పేద ప్రజల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# అంగన్‌వాడీ గుడ్లపై కలకలం!



**చిన్నారులకు పాడైన గుడ్లా?**

**లోకల్ గైడ్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18 :** కేటీదొడ్డి: మండల కేంద్రంలోని ఓ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు పంపిణీ చేస్తున్న కోడిగుడ్ల నాణ్యతపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాడైపోయినట్లు కనిపిస్తున్న గుడ్ల ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. చిన్నారులకు అందించే పౌష్టికాహారంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని వారు కోరుతున్నారు. నెలకోసారి అందించాల్సిన గుడ్లను సుమారు 50 రోజులకు ఒకసారి మాత్రమే ఇస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి గుడ్ల నాణ్యతపై విచారణ జరిపి, లోపాలు ఉంటే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# గద్వాల కేసులో చార్జిషీట్ దాఖలు..

**ఆత్మహత్య ఘటనపై హైదరాబాద్‌లో దర్యాప్తు**

**ఆధారాలుంటే చర్యలు..ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తేలేదు**

**నరేష్ ఆత్మహత్య ఘటనపై ఎస్పీ శ్రీనివాస రావు స్పష్టీకరణ**

**లోకల్ గైడ్ జోగులాంబ గద్వాల ప్రతినిధి,సెప్టెంబరు 18 :** నరేష్ కుటుంబ వివాదం, ఆత్మహత్య ఘటనపై సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారంపై జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు స్పందించారు.చట్టపరమైన చర్యల్లో ఎలాంటి జాప్యం జరగలేదని స్పష్టం చేశారు.గద్వాల టౌన్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులో ఇప్పటికే దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీట్ దాఖలు చేసినట్లు తెలిపారు.నరేష్ భార్య రాణి తన భర్త వేధింపులకు గురిచేస్తున్నాడని ఫిర్యాదు చేయడంతో దంపతులను సఖీ కేంద్రానికి కౌన్సెలింగ్‌కు పంపినట్లు ఎస్పీ పేర్కొన్నారు.మూడు దఫాలుగా కౌన్సెలింగ్ జరిగినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో సఖీ కేంద్రం నివేదిక, ఫిర్యాదు ఆధారంగా ఏప్రిల్ 8న క్రైం నంబర్ 94/2026, బీఎన్ఎస్ 85 సెక్షన్ కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దర్యాప్తు పూర్తిచేసి చార్జిషీట్ దాఖలు చేయగా ప్రస్తుతం ఈ కేసు న్యాయస్థానం పరిధిలో ఉందన్నారు. ఆత్మహత్యపై హైదరాబాద్‌లో కేసు సెప్టెంబరు 6న శంషాబాద్ పరిధిలో నరేష్ పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించిన ఘటనపై ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్‌లో క్రైం నంబర్ 791/2026, బీఎన్ఎస్ 226, 125 సెక్షన్ల కింద కేసు నమోదైనట్లు ఎస్పీ తెలిపారు.చికిత్స పొందుతూ సెప్టెంబరు 14న ఉస్మానియా ఆసుపత్రిలో నరేష్ మృతి చెందినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై హైదరాబాద్ సిటీ కమిషనరేట్ పరిధిలోని ఆర్‌జీఐఏ పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారని తెలిపారు. ఆధారాలుంటే చర్యలు..ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తేలేదునరేష్ ఆత్మహత్య ఘటనలో ఎవరి ప్రమేయం ఉన్నట్లు దర్యాప్తులో ఆధారాలు వెలుగులోకి వచ్చినా వారి స్థాయి, హోదాతో సంబంధం లేకుండా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ శ్రీనివాస రావు స్పష్టం చేశారు. వాస్తవాలు, ఆధారాల ఆధారంగానే తదుపరి చర్యలు ఉంటాయని తెలిపారు..

## శ్రీ జోగులాంబ పాల బ్రహ్మేశ్వర ఆలయం



**లోకల్ గ్రేట్ జోగులాంబ గద్వాల ప్రతినిధి సెప్టెంబర్ 18 :** అలంపూర్ తక్షణ పిలవబడే ఏకైక ఐదవ శక్తి పీఠం శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లను దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర రాజ,సా'ం కమీషన్ చైర్మెన్ శ్రీ బక్కి వెంకటయ్య.

## వరసిద్ధి వినాయకుడిని దర్శించుకున్న ఆర్‌డీఓ,డిసిపి

**అంజనీపుత్ర ఎస్టేట్ ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సవాలు**




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** మంచిర్యాల పట్టణంలోని చున్నంబట్టివాడ100ఫీట్ రోడ్డులో అంజనీపుత్ర ఎస్టేట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరసిద్ధి వినాయకుడిని మంచిర్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసరావు,డిసిపి ఎ భాస్కర్ లు శుక్రవారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అంజనీపుత్ర ఎస్టేట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.కాలనీవాసులంతా ఐక్యంగా ఒకచోట చేరి ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరమని తెలిపారు.ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో ఐకమత్యం,సోదరభావాన్ని పెంపొందించడంతో పాటు ప్రశాంత వాతావరణానికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు.గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా 9రోజులపాటు నిరంతరంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం,ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా సమాజంలో ఐక్యత,సద్భావన మరింత పెరుగుతాయని ఆకాంక్షించారు.ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులు,ఉత్సవ కమిటీ సభ్యులు,కాలనీవాసులు,భక్తులను అభినందించారు.ఈ పవిత్ర కార్యక్రమంలో తమను భాగస్వామిని చేసి స్వామి సేవలో పాల్గొనే అవకాశం కల్పించిన అంజనీపుత్ర ఎస్టేట్ చైర్మన్ గుర్రాల శ్రీధర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంజనీపుత్ర ఎస్టేట్ నిర్వాహకులు,కాలనీ పెద్దలు,ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.local-guidenews.com,contact:8977761499\\\